ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 167 పేజీలు: 10+4 వెల: 6.50

నేపాల్ ప్రధానిగా నాలుగోసారి కెపి శర్మ ఓలి ప్రమాణం
మళ్లీ మరుగుతున్న 'కావేరి': నేడు అఖిలపక్ష భేటీ
5లో


సోమవారం సచివాలయంలో స్థానిక రిజర్వేషన్లపై సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి, మాజీ మంత్రి జానారెడ్డి

## బిసి 'స్థానిక' రిజర్వేషన్లు పెంపు!


**కార్యాచరణ రూపొందించండి: అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు**

**సమీక్షకు డిప్యూటీ సిఎం భట్టి, పలువురు మంత్రులు, మాజీ మంత్రి జానారెడ్డి సహా పలువురు ముఖ్యులు హాజరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై15:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు,రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికలలో అనుసరించిన విధానం,రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న >>2

## రేషన్ ఉంటేనే.. రుణమాఫీ




**మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**రెన్యువల్ రుణాలకు అర్హత లేదు...**

**స్వల్పకాలిక అప్పులకే వర్తింపు**

**2018 డిసెంబరు నుంచి 2023 డిసెంబర్ దాకా రుణాలు తీసుకున్న వారే అర్హులు**

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల పంట రుణాల మాఫీపై రాష్ట్ర సర్కార్ బిగ ట్విస్ట్ ఇచ్చింది. రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకూ ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని నిబంధనలు విధించింది. గతంలో ఏ రాష్ట్రంలోనైనా రైతుల రుణాలను బ్యాంకుల ద్వారా వివరాలు సేకరించి పరిమితి మేరకు ప్రభుత్వాలు మాఫీ చేసేవి. అయితే ఇప్పుడు తొలిసారిగా రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని రుణ మాఫీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ లోన్ ఉన్న పరిస్థితుల్లో కుటుంబంలో రుణం తీసుకున్న మహిళల రుణాన్ని మొదట మాఫీ చేసి మిగులు మొత్తాన్ని దామాషా పద్ధతిలో కుటుంబంలో పురుషుల పేరు మీద ఉన్నవాటిని మాఫీ చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం వ్యవసాయ శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకూ ఉన్న స్వల్పకాలిక పంట రుణాలకు మాఫీ వర్తిస్తుందని పేర్కొన్న వ్యవసాయ శాఖ, రేషన్ కార్డు తప్పనిసరి చేసింది. రేషన్ కార్డు ఉంటేనే పంట రుణాలను మాఫీ చేయనుంది. అలాగే 2018 డిసెంబరు 12 నుండి 2023 డిసెంబరు 13వ తేదీ వరకూ రుణాలు తీసుకున్న వారు అర్హులని పేర్కొంది. అసలు, వడ్డీ కింద 2 లక్షల రూపాయల వరకూ అర్హత కలగి ఉంటుంది. ప్రతీ యూనిట్‌లో మొదట మహిళలకు సంబంధించి వారి పేరుతో ఉన్న రుణాలను మాఫీ చేయనున్నారు. ఆ తర్వాత ప్రాధాన్యత ప్రకారం రుణాలను మాఫీ చేయనున్నట్లు మార్గదర్శకాల్లో వెల్లడించింది. అయితే ఈ రుణ మాఫీ అమలుకు గాను రేషన్ కార్డు తప్పనిసరి అని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. క్రమంలో ప్రతీ కుటుంబం, రేషన్ కార్డును యూనిట్‌గా తీసుకోనున్నట్లు స్పష్టం చేసింది. ఇక చిన్న మొత్తంలో రుణ మాఫీలను చేసిన తర్వాతే పెద్ద మొత్తాలను మాఫీ చేయనుంది. 9 డిసెంబరు 2023 నాటికి ఉన్న రుణ మొత్తం ఆధారంగా అరోహణ క్రమంలో రుణ మాఫీ మొత్తాన్ని జమ చేయాలి. ప్రతీ రైతు కుటుంబానికి ఈ తేదీ నాటికి కలిగి ఉన్న మొత్తం రుణం కానీ లేక 2 లక్షల రూపాయల వరకూ ఏది తక్కువ అయితే ఆ మొత్తాన్ని ఆ రైతు కుటుంబం పొందే >>2

## ఎమ్మెల్యే 10 కాంగ్రెస్‌లోకి..

**మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్**

**బిఆరెసెల్పీ కాంగ్రెస్‌లో విలీనానికి వ్యూహం**

**కొద్ది రోజుల్లో మరికొందరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై15:** బిఆర్‌ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీ అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర ఓటమితో ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిఆర్‌ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో పూర్తిగా విలీనం అయ్యే సంఖ్య వచ్చే వరకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే పనిలో పడింది. తాజాగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోమవారం సాయంత్రం కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్‌లో చేరినట్లు మహిపాల్‌రెడ్డి తెలిపారు. మహిపాల్‌రెడ్డితో పాటు బిఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ చేరారు. ఇప్పటి దాకా కాంగ్రెస్ పార్టీలో 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు చేరారు. శాసనసభలో కాంగ్రెస్ సంఖ్యా బలం 75కి చేరింది. కాంగ్రెస్‌కు సొంతంగా 65 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కొత్తగా బిఆర్ఎస్ నుంచి మరో 10 మంది ఎమ్మెల్యేలు వచ్చి చేరారు. మరో 15 మంది వరకు బిఆంఎస్ ఎమ్మెల్యేలు చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే లోగా మరింత >>2

## ఇక ఐదు నిండితే బదలీయే..



**రెండేళ్లలో రిటైర్ అయ్యేవారికి బదలీ లేదు**

**జూన్ 30, 2024 వరకు కటాఫ్ తేదీ**

**ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్య శాఖలకు మార్గదర్శకాలు**

**నేటి నుంచి నెలాఖరు దాకా బదలీలు**

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కళాశాల విద్య, ఇంటర్ విద్య, సాంకేతిక విద్య శాఖల్లో బదలీలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఒకేచోట 5 సంవత్సరాలు పూర్తయిన వారందరూ తప్పనిసరిగా బదలీ కావల్సి ఉంటుందని.. 2 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ బదలీకి అర్హులని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రెండేళ్లల్లో పదవీ విరమణ చేసే ఉద్యోగులకి బదలీల నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే వారు ప్రత్యేకంగా బదలీ కోరితే ఇవ్వనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. నేటి(జులై 16) నుంచి నెలాఖరు(జులై 31) వరకు బదలీల ప్రక్రియను ముగించనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. బదలీలకి ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జీవో ఆర్‌టీ నంబర్ 118ను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారం జారీ చేశారు. కళాశాల విద్య, ఇంటర్ విద్య, సాంకేతిక విద్య శాఖల్లోని బోధన, బోధనేతర సిబ్బందికి బదలీలు జరగనున్నాయి. బదలీలను ఆన్‌లైన్‌లోనే చేపట్టనున్నారు. జూన్ 30, 2024 నాటికి 5 సంవత్సరాలు పూర్తయిన వారందరూ తప్పనిసరిగా బదలీ కానున్నారు. 2 సంవత్సరాలు పూర్తయిన వారు బదలీలకి అర్హులుగా పేర్కొన్నారు. బదలీలకి పాయింట్లను కేటాయించారు. ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి మొదటి ప్రయారిటీ ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు. స్పౌజ్ ఉద్యోగులకి 20 పాయింట్లు కేటాయించారు. ఎవరో ఒకరికి మాత్రమే స్పౌజ్ పాయింట్లు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 70 శాతం అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకి 15 పాయింట్లు కేటాయించారు. దివ్యాంగ పిల్లలున్న ఉద్యోగులకి 15 పాయింట్లు కేటాయించారు. వితంతువు, సింగిల్ ఉమెన్, లీగల్‌గా విడిపోయి మరో వివాహం చేసుకోని మహిళలకి 10 పాయింట్లు కేటాయించారు. మెడికల్ గ్రౌండ్స్‌లో 20 పాయింట్లు కేటాయించారు. బదలీ ఆర్డర్ పొందిన వారు స్థానికంగా పనిచేస్తున్న దగ్గర నుంచి వెంటనే రిలీవ్ కావల్సి ఉంటుంది.. మూడు రోజుల్లో కొత్త ప్రాంతంలో చేరాల్సి ఉంటుంది. తప్పుడు సర్టిఫికెట్స్ సమర్పించిన వారికి, తప్పుడు సర్టిఫికెట్‌ను అనుమతించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని ప్రకటించారు. ఇంటర్ విద్యలో గత ఏడాది రెగ్యులరైజ్ చేసిన సుమారు 3600 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకి రెండేళ్ల కాలం పూర్తి కాకపోవడంతో.. వారికి బదలీలకి అవకాశం లేదు. కానీ ఇప్పటికే రెగ్యులర్ జేఎల్‌గా కొనసాగుతున్న సుమారు 700 మందికిపైగా ఉంటారు.. వారితోపాటు బోధనేతర సిబ్బందికి బదలీలు చేపట్టనున్నారు. ఇక డిగ్రీ కాలేజీల్లో గత ఏడాది రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్లు సుమారు 400 మంది ఉన్నారు. వారికి రెండేళ్లు పూర్తి కాలేదు.. కాబట్టి వారికి బదలీ అవకాశం లేదు. ఇక ఇప్పటికే రెగ్యులర్‌గా ఉన్న సుమారు 1300 మంది డిగ్రీ లెక్చరర్లుండగా... వారిలో సుమారు 1200 మంది వరకు తప్పనిసరి బదలీలు చేయాల్సి ఉంటుంది. కారణం 2018లో బదలీలు జరిగాయి. అంటే సుమారు 6 సంవత్సరాలుగా వారు ఒకే ప్రాంతంలో ఉన్నారు. కాబట్టి నిబంధనల మేరకు వారికి బదలీలను చేయాల్సి >>2

## భారీగా డ్రగ్స్ స్వాధీనం


రకుల్ సోదరుడిని తరలిస్తున్న పోలీసులు

**13 మంది అంతర్జాతీయ ముఠా అరెస్టు**

**పట్టుబడిన వారిలో హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్**

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి ముప్పేట దాడిచేస్తున్న పోలీసులు మరో విజయం సాధించారు. తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)తో పాటు సైబరాబాద్ పోలీసులు శివార్లలోని హైదర్‌షాకోట్‌లో సంయుక్తంగా నిర్వహించి దాడిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా పట్టుబడింది. పట్టుబడ్డ వారి లో ఇద్దరు నైజీరియన్లు, ముగ్గురు లోకల్ నేరగాళ్లు వున్నారు. కాగా డ్రగ్స్ ముఠా నుంచి మాదకద్రవ్యాలను కొంటున్న వారిలో టాలీవుడ్ హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ సహా 13 మంది వున్నారు. వీరిలో అమన్‌ప్రీత్ సింగ్ సహా ఐదుగురికి పాజిటీవ్ రిపోర్టు రావడంతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. కాగా పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా నుంచి 35 లక్షల రూపాయల విలువచేసే 199 గ్రాముల కొకైన్‌తో పాటు పది సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, రెండు పాస్‌పోర్టులు జప్తు చేశారు. ఈ ముఠాకు కొకైన్ సరఫరా చేస్తున్న ఇద్దరు విదేశీ బడా స్మగ్లర్లు పారిపోగా వారి కోసం గాలింపు చేబట్టారు. దీనికి సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ సోమవారం నాడు మీడియాకు వెల్లడించారు. నైజీరియా నుంచి పెద్ద మొత్తంలో కొకైన్ సహా ఇంకొన్ని రకాల మాదకద్రవ్యాలను భారత్‌కు తరలిస్తున్న ఇద్ద రు నైజీరియన్లు, ఇక్కడి ఇంకొందరు నేరగాళ్లతో కలిసి వాటిని కస్టమర్లకు చేరవేస్తున్న వైనాన్ని టి.నాబ్, సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. శివార్లలోని హైదర్షాకోట్ లో గల విశాల్‌నగర్‌లో గల జనాబ్ ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నంబర్ 202లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా మకాం వేసిందనే సమాచారం మేరకు టి.నాబ్ పోలీసులు, సైబరాబాద్ పోలీసులు ఆదివారం రాత్రి దాడిచేశారు. ఈ సందర్భంగా నైజీరియాకు చెందిన ఒనుహువా బ్లెస్సింగ్స్ అలియాస్ జొవాన గోమ్స్ ఊరఫ్ జో (31 ) అనే మహిళ (ఈమెపై ఇంతకు ముందు ధూల్‌పేట్ అబ్కారీ పిఎస్‌లో 2019లో డ్రగ్స్ కేసు వుంది, నైజీరియాకు చెందిన ఈమె పశ్చిమ ఆఫ్రికా దేశస్తురాలిగా తప్పు డు పాస్‌పోర్టు కలిగి వుంది))తో పాటు ఇదే దేశానికి చెందిన అజీజ్ నోపెం అదెషోలా (29) (ఇతనిపై ఓయు పిఎస్‌లో 2015లో డ్రగ్స్ కేసు నమోదు కాగా ఈ కేసు లో రెండేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. ఇతను నిజాం కాలేజిలో బికాం చదువుతున్నాడు), వైజాగ్‌కు చెందిన అల్లం సత్య వెంకట గౌతం (31) (ఇతను ఓ ప్రైవేటు ఉ ద్యోగి, ఇతనిపై కెపిహెచ్‌బి >>2



## ఆంధ్రప్రదేశ్‌కు 4.5 టిఎంసిలు, తెలంగాణకు 5.14 టిఎంసిలు

**నీటిని పంపిణి చేసిన కృష్ణా బోర్డు**

**హైదరాబాద్, జులై 15,ప్రభాతవార్త:** కృష్ణా నది యాజమాన్య బోర్డు త్రిమెన్ కమిటీ సోమవారం జలసౌధలో సమావేశమై నీటి పంపకాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు 4.5టిఎంసిలు, తెలంగాణకు 5.14టిఎంసిలనీరు పంచుకోవాలని తెలిపారు.అయితే శ్రీశైలంలో 813 పీట్లలో నీరు ఉన్నప్పుడు అదే విధంగా నాగార్జున సాగర్‌లో 503 ఎత్తులో నీరు ఉన్నప్పుడు మాత్రమే నీటిని విడుదలచేసుకోవాలని తెలిపింది.



## ప్రొటోకాల్ పాటించాలి

**ఎమ్మెల్యేల హక్కుల రక్షణకై స్పీకర్‌కు కెటిఆర్ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై15:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చిందని, కావాలనే విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆక్షేపించారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలకు సంబంధించి ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సోమవారంనాడు బహిరంగ లేఖ రాశారు. ప్రతి సందర్భంలో ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధమంటూ వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అటవాటుగా మారిందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గంలో జరిగే ఏ పనికి సంబంధించైనా ప్రొటోకాల్ ఉంటుంది. కాంగ్రెస్ నాయకులు కావాలని బిఆర్‌ఎస్ >>2

## రూ.40వేల కోట్లతో మూసి ప్రక్షాళన


జడ్చర్ల నియోజకవర్గంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ 12లేన్ల హైవేకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నాం..**

**కెసిఆర్‌కు రాజకీయభిక్ష పెట్టిన పాలమూరును పట్టించుకోలే..**

**పదిహేనేళ్లు కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి**

**జడ్చర్లలో రూ.118కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**మహబూబ్‌నగ్ బ్యూరో, జులై 15, ప్రభాతవార్త:** మూసినది, నల్గొండలో ఫ్లోరైడ్ వల్ల వేలాది మంది రోగాలబారిన పడి ఇబ్బందులు పడుతుంటే గత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్‌లో రూ.118కోట్లలో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణతోపాటు ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్ తొలి మహిళా ఎంపీగా గెలిచిన డీకేఅరుణ అధికారికకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం జడ్చర్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లా మూసి నీళ్లతో, మరోవైపు ఫ్లోరైడ్ బాధతో అల్లాడుతున్న సందర్భంలో సీఎం రేవంత్‌రెడ్డి సమారు రూ.40వేల కోట్లతో మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసి నది ప్రక్షాళనకు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. గతంలోనే నోటిఫికేషన్ ఇచ్చామని చెబుతున్న బీఆర్‌ఎస్ నేతలు మరి ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. 24గంటలు పని చేస్తున్న ఏకైక సీఎం సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో గ్రూప్స్ పరీక్షల పేపర్లను జిరాక్స్ సెంటర్లలో పెట్టి అమ్మినవారు నేడు సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కేటీఆర్ విదేశాల్లో తిరిగి >>2



సోమవారం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

## ఛలో సెక్రటేరియట్ ఉద్రిక్తం

**హైదరాబాద్ అశోక్‌నగర్‌లో కేంద్ర గ్రంథాలయం వద్ద నిరుద్యోగులను అరెస్టు చేసిన పోలీసులు**

**పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్**

7లో



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం రేవంత్

# భారీగా డ్రగ్స్ స్వాధీనం

>> పిఎస్‌లో 2020లో డ్రగ్స్ కేసు నమోదుకాగా ఈ కేసు విచారణలో వుంది), తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నివాసి సానబోయిన వ రుణ్ కుమార్ (42) (ఇతను కారు డ్రైవర్, ఇతనిపై మాదాపూర్‌లో డ్రగ్స్ కేసు నమోదయ్యింది), రాజేంద్రనగర్‌లోని బండ్లగూడకు చెందిన మ హమ్మద్ మహమూద్ ష రీఫ్ (36) (ఇతను కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపై మాదాపూర్, జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లలో డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి.) పట్టుబడ్డారు. ఈ ముఠాలో కీలకంగా వున్న నైజీరియాకు చెందిన డివైన్ ఎబుకా సుజీ (35) (ఇతను ఢిల్లీలో తప్పుడు పత్రాలలో కొంతకాలంగా వుంటున్నాడు), నైజీరియాకే చెందిన ఎజియోనిల్ ఫ్రాన్‌క్లీన్ ఉచెన్న ఊరఫ్ కాలేషి (22), ఇతను లంగర్‌హౌజ్‌లో కొంతకాలంగా వుంటున్నాడు) పరారీలో వున్నారు. పట్టుబడ్డ ఐదుగురికి ఈ ఇద్దరు నైజీరియా నుంచి కిలో ల కొద్దీ కొకైన్‌ను సరఫరా చేసేవారు. పట్టుబడ్డ ఐదు గురు దీనిని దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో వున్న తమ కస్టమర్లకు చిన్నపాటి ప్యాకింగ్‌గా విభజించి అమ్ముతు న్నారు. కాగా పట్టుబడ్డ ఐదుగురి వద్ద 199 గ్రాముల నాణ్యమైన కొకైన్‌తో పాటు రెండు విదేశీ పాస్‌పోర్టులు, రెండు బైకులు, పది సెల్‌ఫోన్లు లభ్యమయ్యాయి.

**ముఠా పట్టుబడింది ఎలా అంటే...**

కాగా ఈ ముఠా పట్టుబడిన వైనం ఎలావుందంటే నైజీరియా దేశానికి చెందిన ఒనుహువా బ్లెస్సింగ్స్ తరచూ తన దేశం నుంచి ఢిల్లీ రావడం, అక్కడి నుంచి పలు నగరాలకు విమానం లేదా రైళ్లలో రాకపోకలు సాగిస్తుండడంతో ఆమెపై నిఘా వుంచిన టి.నాబ్ పోలీసులు సదరు మహిళ డ్రగ్స్ స్మగ్లర్‌గా గుర్తించారు. ఆమె ఎక్కువ గా సైబరాబాద్ పరిధిలో రాకపోకలు సాగిస్తుండడంతో ఆమెపై నిఘా వుంచాలని సైబరాబాద్ పోలీసులను టి.నాబ్ అధికారులు కోరారు. దీంతో సైబరాబాద్ పోలీసులు రంగంలో దిగి ఒనుహువా బ్లెస్సింగ్స్ కదలికలపై నిఘా వుంచగా హైదర్షాకోట్‌లోని అపార్ట్‌మెంట్ ఆమె స్థావరంగా తేలింది. ఆమె వున్న ఫ్లాట్‌పై ఆదివారం రాత్రి దా డిచేయగా ముఠా గుట్టురట్టయ్యింది. ఆమెతో పాటు ఐదుగురు దొరికిపోయారు. కాగా ఈ ముఠాకు డివైన్ ఎబుకా సుజీ, ఎజియోనిల్ ఫ్రాన్‌క్లీన్ ఉచెన్నలు నైజీరియా ను ంచి కిలోల కొద్దీ కొకైన్‌ను సర ఫరా చేస్తున్నట్లు తేలింది. వీరిద్దరు ఈ ముఠాకు కొకైన్ సరఫరా చేస్తుండగా పట్టుబడ్డ వ్యక్తులు వీటిని ఇక్కడ అమ్మసాగారు. కాగా పట్టుబడ్డ ముఠాలో అల్లం సత్య వెంకట గౌతం కమీషన్ ప్రాతిపదికన కొకైన్ కస్టమర్లకు అందించేవాడు, ఈ ముఠాలో చేరాక ఇతను కమీషన్ కింద 13.24 లక్షల రూపా యలను అందుకున్నాడు. కమీషన్ కింద తన భార్య ఖాతాను కూడా వాడుకున్నాడు. అయితే ఈ గోల్‌మాల్‌లో అతని భార్య పాత్ర లేదని నిర్ధారణ అయ్యింది. మరో సభ్యుడు వరుణ్ ముఠాలో డ్రైవర్‌గా వున్నాడు.

ఇదిలావుండగా అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా నుంచి మాదకద్రవ్యాలను కొనుగోలు చేసిన వారిలో టాలీవుడ్ హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ సహా 15 మంది వున్నారని డిసిపి శ్రీనివాస్ తెలిపారు. అమన్‌ప్రీత్ సింగ్‌తో పాటు కిషన్ రాథి, అనికేత్, యశ్వంత్, రోహిత్, శ్రీచరణ్, ప్రసాద్, హేమంత్, నిఖిల్, మధు, రఘు, కృష్ణంరాజు, వెంకట్ వున్నారు. వీరిలో అమన్‌ప్రీత్ సింగ్ సహా ఐదుగురు రెగ్యులర్‌గా కొకైన్ సేవిస్తున్నట్లు తేలింది, వీరిని అదుపులోకి తీసుకుని విచారిం చసాగారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం వుంటే 8712671111 నంబర్‌కు తెలపాలని డిసిపి శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ డిసిపి సీతారంతో పాటు డిఎస్‌పి సిహెచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 10 కాంగ్రెస్‌లోకి..

>> పెద్ద సంఖ్యలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. బిఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో మరింత చేరే అవకాశం ఉందని అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే విజయుడు, మరో ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి త్వరలోనే కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారని సమాచారం. ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కలిశారు కూడా. ఇప్పటికే కాంగ్రెస్‌లో అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, కాలేరు యాద య్య, ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొంత మంది ముఖ్యంగా గ్రేటర్ హైద రాబాద్ నుంచి పలువురు త్వరలో హస్తం పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. మహిపాల్‌రెడ్డి 2014నుంచి పఠాన్‌చెరులో వరుసగా మూడుసార్లు బిఆర్‌ఎస్ నుంచి గెలుపొందారు. అనుచరులు, స్థానిక ప్రజాప్రతిని ధులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గత కొద్దిరోజులుగా మహిపాల్‌రెడ్డి చేరిక వాయిదా పడుతూ వస్తోంది. రెండు రోజుల క్రితం ఆయన చేరాల్సి ఉన్నా పార్టీ నేతల అభ్యంతరంతో వాయిదా పడింది. ఎట్టకేలకు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ కండువా కప్పుకు న్నానని అన్నారు. ఇన్ని రోజులు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎఐసిసి సూచనల మేరకే కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతున్నాయని తెలంగాణ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. పార్టీ ఫిరాయింపులకు పార్టీ వ్యతిరేకమైనా తెలంగాణలో అనివార్యమైందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరేవారికి మంత్రి పదవులు ఇస్తామని ఎవరికీ చెప్పడంలేదన్నారు. కాంగ్రెస్ గెలిచిన మూడు రోజులకే సర్కార్ కూలిపోతుందని బిఆర్‌ఎస్ నేతలు అన్నారని గుర్తు చేశారు. దళిత నేత భట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా ఉన్నప్పుడు ఆ హోదా పోయేలా కెసిఆర్ చేశారని గుర్తు చేశారు. తాము బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలను పైసలిచ్చి కొనడం లేదని, వేరే పార్టీలో గెలిచిన వారికి బిజెపి ఇతర రాష్ట్రాల్లో మంత్రి పదవులు ఇస్తుందని చెప్పారు.

# బిసి 'స్థానిక' రిజర్వేషన్ల పెంపు!

>> తీరును అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినం దున దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015, బిహార్‌లో 2023లో కులగణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం ఐదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖముఖ్య కార్యదర్శి డిఎస్ లోకేశ్‌కుమార్, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ పాటించాలి

>> ఎమ్మెల్యేలను అవమానించేలా ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు అందించాల్సిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారన్నారరు. హుజురాబాద్, మహేశ్వరం, అసిఫాబాద్ సహా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న చాలా నియోజకవర్గాల్లో ఇలాగే జరుగుతోందని, ఎమ్మెల్యేల హక్కులు, వారికి ప్రొటోకాల్ పరిరక్షణ, గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాసనసభాపతిదే' అని లేఖలో కెటిఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల హక్కుల రక్షణ విషయంలో స్పీకర్ అధికారాలను వినియోగించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు.మ ఈ మేరకు వెంటనే సిఎస్ సహా అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా మూడుసార్లు మంత్రి, ఐదు సార్లు ఎమ్మెల్యే అయిన మహిళా ప్రజాప్రతినిధికి ఇందిరమ్మ రాజ్యంలో గౌరవం లేదా? ప్రజలు గెలిపించిన నాయకులకు విలువ లేదా? అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విస్మరించి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మూడోస్థానానికి పరిమితమైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అధికార యంత్రాంగం సెల్యూట్ కొట్టడం ఏంటని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ పాటించడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రొటోకాల్ విషయంలో ప్రజాప్రతినిధులకు జరుగుతోన్న అవమానం పట్ల స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్

# ప్రధాని మోడీతో హేమంత్ సోరెన్ భేటీ!

**న్యూఢిల్లీ, జులై 15:** జైలు నుంచి విడుదయ్యాక జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని తొలిసారి కలిశారు. సిఎం పదవి చేపట్టాక ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇది. ఈ యేడాది చివర్లో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మోడీని కలవడం చర్చనీయాంశం అయింది. అయితే మోడీతో సమావేశానికి సంబంధించిన ఫొటోలను సోరెన్ ఎక్స్‌లో షేర్ చేస్తూ మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా సోరెన్ కలిశారు. భూకుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో సోరెన్‌ను ఇడి అరెస్ట్ చేయగా జూన్ 29న బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ రొంగొన్ ముఖోపాధ్యాయ తీర్పు ఇచ్చారు. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే ఆయన ఏ నేరానికి పాల్పడలేదు. బెయిల్‌పై ఉన్నప్పుడు నేరం చేసే అవకాశాలు కూడా లేవు. అందుకే ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నాం అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. జైలు నుంచి విడుదలైన పక్షం రోజుల్లోనే ఆయన ప్రధాని మోడీని కలవడం చర్చలకు దారి తీసింది.

# రూ.40వేల కోట్లతో మూసి ప్రక్షాళన

>> హైదరాబాద్ నేను డెవలప్‌చేశానని చెబుతున్నాడని, రాజశేఖర్‌రెడ్డి హయాంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, కోకాపేట, ఔటర్ రింగ్ రోడ్డు అభివృద్ధి చేయడంతో లక్షలాది మందికి ఐటీ కేంద్రంగా హైదరాబాద్ మారిందని గుర్తుచేశారు. రీజినల్ రింగ్ రోడ్డుతో ప్రపంచంలోనే హైదరాబాద్‌కు పేరుప్రఖ్యాతలు రానున్నాయని, చుట్టూ 30కిలోమీటర్ల వరకు ఐటీతోపాటు ఇతర పరిశ్రమలు తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. జీతాలు ఇవ్వని దుస్థితికి గత ప్రభుత్వం తీసుకొస్తే తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తారీఖునే జీతాలిస్తున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును ఆగం చేశారని అన్నారు. హైదరాబాద్ - బెంగళూరుకు గ్రీన్ ఫీల్డ్ హైవే 12లేన్లుగా చేసేందుకు డీపీఆర్ ప్రారంభమైందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో 32జెడ్పీ చైర్మన్లు, జీహెచ్‌ఎంసీ మేయర్ సహా గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. తాను కూడా మంత్రి వదిలి నడిరోడ్డుపై దీక్ష చేశానని, కేసీఆర్ లాగా చావు నోట్లో తలపెట్టినా అని ఎప్పుడు అనలేదన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రావడంతో కేసీఆర్ పాత్ర ఏమీ లేదన్నారు. తెలంగాణ వచ్చాక పదేండ్లు పాలించినా ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన నెట్టెంపాడు, జూరాల, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులే ఉన్నాయన్నారు. గతంలో ఆంధ్రా సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి మన నీళ్లు అక్రమంగా దోచుకెళ్లినా కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. ఆంధ్రాలో నష్టపోతామని తెలిసినా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామన్నారు. రానున్న 15ఏండ్లు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఇక ఐదు నిండితే బదలీయే..

>> ఉంటుంది. డిగ్రీ విద్యలో బోధనేతర సిబ్బందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. పాలిటెక్నిక్ కాలేజీల్లో కూడ ఇదే పరిస్థితి.. గత ఏడాది రెగ్యులరైజ్ అయిన సుమారు 359 మంది పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ కాకుండా మిగిలిన దాదాపు 1140 మందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్‌లో రెగ్యులర్‌గా నియమితులైన వారు సుమారు 3300 మంది వరకు బోధనా సిబ్బంది ఉండగా.. మరో 1000 నుంచి 1500 మంది వరకు బోధనేతర సిబ్బంది ఉంటారు.

## సుప్రీంలో కెసిఆర్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై15:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను మంగళవార విచారిస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తెలిపారు. సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో కెసిఆర్ తరఫు మొదటి న్యాయవాది మోహిత్‌రావు పాస్ ఓవర్ కోరారు. కోర్టు పనివేళలు ముగిసిన సమయానికి కేసు విచారణకు రావడంతో మంగళవారం ఉదయానికి వాయిదా వేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాలపై కమిషన్ వేసింది. విచారణకురావాలంటూ కమిషన్... కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన న్యాయపోరాటం ప్రారంభించారు. తనకు నోటీసులు ఇవ్వడం, విచారణకు పిలవడంపై ఆయన కోర్టుకెక్కారు. నఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో అక్రమాలపై విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోందంటూ కెసిఆర్ ఆరోపిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.8.34
విశాఖ రా.2.13
వర్జ్యం ఉ.6.29-8.12
దు.ఉ.8.26-9.18 2) రా.12.07-12.59
శుభసమయం : ఉ.9.30-10.05,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**సింహం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పరపతి పెరుగుతుంది.

**వృశ్చికం:** పనులు చకచకా సాగుతాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**మకరం:** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కుంభం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రేషన్ ఉంటేనే రుణమాఫీ

>> అర్హత ఉంటుంది. ఏ కుటుంబానికి అయితే 2 లక్షల రూపాయలకు మించిన రుణం ఉంటుందో, ఆ రైతులు 2 లక్షల రూపాయలకు పైబడిన మొత్తాన్ని మొదట బ్యాంకులకు చెల్లించాలి. ఆ తర్వాతనే అర్హత కలిగిన 2 లక్ష రూపాయల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారు. పంట రుణాల కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయనున్నారు. రుణ మాఫీ నేరుగా లబ్దిదారుల రుణ ఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో రుణ మాఫీ సొమ్మును విడుదల చేయనుంది. ఇక రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ బ్యాంకులు, ప్రాతీయ గ్రమీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, వాటి పరిధిలో ఉన్న బ్రాంచ్‌ల్లో రైతులు తీసుకున్న పంటల రుణాలకుఈ పథకం వర్తిస్తుంది. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్‌ఎంజీ, ఎల్‌ఈసీఎస్ రుణాలకు, రీ షెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ ఎట్టి పరిస్థితుల్లోనూ వర్తించదు. ఇక రుణ మాఫీపై రైతుల సందేహాలు తీర్చేం దుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయ నుంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజు ల్లోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు!

**న్యూఢిల్లీ, జులై 15:** మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని జులై 22 వరకు పొడిగిస్తూ ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించి సిబిఐ, ఇడి నమోదు చేసిన అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియా బెయిల్ పిటిషన్‌ను ఏప్రిల్ 30న కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. సిబిఐ, ఇడితో పాటు సిసోడియా తరఫు న్యాయవాది వాదనలు విన్న తర్వాత కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు మద్యం పాలసీ కేసులో ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఇడి కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినా ఆయన ప్రస్తుతం తీహార్ జైలులోనే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇటీవల ఆయనను కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బెయిల్‌తో తన అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు అరెస్టును సవాల్ చేసిన పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 306641
2nd Prize Rs.7000/- 78685
3rd Prize Rs.3500/-
19471 21035 22430 35017 39698
56491 63995 87574 94250 97162
4th Prize Rs.200/-
0060 1273 2012 2325 3381
3936 4364 4870 7516 8351
5th Prize Rs.100/-
1887 3288 3656 4190 5249
5319 6643 7198 8799 9255
6th Prize Rs.50/-
0105 1305 2608 4647 6594 8248
0239 1311 2628 4727 6666 8282
0243 1369 2798 4756 6729 8338
0310 1456 2970 4761 6746 8448
0344 1595 3077 4968 6780 8472
0412 1749 3250 5064 7146 8742
0498 1792 3317 5144 7270 8766
0621 1863 3814 5414 7337 8883
0654 1929 4047 5625 7369 9429
0687 1946 4147 5643 7378 9484
0839 2025 4263 5761 7568 9796
0841 2118 4293 5837 7613 9831
0962 2193 4302 5949 7709 9865
0968 2337 4319 5968 7719 9932
1000 2340 4379 6039 7735 9961
1040 2357 4389 6142 7882
1103 2510 4404 6466 8083

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 407652
2nd Prize Rs.7000/- 43852
3rd Prize Rs.3500/-
01839 02545 26584 34851 35078
39267 46606 56450 76673 98013
4th Prize Rs.200/-
0834 1784 2137 2471 6651
7579 8076 8837 9589 9825
5th Prize Rs.100/-
1580 2996 6601 6649 6656
6812 6830 7016 9604 9890
6th Prize Rs.50/-
0136 2738 3686 5440 6412 8801
0230 2751 3698 5461 6560 8986
0379 2765 3706 5562 6596 9055
0388 2872 3999 5583 6686 9195
0855 2925 4019 5592 6733 9205
0897 2954 4260 5726 7059 9213
1677 2997 4280 5730 7424 9310
2018 3029 4376 5753 7677 9311
2239 3030 4378 5802 7765 9322
2264 3038 4634 5911 7848 9398
2301 3338 4904 5936 8014 9415
2395 3346 4946 5990 8069 9519
2421 3439 5012 6113 8247 9753
2438 3443 5072 6180 8305 9841
2474 3485 5343 6201 8336 9871
2476 3620 5388 6274 8478
2685 3633 5412 6353 8717

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 128613
2nd Prize Rs.7000/- 34877
3rd Prize Rs.3500/-
01539 15139 17892 18182 31202
32513 38526 79600 94024 95490
4th Prize Rs.200/-
0847 0972 2894 4081 5974
6213 7456 7606 7759 9009
5th Prize Rs.100/-
0290 2017 2344 3554 4916
6131 6167 6690 7207 8700
6th Prize Rs.50/-
0019 2149 3882 5037 7064 8649
0214 2232 3921 5197 7071 8903
0352 2404 4036 5492 7126 8928
0546 2418 4132 5666 7173 8944
0576 2430 4155 5765 7306 8996
0680 2518 4247 5807 7374 9086
0848 2551 4251 5875 7435 9278
0870 2755 4270 5958 7447 9293
0879 2837 4309 5968 7469 9340
0938 3102 4351 6035 7542 9395
0997 3204 4438 6223 7802 9625
1184 3214 4476 6235 7864 9778
1371 3256 4488 6348 7881 9890
1817 3413 4775 6478 8241 9955
1839 3563 4789 6528 8269 9965
1924 3786 4962 6542 8365
1978 3832 4969 6941 8452

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 916975
2nd Prize Rs.7000/- 81561
3rd Prize Rs.3500/-
04856 09735 57470 70202 83392
88404 90183 92837 96198 99979
4th Prize Rs.200/-
1004 1294 1439 3366 3919
5687 6106 9340 9584 9927
5th Prize Rs.100/-
0074 0144 0220 0901 0935
1594 3821 3976 5244 8636
6th Prize Rs.50/-
0008 2476 4189 5239 7291 8785
0285 2520 4266 5283 7433 8831
0560 2792 4268 5286 7496 8871
0678 2800 4359 5366 7826 8875
0728 2824 4377 5437 7842 8903
0760 2861 4505 5456 7861 8921
0812 3079 4609 5469 7961 8989
0921 3138 4643 6126 7980 9091
0929 3181 4684 6203 7989 9492
1029 3236 4709 6271 8002 9515
1456 3426 4783 6399 8117 9525
1616 3431 4995 6400 8129 9672
1866 3632 5001 6401 8146 9683
2128 3667 5005 6443 8340 9736
2190 3724 5027 6531 8452 9767
2272 4020 5089 6546 8458
2346 4127 5118 6727 8521

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 872744
2nd Prize Rs.7000/- 65675
3rd Prize Rs.3500/-
10360 36259 39898 55005 59669
76250 79956 88303 90882 95891
4th Prize Rs.200/-
1409 2611 3135 4844 5605
6890 7000 8241 9156 9640
5th Prize Rs.100/-
0525 1486 1589 2635 3283
4501 7092 7300 8009 8207
6th Prize Rs.50/-
0125 2475 4387 5976 7414 9073
0135 2513 4390 6019 7590 9082
0423 2810 4572 6150 7639 9273
0649 2831 4600 6193 7641 9280
1045 2986 4602 6265 7732 9317
1237 3023 4787 6295 7836 9328
1255 3144 4934 6518 7950 9493
1295 3151 5016 6791 8158 9497
1571 3294 5050 6835 8233 9560
1580 3351 5184 6850 8279 9703
1637 3389 5284 6872 8484 9902
1777 3551 5333 6963 8635 9903
1815 3675 5476 7053 8655 9938
2030 3747 5567 7083 8746 9989
2129 3899 5715 7250 8751 9998
2434 4321 5752 7274 8785
2441 4347 5965 7363 8816

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 994862
2nd Prize Rs.7000/- 30155
3rd Prize Rs.3500/-
05531 12014 19035 31872 38088
47375 50621 61151 72620 81518
4th Prize Rs.200/-
0135 1946 2141 2355 3065
3107 4831 5449 7071 7195
5th Prize Rs.100/-
0993 1594 3303 4803 4875
5678 6179 6493 7362 8134
6th Prize Rs.50/-
0014 1042 2629 3914 5918 8108
0054 1216 2661 3925 5957 8299
0058 1242 2673 4075 6241 8503
0143 1526 2679 4436 6365 8570
0157 1636 2745 4467 6477 8770
0162 1732 2758 4510 6783 8850
0329 1745 2883 4513 7111 8991
0468 1826 2946 4636 7492 9068
0497 1830 2950 4838 7538 9469
0579 2017 2974 5182 7663 9504
0599 2026 3058 5234 7716 9506
0779 2203 3069 5361 7759 9541
0792 2292 3311 5582 7880 9629
0874 2399 3466 5589 7925 9731
0931 2438 3765 5618 7955 9988
0947 2440 3899 5731 8034
1011 2556 3904 5747 8068

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 849497
2nd Prize Rs.7000/- 39706
3rd Prize Rs.3500/-
03017 03897 10051 17480 24200
30597 41624 44175 72630 78246
4th Prize Rs.200/-
0762 2681 3081 3307 3912
4622 5271 7625 9698 9790
5th Prize Rs.100/-
1228 3464 4799 4808 4995
5954 7403 7710 7782 8748
6th Prize Rs.50/-
0070 1580 2970 4456 6024 8399
0152 1680 3088 4473 6209 8466
0242 1695 3111 4484 6223 8673
0368 1883 3112 4704 6344 8741
0372 1940 3113 4756 6754 8760
0415 2004 3197 4871 6818 8923
0506 2037 3320 5029 6935 9073
0578 2389 3363 5038 7076 9083
0741 2433 3381 5096 7088 9294
0743 2451 3423 5164 7163 9318
0759 2487 3557 5426 7195 9434
0798 2496 3563 5579 7199 9617
0914 2605 3603 5628 7526 9645
1071 2706 3845 5666 7596 9895
1237 2807 3960 5738 7786 9999
1518 2857 4030 5790 8054
1531 2898 4151 5865 8334

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 256638
2nd Prize Rs.7000/- 48849
3rd Prize Rs.3500/-
03118 06828 19564 25650 32810
42750 76143 86945 96374 98933
4th Prize Rs.200/-
3053 4132 4222 4229 4373
6107 6624 6899 6965 8435
5th Prize Rs.100/-
0120 0917 0978 1487 1984
2219 5991 6272 7987 8319
6th Prize Rs.50/-
0075 2124 3503 5432 6696 8414
0117 2206 3610 5607 6716 8445
0119 2278 3856 5804 6721 8645
0206 2335 4021 5879 6731 8859
0426 2337 4084 5886 6890 8861
0600 2405 4097 5891 7044 8956
0650 2493 4118 5949 7047 9047
0779 2512 4158 6071 7174 9079
1256 2513 4637 6113 7224 9248
1309 2517 4826 6115 7248 9370
1433 2585 4949 6117 7287 9415
1502 2648 5119 6153 7314 9661
1545 2837 5165 6204 7697 9790
1553 2936 5204 6296 7773 9844
1611 2995 5323 6334 7789 9852
1860 3321 5333 6490 8079
1894 3402 5374 6623 8163

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:15/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- NC 164139
2nd Prize Rs.1000000/- 788357
3rd Prize Rs.7000/- 64130
4th Prize Rs.3500/-
00876 04081 33512 36674 46573
58167 62041 66716 81756 90048
5th Prize Rs.200/-
0494 3596 3897 4195 4226
5279 5480 5733 7594 9953
6th Prize Rs.100/-
0381 0739 1000 2517 4004
4672 5247 5557 8166 8344
7th Prize Rs.50/-
018 031 228 286 388
505 611 742 832 962
8st Prize Rs.100000/- 164139
9st Prize Rs. 50000/- 64139
10st Prize Rs. 30000/- 4139
11st Prize Rs. 1000/- 139
12st Prize Rs. 100/- 39
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- FH 745596
2nd Prize Rs.1000000/- 955745
3rd Prize Rs.7000/- 39906
4th Prize Rs.3500/-
02626 09754 14829 32266 36632
59350 69275 73191 83928 98229
5th Prize Rs.200/-
1264 1904 4787 5662 5678
6404 7360 7470 8579 9135
6th Prize Rs.100/-
0260 1212 2079 3489 3829
6644 7207 7678 8544 9842
7th Prize Rs.50/-
060 132 234 349 513
552 603 613 853 890
8st Prize Rs.100000/- 745596
9st Prize Rs. 50000/- 45596
10st Prize Rs. 30000/- 5596
11st Prize Rs. 1000/- 596
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 761534
2nd Prize Rs.7000/- 94778
3rd Prize Rs.3500/-
15884 26638 37142 48532 48843
59674 59924 61733 72612 83210
4th Prize Rs.200/-
0941 1116 1369 2684 3972
3989 6186 6962 7168 9335
5th Prize Rs.100/-
0566 1052 2225 3259 3315
3773 4340 8141 8241 9576
6th Prize Rs.50/-
0083 1553 3739 5243 6927 8614
0138 1555 3757 5337 7056 8767
0173 1573 3759 5488 7191 8780
0179 2134 3817 5597 7303 8863
0227 2251 3937 5612 7318 9002
0426 2358 3951 5614 7342 9083
0643 2548 3957 5703 7417 9165
0673 2667 4155 5872 7650 9262
0677 2713 4392 5940 7652 9427
0760 2755 4445 5948 7774 9653
0799 3021 4450 6002 7801 9672
0905 3252 4461 6265 7953 9681
0946 3332 4467 6441 7982 9693
0962 3441 4659 6690 8126 9822
1087 3601 4800 6785 8313 9828
1330 3602 5156 6874 8400
1535 3730 5208 6906 8593

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 647105
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14272 25560 25956 36507 47816
58713 69998 71911 82594 93221
4th Prize Rs.200/-
0782 0958 2177 3006 5320
5406 5700 6634 7900 9125
5th Prize Rs.100/-
0148 3613 4047 5094 5184
6457 6924 7106 9740 9972
6th Prize Rs.50/-
0037 1857 4019 4986 6580 8568
0125 1964 4100 5049 6725 8689
0158 2632 4118 5308 6901 8743
0175 2653 4141 5337 6965 8901
0325 2665 4267 5402 7020 8950
0382 2830 4289 5417 7286 8991
0444 2876 4332 5498 7421 9162
0544 3199 4349 5599 7478 9445
0753 3219 4352 5728 7527 9487
0995 3338 4448 5730 7717 9492
1023 3439 4477 5907 7834 9607
1076 3453 4610 5957 8072 9699
1299 3474 4679 6061 8107 9701
1323 3563 4758 6250 8128 9824
1704 3601 4839 6277 8245 9987
1714 3815 4847 6476 8273
1767 3831 4868 6561 8335

# ఫ్యాన్సీ నంబర్లతో రవాణా శాఖకు భారీగా ఆదాయం

## ఆన్‌లైన్ వేలంలో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు

## అదృష్టసంఖ్య, క్రేజ్ పేరుతో ఎంతైనా వెచ్చిస్తున్న వాహనదారులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అదృష్ట సంఖ్య అని కొందరు వాహనదారులు, క్రేజ్ పేరుతో మరికొందరు ఫ్యాన్సీ నంబర్లను ఎంత భారీ మొత్తమైనా చెల్లించి కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ఈ ట్రెండ్ ఇప్పటిది కాకపోయినప్పటికీ ఈమధ్య కాలంలో బాగా పెరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో ఆన్‌లైన్ విక్రయంలో అమ్మకాలు జరిగాయి. అయితే, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పేరును టీజీగా మార్చాలని నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గ తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖ ఆమోదించింది. దీంతో రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. గత మార్చి నెలలో ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడు పోయాయి. తాజాగా, సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ఓ ఫ్యాన్సీ నంబరు రవాణా శాఖకు కాసుల పంట పండించింది. టీజీ 10 9999 నంబరును వేలం వేయగా, రూ.6,00,999కి అమ్ముడు పోయింది . ఈ నంబరును చేజిక్కించుకోవడానికి మరో ఐదుగురు పోటీ పడ్డారు. చివరగా అత్యధికంగా రూ.6,00, 999 రికార్డు స్థాయి లో అమ్ముడు పోయింది. ఆ తరువాత 10ఎ 0001 అలాగే, 10ఎ 0009 నంబర్లు వరుసగా రూ.3,60,000, రూ.2,61,000 ఆదాయాన్ని రవాణా శాఖకు తెచ్చిపెట్టాయి. చివరగా టీజీ 10ఎ 0005 నంబరు కేవలం రూ.51,500కు అమ్ముడు పోయింది. టిజి 09 0909, 09 0005, 09 0002, 09 09369, 09 0007 నంబర్లు వరుసగా రూ.2.30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.20 లక్షలుతో పాటు రూ.1.07 లక్షలకు వేలంలో అమ్ముడు పోయాయి. కాగా, వేలం ఫ్యాన్సీ నంబర్ల విక్రయంతో మొత్తంగా తెలంగాణ రవాణా శాఖకు రూ.30,49,589 రూపాయల అదాయం సమకూరిందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.



బురెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద డిసిఎం, ఎపిఎస్‌ఆర్టీ బస్సు ఢీకొన్న దృశ్యం

# డిసిఎం, ఎపిఎస్‌ఆర్టీసి బస్సు ఢీ

## అర్థరాత్రి బస్సులో చెలరేగిన మంటలు

## బురెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద ప్రమాదం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 15, ప్రభాతవార్త :** డీసీఎంను ఢీకొనడంతో ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని బూరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధర్మవరం డిపోకు చెందిన ఏపీఎస్‌ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు 36 మంది ప్రయాణీకులతో హైదరాబాద్ నుండి ధర్మవరానికి బయలుదేరింది. ఈ క్రమంలో అర్థరాత్రి 1.45 గం.ల సమయంలో బూరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటున్న డీసీఎంను ఆర్టీసి బస్సు ఢీకొట్టింది.

ఈ ఘటనలో ఆర్టీసి బస్సుకు మంటలు అంటుకోగా పూర్తిగా దగ్ధమైంది. గాఢనిద్రలో ఉన్న ప్రయాణీకులు మేల్కొనే లోపే చుట్టూ మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే బస్సు వద్దకు చేరుకుని ప్రయాణీకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో బస్సులో నిద్రిస్తున్న 20 మందికి గాయాలయ్యాయి.

పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణీకులంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణీకులను సురక్షితంగా బయటకు చేర్చారు. గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పేశారు.

# కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయం?



**ముంబయి, జులై 15:** దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగ పీఠాల్లో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయమైందని జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ తెలిపారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ కుంభకోణం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ స్కామ్ జరిగింది. ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదు? అక్కడ ఒక కుంభకోణం జరిగిన తర్వాత ఇప్పుడు ఢిల్లీలో కేదార్‌నాథ్ నిర్మిస్తామని అంటున్నారు. అప్పుడు మరో స్కామ్ జరుగుతుంది. కేదార్‌నాథ్ నుంచి 288 కిలోల బంగారం మాయమైంది. దానిపై ఎలాంటి ఎంక్వయిరీ ప్రారంభం కాలేదు. దీనికి కారణం ఏమిటి? ఇప్పుడు ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ నిర్మిస్తామంటున్నారు. ఇది జరక్కూడదు అని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి అన్నారు. ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనల్లో కేదార్‌నాథ్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఢిల్లీలో జులై 10న జరిగిన ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు.

# ఇంజినీరింగ్ ఫీజుల పెంపుపై టిఎఫ్ఆర్‌సి కసరత్తు షురూ

## వారం రోజుల్లో ఫీజుల సవరణకు నోటిఫికేషన్

## అక్టోబర్ 30 వరకు కాలేజీలకు ప్రతిపాదనలు పంపడానికి అవకాశం

## 2025-26 నుంచి 2027-28లకు ఇంజినీరింగ్ ఫీజుల ఖరారు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో రాబోయే 2025-26 విద్యా సంవత్సరం నుంచి 2027-28 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఇంజనీరింగ్ ఫీజుల ఖరారుకి తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్‌ఆర్‌సీ) కసరత్తు చేసింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను వారం రోజుల్లో జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సోమవారం టీఏఎఫ్‌ఆర్‌సీ ఉన్నతస్థాయి సమావేశం మాసబ్‌ట్యాంక్‌లోని ఏఎఫ్‌ఆర్‌సీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ గోపాల్ రెడ్డితోపాటు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు, ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ నెల 25లోపుగా రాబోయే బ్లాక్ పిరియడ్‌కి సంబంధించిన ఫీజుల సవరణలకి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అక్టోబర్ 30 వరకు కాలేజీలు ప్రతిపాదనలు సమర్పించేందుకు అవకాశం ఇవ్వనున్నట్టు తెలిసింది. అనంతరం నవంబర్, డిసెంబర్ నెలల్లో కాలేజీలను విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇంజనీరింగ్‌తోపాటు ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, బయోటెక్నాలజీ కోర్సుల ఫీజులను సైతం సవరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నోటిఫికేషన్ తరువాత కాలేజీలు కోర్సుల వారీగా తమ కాలేజీలో ఎంత ఫీజు ఉండాలనేది వారు ప్రతిపాదనలను ఏఎఫ్‌ఆర్‌సీకి సమర్పిస్తాయి. అందుకు సంబంధించి కాలేజీలు ఆదాయ, వ్యయాల ఆడిట్ రిపోర్టులను సమర్పించనున్నాయి. ఫీజుల పెంపు ప్రతిపాదనలను సమర్పిస్తాయి. ప్రతిపాదనలను పరిశీలించి.. ఆయా కాలేజీల యాజమాన్యాలతో ఏఎఫ్‌ఆర్‌సీ విచారణ చేస్తుంది. ఆ తరువాత ఫీజులను ప్రతిపాదిస్తుంది. గతంలో 2022-23 నుంచి ఈ ఏడాది 2024-25 వరకు ఖరారు చేసిన ఫీజులు ఈ ఏడాదితో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి కొత్త ఫీజులను ప్రతిపాదించాల్సి ఉన్న నేపథ్యంలో ఇప్పటి నుంచే ప్రాసెస్‌ను ప్రారంభించి ఈ ఏడాది చివరి నాటికి ప్రతిపాదనలు ముగించి ప్రభుత్వానికి సమర్పించడానికి టీఏఎఫ్‌ఆర్‌సీ కసరత్తు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, బయోటెక్నాలజీ కోర్సులను అందిస్తున్న కాలేజీలు సుమారు 1500 వరకు ఉంటాయి. వాటన్నింటిలోనూ ఫీజులను ఖరారు చేయాల్సి ఉంటుంది.

# పంచాయతీల నిధులను తక్షణమే విడుదల చేయండి

## ఏడు నెలలుగా నిధులు లేక నీరసిస్తున్న గ్రామాలు

## సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్,నజులై 15, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, మల్టీ పర్‌పస్ వర్కర్ల పెండింగ్‌లో ఉన్న వేతనాలను వారం రోజుల్లోగా చెల్లించాలని బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖను సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మీ ఏడు నెలల పాలనలో నిధుల్లేక గ్రామాల నీరిసిస్తున్నారు. బిఆర్ఎస్ పాలనలోనూ నిధుల కోతతో అలమటించి నీరసించిన పల్లెల ఇప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలోనూ నిధుల్లేక, తమ పరిస్థితి పెనం నుంచి జారి పోయిలో పడినట్లు అయిందన్నారు. గ్రామపంచాయతీలకు ఏడాదిన్నర కాలంగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల విడుదల కావడం లేదన్నారు. ఈ నిధులు రెండు వేల కోట్ల రూపాయలకుపైగా ఉంటాయని అంచనా.

కెసిఆర్ సర్కారు మాదిరే మీ ప్రభుత్వం కూడా పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ఎండబెట్టడంతో పల్లెలు ఎలాంటి అభివృద్ధి పనులకే కాదు చిన్నచిన్న నిర్వహణ కూడా చేయలేక చేతులెత్తేస్తున్నాయన్నారు. నిధుల్లేకపోవడం వల్ల ఇప్పుడు పంచాయతీ పాలన సంక్షోభ స్థాయికి చేరింది.

తెలంగాణ పాలన మార్పులు తెస్తామని మీ మాటలను నమ్మి గ్రామీణ జనం కాంగ్రెస్ ఓటు వేయడంతో ముఖ్యమంత్రిగా మీరు అధికార పగ్గాలు చేపట్టారు. మీరు గద్దెనెక్కినప్పటికీ నుంచి పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులివ్వడం లేదు, దాంతో పంచాయతీ సిబ్బందికి వేతనాలు అందడం లేదు. ప్రత్యేకించి పారిశుధ్య కార్మికులైన మల్టీపర్‌పస్ వర్కర్లకు గత నాలుగు నెలలుగా జీతాలు లేవు. గత్యంతరం లేక వారు కుటుంబ జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నారన్నారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థగా మారింది. పారిశుధ్య కార్మికులకు వేతనాలివ్వకపోవడంతో గ్రామాల్లో పేరుకు పోయిన చెత్తను ఎత్తేసి దిక్కులేదు. స్వచ్ఛత, పరిశుభ్రత ఆనవాళ్లేలేవు. ?ఇప్పుడు పల్లెలన్నీ మురికికూపాలే. ఈ పాపం ముమ్మాటికీ మీదే సిఎం అంటూ లేఖలో పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వకుండా బడా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడం ఎంత వరకు సమంజసం అన్నారు.

సర్పంచులు పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ఈ యేడాది ఫిబ్రవరి నెల నుంచి స్పెషలాఫీసర్ల పాలన మొదలైంది. అయితే నిధుల కొరత వల్ల అధికారులు గ్రామాలను పట్టించుకోవడం లేదు. దాంతో పంచాయతీల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. డబ్బులు లేకపోవడం వల్ల వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా చేసే కరెంటు మోటార్ల మరమ్మతులు, నల్లాల వంటి పనుల ముందుకు సాగడం లేదు అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజా వాణిలో పంచాయతీల నుంచి వీధి దీపాల ఏర్పాటు, నల్లాలు, మోటార్ల మరమత్తు, పైప్‌లైన్ల లీకేజీలపై ఫిర్యాదులు వస్తున్నాయని, నిధులు లేక వాటిని చేయించలేక పోతున్నామని కార్యదర్శులు చెబుతున్నారన్నారు.

గ్రామాల అభివృద్ధి పట్ల మీ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే, నిధుల లేమితో సరైన నిర్వహన లేక కూనరిల్లుతున్న పంచాయతీల దుస్థితిని మీతో పాటు మీ మంత్రులు స్వయంగా పరిశీలించాలన్నారు. తమది ప్రజాపాలన అని గొప్పగా చెప్పుకునే మీరు తక్షణమే మీ ఏలుబడిలో గ్రామపాలన ఎలా దాపురించిందో తెలుసుకునేందుకు పల్లెబాట పట్టాలన్నారు. తక్షణమే మల్టీపర్‌పస్ వర్కర్లతో పాటు ఇతర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లకు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, పిటిసి సభ్యులకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అభివృద్ధి కోసం పలు నిర్మాణ పనులు చేపట్టిన మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన బకాయిలను వెం టనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు ఇవ్వా ల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం పెండింగ్ నిధులను తక్ష ణమే ఇవ్వాలన్నారు. గ్రామాలకు తక్షణమే నిధులను విడుదల చేసి పారిశుధ్య కార్మికులకు వారం రోజుల్లోగా వేతనాలు చెల్లించకపోతే, పల్లెల బాగుకోసం, మల్టీపర్‌పస్ వర్కర్ల కోసం ప్రత్యక్ష ఆందోళనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# ఐఎఎస్‌లను ప్రశ్నించిన జస్టిస్ పిసి ఘోష్

## అఫిడవిట్ల రూపంలో వాంగ్మూలాల నమోదుకు ఆదేశం

## రామకృష్ణారావుకు ఆగస్టు 5 వరకు అఫిడవిట్ల దాఖలుకు గడువు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజిల నిర్మాణంలో లోపాలు, అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమీషన్ ముందు సోమవారం ఐఎఎస్ అధికారులు,రిటైర్డు ఐఎఎస్ అధికారులు హాజరైనారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ విచారణకు పూర్తిగా సహకరిస్తామని అధికారులు తెలిపారు. నీటిపారుదల ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన రజత్‌కుమార్, వికాస్‌రాజ్‌లు ఘోష్ ముందు హాజరైనారు.అదే విధంగా తెలంగాణచీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేష్‌కుమార్ సాయంత్రం మూడున్నరకు విచారణ కమిటి మందుకు వచ్చారు. ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారావు కూడా హాజరైనారు. మధ్యాహ్నం పన్నెండున్నరకు స్మితాసబర్వాల్ విచారణకు వచ్చారు నీటిపారుదల ప్రధాన కార్యదర్శిరాహుల్ బొజ్జ కూడా హాజరైనారు. ఎస్‌కెజోషి మాత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైనారు. చంద్రఘోష్ నిర్మాణ లోపాలపై ప్రశ్నలను సంధించినట్లు తెలిసింది. వాటికి వారు సుదీర్ఘ వివరణ ఇవ్వగా అదే విషయంను అఫిడవిట్ల రూపంలో ఇవ్వడానికి వారం రోజుల గడువు విధించారు.ఐతే ఆర్థిక కార్యదర్శిరామకృష్ణారావు అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని తనకు అసెంబ్లీ సమావేశాల అనంతరం అఫిడవిట్ దాఖలుచేయడానికి అవకాశం కల్పించాలని కోరగా ఆగస్టు ఐదు వరకు ఆయనకు గడువు ఇచ్చినట్లు తెలిసింది.



# చెక్కుల పంపిణీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహీ

## ప్రోటోకాల్ అతిక్రమించారంటూ ఎమ్మెల్యే సబిత నేలపై బైఠాయింపు

## ఇరువర్గాల నినాదాలతో ఉద్రిక్తత

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 15, ప్రభాతవార్త:** బోనాల నిర్వహణకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పంచాయతీ రెండు పార్టీల మధ్య బాహాబాహీకి కారణమైంది. ప్రజా ప్రతినిధులను అవమానపరిచే విధంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడాని నిరసిస్తూ మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి వేదిక ఎదురుగా ఉన్న నేలపై బైఠాయించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలకు బోనాల పండుగకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్కేపురం డివిజన్ ఖిల్లామైసమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణు గోపాల్, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అయితే వేదికపైకి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వా నించడంతో రగడ మొద లైంది. ప్రొటోకాల్ పాటించకుండా ప్రజలతో ఎన్నికైన ఎమ్మెల్యేను అగౌరవపరుస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను వేదికపైకి ఎలా ఆహ్వానిస్తారంటూ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నిరసన వ్యక్తం చేస్తూ నేలపై



వేదిక ఎదురుగా నేలపై బైఠాయించిన మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి

బైఠాయించడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం చెలరేగింది. ఇరు పార్టీ నాయకులు స్టేజి వద్దకు వచ్చేసరికి ఘర్షణ వాతావరణం తలెత్తింది. దీంతో ఇరు పార్టీ నాయకులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు ఆమె అనుచరులు ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభా వేదిక వద్దే విరుపార్టీల నాయకులు ఒకరిని ఒకరు దూషించుకుంటూ నెట్టేసుకున్నారు. దీంతో వేదిక వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఓవైపు స్థానిక ఎమ్మెల్యే మరోవైపు అధికార పార్టీ నేతలు కావడంతో ఇరువర్గాలు ఎవరు తగ్గకుండా ఒకరిపై ఒకరు దూషణలు చేసుకున్నారు. వారి పార్టీ వారి నాయకుల పేర్లు చెబుతూ నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తి పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను గౌరవించే సంప్రదాయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని సూచించారు. నాపై 60వేల ఓట్లతో ఓడిపోయిన అభ్యర్థి చిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని వేదిక మీదికి పిలిపించడం ఎక్కడి సంప్రదాయమని ప్రశ్నించారు. బోనాల ఉత్సవాలకు నిధులు ఇవ్వాలని శ్రీకారం చుట్టిందే కెసిఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పాలన లో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యానని విమర్శించారు.

# కృష్ణా జలాల వివాదాల పరిష్కారం కేసు ఆగస్టు 28, 29కు వాయిదా

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** కృషా జలాల వివాదాల పరిష్కారం కేసును ఆగస్టు 28,29కి కెడబ్ల్యుడిటి-2 వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ కౌంటర్ దాఖలు చేయడానికి ఇటీవల జరిగిన ఎన్నికలు దాని తదనంతరం రాష్ట్రప్రభుత్వంలో వచ్చిన మార్పులు అవకాశం కల్పించలేదని మరో నాలుగువారాలు వాయిదా వేయాలని కోరింది. జస్టిస్ బ్రిజేష్‌కుమార్, మెంబర్లు జస్టిస్‌లు రామ్‌మోహన్‌రెడ్డి,తాళపత్ర మాత్రం రెండు వారాలు గడువను ఇచ్చింది. మరోవైపు తెలంగాణ మాత్రం ఆంధ్రప్రదేశ్ తమ కేస్‌ఆఫ్ స్టడికి వివరణ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ ఉద్దేశ్యపూర్వకంగా ఉదాసీనత వ్యవహరిస్తుందని ఆరోపించింది. సుప్రీంకోర్టులో తెలంగాణకు వ్యతిరేకంగా కృష్ణానది జలాల కేసులకు హాజరవుతూ ఇక్కడకు రాకపోవడం తీవ్ర అభ్యంతరం తెలిపింది.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) విభాగము

ఫారం-VII
(డిక్లరేషన్/రూఢీ ప్రకటన)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం.25(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. జె1/2254/2023 తేది: 09.07.2024
ప్రత్యేక ఉప-కలెక్టర్ గారి ఫైల్ నం. బి/42/2023 తేది: 24.06.2024
గెజిట్ నెంబరు. 98/2024 తేది: 09.07.2024

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన సిద్దిపేటజిల్లా, నంగనూర్ మండలములోని నంగనూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.2.16 గుంటల ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD6-LM4 కాలువ నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 19(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా, నంగనూర్ మండలములోని నంగనూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.2.16 గుం.లు గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామము : నంగనూర్ మండలం : నంగనూర్ జిల్లా : సిద్దిపేట

| వరుస సంఖ్య | సర్వే నం. | పట్టా/ ప్రభుత్వ | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు మరియు తండ్రి/ భర్త పేరు | భూమి అనుభవదారు మరియు తండ్రి/భర్త పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (రకము,సంఖ్య) బావులు/బోర్లు/వృక్షములు, ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1280/ఉ/1 | రాపుని పట్టా | 0.18½ | మూల మల్లారెడ్డి తండ్రి: వెంకటరెడ్డి | మూల మల్లారెడ్డి తండ్రి: వెంకటరెడ్డి | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | 5-వేప |
| 2 | 1280 | ప్రభుత్వ భూమి | 0.08½ | ప్రభుత్వ భూమి | కొంకటి ఎల్లయ్య తండ్రి: మల్లయ్య (కబ్జాదారు) | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | 2-వేప |
| 3 | 1280 | ప్రభుత్వ భూమి | 0.06½ | ప్రభుత్వ భూమి | కొంకటి వెంకటయ్య తండ్రి: పోచయ్య (కబ్జాదారు) | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | 5-వేప 5-[illegible] |
| 4 | 1280 | [illegible] | 0.06 | [illegible] | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 5 | 1280 | [illegible] | 0.06 | [illegible] | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 6 | 1280 | ప్రభుత్వ భూమి | 0.07 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 7 | 1280 | [illegible] | 0.08 | [illegible] | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 8 | 1280 | ప్రభుత్వ భూమి | 0.10 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 9 | 1280 | ప్రభుత్వ భూమి | 0.08 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 10 | 1280 | ప్రభుత్వ భూమి | 0.06 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 11 | 1280 | ప్రభుత్వ భూమి | 0.03 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| 12 | 1280 | ప్రభుత్వ భూమి | 0.03 | ప్రభుత్వ భూమి | [illegible] | 1278 | 1287 | 1281 | వివి రాంపూర్ | [illegible] |
| | మొత్తం | | 2.16 | | | | | | | |

[illegible]

సం/- తహశీల్దార్, నంగనూర్ మండలం | సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట | సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట | సం/- జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR Ro.NO: 122/LA/PP/Advt/Pub/2024-25



आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్
(भारत सरकार का उपक्रम)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
आज़ादी का अमृत महोत्सव

రిఫరెన్స్ : ప్రకటన నం.24-25/06 | టెండర్ ప్రకటన | తేది: 11.07.2024

IREL, OSCOM ఈ క్రింద ఐటమ్‌లు/పని వివరణలకు ప్రతిపాదన కొరకు కోరుతూ ఆహ్వానిస్తోంది.

| బిడ్ నం. | పని / ఐటమ్ వివరణ |
|---|---|
| GEM/2024/B/5098099 | 5TPH ఇన్‌డ్యూస్డ్ రోల్ మేగ్నెటిక్ సెపరేటర్ (IRMS) యొక్క 03 నం.ల సరఫరా |
| 2024_IREL_200245_1 | ఒడిస్సా బ్రహ్మగిరి వద్ద ఇసుక ఖనిజం గని యొక్క అభివృద్ధి మరియు ఆపరేషన్స్‌కు రేట్ కాంట్రాక్ట్ బిడ్ |
| 2024_IREL_200913_1 | ఛత్రపురంలోని RCC థోరియం అక్సలేట్ బ్రించన్ స్ట్రక్చరల్ కవర్ షెడ్‌తో దాని యొక్క రెండు బ్యాటరీల నిర్మాణం |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను http://irel.co.in, http://gem.gov.in లేదా https://eprocure.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై టెండర్లకు సంబంధించిన ఏ సవరణ/పొడిగింపు ఏదైనా పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ఉంచబడును.

CBC 48146/12/0007/2425 సం/- GM & HEAD, MMD, OSCOM



F.No.2/15/2024-BM-II/ICP
భారత ప్రభుత్వం
గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
(BM-II డివిజన్)
ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (LPAI)లో ఛైర్‌పర్సన్ యొక్క నియామకం

భారత ప్రభుత్వం గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సరిహద్దు నిర్వహణ విభాగం, ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం, 2010 (2010 యొక్క 31) అధీనంలోని ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (LPAI) ఛైర్‌పర్సన్ ఉద్యోగ భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరుతోంది.

2. వివరాలు మరియు ఇతర నియమ నిబంధనలు గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ http://mha.gov.in మరియు http://lpai.gov.in వద్ద అందుబాటులో ఉన్నవి.

3. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 27వ ఆగస్టు, 2024 (ఆ తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిగణింపబడవు).

4. దరఖాస్తులు పంపడానికి చిరునామా:
శ్రీ అజయ్ కుమార్ సాహ్, అండర్ సెక్రటరీ (ICP/LPAI) బోర్డర్ మేనేజిమెంట్ డిపార్ట్‌మెంట్, గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రూమ్ నం.20, 2వ అంతస్తు, మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియం, ఇండియా గేట్ సర్కిల్, న్యూఢిల్లీ-110001.
ఇ-మెయిల్: aksah.sah@gov.in

CBC 19142/11/0001/2425



భారత ప్రభుత్వం
కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ
టెలికమ్యూనికేషన్స్ విభాగం
టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ పూర్తి-కాలం సభ్యుని రెండు ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

భారత ప్రభుత్వ, కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ విభాగం భారతీయ జాతీయుల నుండి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) లో పూర్తి-కాలం సభ్యునిగా రెండు ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతోంది.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం, 1997 అధీనంలో స్థాపించబడిన TRAI, ఒక చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. అది టెలికాం సెక్టార్ సక్రమ పురోగతికి వృద్ధి పొందే విధంగా టెలికాం సెక్టార్ యొక్క సర్వీస్ ప్రొవైడర్లు మరియు వినియోగదారుల ఆసక్తులను కాపాడటం మరియు అప్పీళ్లు పరిష్కరించుట, వివాదాలపట్ల న్యాయబద్ధంగా వ్యవహరించడం, టెలికమ్యూనికేషన్ సర్వీస్‌ల క్రమబద్ధీకరణకు తప్పనిసరిగా నిర్వర్తిస్తుంది.

సవివరమైన అర్హతా నిబంధనలు మరియు నియామకానికి ఇతర నియమాలు మరియు నిబంధనలు వెబ్‌సైట్లు www.dot.gov.in లేదా http://www.trai.gov.in లేదా http://www.dopt.gov.in పై చూడవచ్చును.

CBC 06201/11/0003/2425

వార్త

ఒకదేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది. వారిది బీదజాతి.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# తిరుమల ఆన్‌లైన్ కష్టాలు తీరేదెన్నడు?

**దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందు లా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం,వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనం టికెట్టుతోపాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలను లాక్‌డౌన్ వలన ఏ ఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహణాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు.**

డి.జయరామ్

కలియుగ వైకుంఠంగా పిలువబడుతున్న తిరుమలలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని భక్తులు భావిస్తారు.కానీ గత నాలుగు సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయాలు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేశాయి. కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరిస్తుందని భక్తులు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు. పరకామణి అంటే స్వామి వారికి భక్తులు ఎంతో భక్తిపూర్వకంగా సమర్పించిన కానుకలను లెక్కించేస్థలం. స్వామి వారి హుండీలో కానుకలను లెక్కించి ఆ వివరాలను శ్రీనివాసునికి నివేదించడం అనాదిగా వస్తున్న ఆచారం. గతంలో పరకామణి స్వామివారి ఆలయం లోపలనే ఉండేది. గత ఫిబ్రవరి నుండి లెక్కింపుని ఆలయం వెలుపల పరకామణి భవనంలో లెక్కిస్తున్నారు. బయట లెక్కించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చెప్తున్న ప్రధాన కారణం లోపల స్థలాభావం అని. ఇది సహేతుకమైనదే కావచ్చు. కానీ ఎన్నో యేళ్ల నుండి పరకామణి స్వామివారి సన్నిధిలోనే ఉండేది. దీనిపై పండితుల సలహా తీసుకొని మొదట ఉన్న ప్రదేశంలో ఉంచాలని చాలా మంది భక్తుల మనోగతం. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నెల మొత్తానికి సుమారు డెబ్భై రోజుల ముందు ఒకే రోజు ఒకేసారి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు కనీసం ఇరవైవేలు చెప్పున తీసుకున్నా నెల రోజులకు ఆరు లక్షల టిక్కెట్లు ఒకేసారి విడుదల చేయడం వలన సర్వరుపై భారం పడి హైస్పీడ్ అంతర్జాలం గల వారికి మాత్రమే ఈ టిక్కెట్లు దొరుకుతున్నాయి. టికెట్స్ బుక్ చేసే సమయంలో ఏ సైటులో లేని విధంగా ఐదు నుండి ఆరు నిమిషాల కౌంట్‌డౌన్ తరువాత టిటిడే సైట్ ప్రత్యక్షం అవుతుంది. తీరా టికెట్స్ పొందడానికి ప్రయత్నించేటప్పుడు అందుబాటులో ఉన్న టికెట్స్ ఆకుపచ్చ రంగులో కనిపిస్తున్నాయి. టికెట్స్ బుక్ చేద్దామంటే 'మీరు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్న స్లాట్స్ వేరేవారు ప్రయత్నిస్తున్నారు' అని సందేశం చూపెడుతుంది. మళ్లీ మొదటికే రావాలి. ఇవన్నీ దాటినా కూడా ఒక్కోసారి పేమెంట్ ఫెయిల్ అవుతుంది. చివరకు టికెట్స్ దొరకడం చాలా కష్టంగా మారింది. దీనికి కారణం నెల మొత్తానికి ఒకేసారి టికెట్స్ విడుదల చేయడం. గత ఐదు సంవత్సరాల ముందర పరిస్థితులు ఇలా ఉండేవి కాదు. టికెట్లను ఏ రోజుకారోజు యాభై రోజుల ముందు ప్రతీరోజు విడుదల అయ్యేవి. అందరికీ దొరికేవి. ఒకరోజు దొరకకపోతే మరుసటి రోజు ప్రయత్నం చేసేవారు. ఆన్‌లైన్‌లో దొరకని వారుజిల్లా కేంద్రంలో తితిదే కౌంటర్లో పొందేవారు. ఇక వసతి విషయానికి వస్తే చుక్కలు చూపిస్తున్నారు. తిరుమల తిరుపతి రెండు ప్రదేశాల వసతి కూడా నెల మొత్తానికి ఒకేరోజు ఒకేసారి ఏకకాలంలో విడుదల చేస్తున్నారు. ఇక్కడ కూడా పరిస్థితి సేమ్ టు సేమ్. కనీసం తిరుమలలో వసతికి ఒక రోజు, తిరుపతిలో వసతికి ఒక రోజు విడుదల చేయాలనే కనీస అవగాహన తితిదికి లేదా? ముందస్తు వసతి కోసం అడ్వాన్స్‌ను ముందుగానే వసూలు చేస్తున్నారు. వంద రూపాయల గది కోసం ఐదు వందల అడ్వాన్సుతో మొత్తం



ఆరు వందల రూపాయలు ముందుగానే చెల్లించాలి. గతంలో గది తీసుకునే ముందు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ చెల్లించేవాళ్లం. గది ఖాళీ చేసిన తరువాత ఆ అడ్వాన్సు అక్కడే తిరిగి ఇచ్చేసేవారు. ఇప్పుడు అలాకాకుండా బ్యాంకు ఖాతాకు పంపిస్తున్నారు. ఎంత మంది పేదవారు ఆన్‌లైన్‌లో అకౌంట్ నంబర్ ఉపయోగించి వసతి బుక్ చేసుకోగలుగుతారో వారికే తెలియాలి. ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకు ఓర్చుకొని వచ్చే భక్తులు ఆ శ్రీనివాసుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుంటారు. గతంలో రెండుసార్లు దర్శన భాగ్యం చేసుకునే వీలుండేది. గత నాలుగు సంవత్సరాల నుండి ఒకసారి మాత్రమే దర్శనం ఇస్తున్నారు. గతంలోలా దీనిని పునరుద్ధరించాలి. నడకదారిలో వెళ్తున్న వారు చాలా అగచాట్లు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పులిదాడి జరిగింది. అడపాదడపా క్రూరమృగాలు కనిపిస్తూనే ఉన్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. ఇక నడకదారిలో ఆహార పదార్థాలు ముద్రిత ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించాలి. వసతి గదుల రేటులు పెంచారు. కానీ సౌకర్యాలు కల్పించడం లేదు. ముందరి భక్తులు వసతిగది ఖాళీ చేసిన తరువాత బ్లాంకెట్లు మార్చడం లేదు. బదులుగా వాడిన వాటినే పరుస్తున్నారు. గదులలో పరిశుభ్రత లేదు. అడిగితే ఎవరూ స్పందించడం లేదు. ఆన్‌లైన్ వసతి గదుల కేటాయింపునకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ కొరకు సి.ఆర్.ఓ ఆఫీసుకి వెళ్లాలి. అక్కడ నుండి దూరంలో ఉన్న కాటేజీలకు చేరాలంటే కష్టంగా ఉంటుంది. అలా కాకుండా వివిధప్రాంతాలలో స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కొండమీద కార్లు, జీపులలో ప్రయాణానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాలి. పోనీ ఉచిత బస్సుల్లో పోదామంటే కిక్కిరిసి ఉంటున్నాయి. బస్సుల సంఖ్య పెంచాలి. వెండి వాకిలి నుండి స్వామివారిని దర్శనం చేసేవరకూ తోపులాట జరుగుతుంది. కనీసం రెండు సెకనులు కూడా స్వామివారిని కళ్లారా చూడనివ్వడం లేదు.ఈడ్చేస్తున్నారు. తోపులాట జరగకుండా స్వామివారిని కనులారా దర్శించుకునే ఏర్పాటు కొత్త ప్రభుత్వం చేయాలి. భక్తులు అమృత సమానంగా భావించే స్వామివారి లడ్డూ బరువుతోపాటు నాణ్యత కూడా తగ్గింది. అన్న ప్రసాదంలో నాణ్యమైన భోజనం దొరకడం లేదు. ఈ విషయాలు ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడం అందరికీ తెలుసు. ఇక కొండ మీద ప్లాస్టిక్ నిషేధం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ నిషేధించారు. ఇది మంచి నిర్ణయం. కానీ పేరు ఊరూ లేని 750 మిల్లీ లీటర్ల గాజు బాటిల్ ధర 70రూపాయలు. దీనిని ఎంత మంది కొనుక్కోగలరు? తిరుమల హోటళ్లలో రేట్లు చూస్తే ఒక దోస డెబ్భై రూపాయలు.టీ ఇరవై రూపాయలు. భోజనం మూడు వందల రూపాయలు. ఈ ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలి. ఇంతకు ముందులా ప్రతీ జిల్లా కేంద్రాలలో తితిదే కౌంటర్స్ ప్రారంభించాలి.అక్కడ ప్రతీరోజూ దర్శనం,వసతి బుక్ చేసుకునే సౌకర్యం కల్పించాలి. దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందులా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం,వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనంటికెట్టుతోపాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలనులాక్‌డౌన్ వలన ఏఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు.కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహణాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు. ●

# హిమాలయదేశంలో తప్పని 'అనిశ్చితి'!

హిమాలయ దేశంలో మరోసారి రాజకీయ అనిశ్చితి పెరిగిపోయింది. ఈవారాంతంలోనే జరిగిన విశ్వాసపరీక్షలో ప్రస్తుతప్రధాని పుష్పకమాల్ దహల్ ప్రచండ ఓటమి పాలయ్యారు.అధికార కూటమి గట్టెక్కుతుందని భావిస్తే ఘోరంగా ఆయనకు అనుకూలంగా ఓట్లు వచ్చాయి. 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను దించేసి 2008లో కెపిశర్మ ఓలి ప్రభుత్వం ఏర్పాటు అయింది.అప్పటినుంచి 14సార్లు ప్రభుత్వాలు మారాయి. 275 మంది సభ్యులున్న పార్లమెంటులో విశ్వాసపరీక్షలో నెగ్గాలంటే 138 ఓట్లు కనీసం రావాలి. అయితే కేవలం 63 ఓట్లు మాత్రమే ప్రచండకు లభించడంతో ఆయన తన ఓటమిని అంగీకరించక తప్పలేదు. ఆయనకు వ్యతిరేకంగా 194 ఓట్లు పోల్ అయ్యాయని ఎంతమేర వ్యతిరేకత ఆయనపై పెరిగిందో ఇట్టే అర్థంఅవుతుంది. దీనికి తోడు చైనాతో అంటకాగడం నేపాల్ స్వయంప్రతిపత్తిని అగ్రరాజ్యాలకు తాకట్టుపెడుతున్నారన్న ఆరోపణలు ఆయనపై పెరిగిపోయాయి. పర్యాటక వనరులే ప్రధాన ఆదాయంగా ఉన్ననేపాల్‌లో గత ఏడాదినుంచి రాజకీయ అనిశ్చితి, అస్థిరత పెరిగిపోయింది. ఫలితంగా ప్రభుత్వాలు మారుతున్నాయి. సంకీర్ణ కూటమిగా ఏర్పడిన పుష్ప కమాల్ ప్రభుత్వానికి కెపిశర్మ ఓలి ఆధ్వర్యంలోని కమ్యూనిస్టు యూనిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీ గతవారంలోనే మద్దతును ఉపసంహరించింది. అధికార మార్పిడికి అంగీకరించకపోవడంవల్లనే యుఎంఎల్ తన మద్దతును ఉపసంహరించిందని అంచనా. గతంలో రెండుసార్లు ప్రధానిగా కొనసాగిన ఓలి ఈసారి నేపాల్ కాంగ్రెస్‌తో అధికార మార్పిడి ఒప్పందం చేసుకున్నారు. మాజీ మావోయిస్టు రెబెల్‌గా పేరున్న పుష్పకమాల్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాజకీయ అనిశ్చితినే ఎదుర్కొంటున్నారు.స్థూల ఆర్థికవ్యవస్థ పతనం దిశగా అడుగులు వేసింది. చైనాతో ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు కేబినెట్‌తో నిమిత్తం లేకుండా ప్రచండ అన్నీ తానేఅయి ఆమోదించారన్న అపవాదులు ఆయన్ను చుట్టుముట్టాయి. దీనికితోడు ఉపాధి వనరులు కరవై నిరుద్యోగ యువత ఇతర దేశాలకు ఉపాధికోసం తరలిపోతున్నారు. అలాగే దేశంలో మతపరమైన వివాదాలు కూడాపెరిగాయి. పర్యాటకరంగపరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన నేపాల్‌కు గణనీయంగా విదేశీ పర్యాటకులు వస్తుంటారు. ప్రత్యేకించి హిమాలయ పర్వ తారోహణకు ఎక్కువమంది ఎంతో ఆసక్తితో వస్తుంటారు. దేశంలోని రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వ అస్థిరత కారణంగా పర్యాటకుల రాకకూడా గణనీయంగా తగ్గడంతో జాతీయాదాయం తగ్గుతున్న సంకేతాలు వెలువడ్డాయి. వీటన్నింటి నేపథ్యంలో అధికార మార్పిడి ఒప్పందాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలతో ప్రధాని పుష్పకమాల్‌పై అవి శ్వాస తీర్మానానికి బలమైన పునాదులు పడ్డాయి. అనుకున్నదే తడవుగా అమలుకావడంతో ప్రచండ తన ఓటమిని అంగీకరించకతప్పలేదు. వాస్తవానికి 2022 డిసెంబరులో ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టినప్పటి నుంచి దహల్ తన సంకీర్ణ భాగస్వాములను మూడుసార్లు మార్చారు. ఐదుసార్లు అవిశ్వాసం ఎదుర్కొన్నారు. చివరకూ ఈ వారంలో జరిగిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా తనపై అవిశ్వాసం ప్రవేశపెట్టారని 2027లో జరిగే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ తనకే పట్టం కడతారని ప్రచండ ధీమావ్యక్తంచేసినా ప్రస్తుతం అధికార మార్పిడిలో ఇపుడు కెపిశర్మ ఓలి, నేపాలి కాంగ్రెస్ అధినేత షేర్‌బహాదూర్ దేవ్‌బా కూటములే అధికారం చేపట్టనున్నాయి. ఓలి పార్టీకి 78 మంది, ఎన్సీకి 89 మందిసభ్యుల బలంఉంది. దీనితో అధికార మార్పిడికి ముందే తమమద్దతును కూడగట్టుకున్న ఓలి ప్రధాని పదవి చేపడుతున్నట్లు ప్రకటించేసుకున్నారు. దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ 48గంటల్లోపు తమ బలం నిరూపించుకోవాలని కొత్తకూటమికి గడువు విధించారు. దీనితో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ముందు18 నెలలపాటు కెపిశర్మ ఓలి, తర్వాత పార్లమెంటు గడువు ముగిసేంతవరకూ షేర్‌బహాదూర్‌లు ప్రధానులుగా కొనసాగాలన్న ఒప్పందం తెరపైకి తెచ్చారు. అందువల్లనే ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం అవుతోంది. నేపాల్‌లో తరచూ ఎదురవుతున్న ఈ అవిశ్వాసాలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపిస్తున్నాయనడంలో సందేహంలేదు. ఒకవైపు యుఎంఎల్ అధినేత ఓలి,ఎన్సీ అధినేత దేవ్‌బాలు కేవలంగ్రాంట్లు మాత్రమే అంగీకరించాలని, రుణాలు ఎట్టిపరిస్థితుల్లోను చైనా నుంచి తీసుకోకూడదని దీనివల్ల దేశ భూభాగంలోనికి చొరబడి విస్తృతంగా చైనా విస్తరణవాదం అమలుచేస్తుం దని హెచ్చరికలు చేస్తూనేవచ్చాయి. అయినా కూడాప్రచండ తన దారిలో తను ఏకపక్షంగా పోవడంతో ఆయనకు ఓటమి అనివార్యమైంది. ఒకపక్క చైనా ఫోకస్, మరోపక్క మతపరమైన వివాదాలు, గోవధలు పెరగడం ఇంకా అనుకోని ప్రకృతి వైపరీత్యాలు కూడా వరుసగా ఎదుర్కొన్న నేపాల్ ప్రస్తుత అధికార కూటమికి తమకు ప్రతికూలత ఎదురవుతున్నదని గుర్తించినా అధిగమించడంలో ప్రచండ విఫలం అయ్యారు. దీనికితోడు పొరుగుననే ఉన్న చైనా, భారత్‌లతోపాటు అమెరికానుంచి కూడా భౌగోళికంగా సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటన్నింటినీ సర్దుబాటు చేసుకుంటూ ప్రస్తుతం అధికారపగ్గాలు చేపట్టే యుఎంఎల్,ఎన్సీ కూటమి నేపాల్‌ను ప్రగతిపథంలోకి తీసుకెళ్లగలదా లేక మళ్లీ అస్థిరత తప్పదా అన్న సందేహాలు నేపాల్ పౌరుల్లో గూడుకట్టుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

పొగిడేవారు లేనప్పుడు కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# నాణ్యతలేని నిర్మాణాలతో నవ భారతం సాధ్యమా?

ఐ.ప్రసాదరావు

ఇటీవల బీహార్‌లో పేకమేడల్లా వివిధ వంతెనలు, బ్రిడ్జిలు కూలిపోతున్నాయి. మరోవైపు ఢిల్లీ, జబల్‌పూర్, రాజ్‌కోట్ విమానాశ్రయాల్లో వాలు నిర్మాణాలు పడిపోవడం వంటి సంఘటనలు దేశప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. 'నాణ్యత'పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పూర్వకాలంలో ఏ రకమైన సౌకర్యాలు, టెక్నాలజీ అందుబాటులో లేని కాలంలో నిర్మించిన అనేక వంతెనలు బ్రిడ్జిలు ఆనకట్టలు దేవాలయాలు పలు నిర్మాణాలు నేటికీ వందల సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. మరి నేడు అన్ని రకాల సౌకర్యాలున్నా నిర్మాణాలు పూర్తి అయిన కొన్ని రోజుల్లోనే కూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దీనికి ప్రధానకారణం నాణ్యత లేకపోవడం, ప్రతీ విషయంలోనూ అవినీతినాట్యం చేస్తున్నాయి.రాజకీయ ప్రమేయం పెరగడం, అవినీతి అధికారులు బంధుప్రీతి తప్పు చేసిన వారిపై చర్యలు లేకపోవడం, మైనింగ్ వంటివి కారణాలుగా చెప్పుకోవచ్చు. పుట్టిన రోజున మొక్కలు నాటండి, త్వరలో మూడొవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్' మారుతుంది వంటి ప్రజాకర్షక మాటలతో పాలకులు కాలం గడుపుతున్నారు. కానీ అసలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో నిర్మించిన కట్టడాలు కూలిపోవడంపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియడం లేదు. రెండు సంవత్సరాల క్రితం గుజరాత్‌లో 'మోర్బీ' బ్రిడ్జి కూలిపోయిన సందర్భంగా 141 మంది మరణించారు. అప్పుడు హడావుడి చేసిన ప్రభుత్వం, అధికారులు ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై తీసుకున్న చర్యలుఏవి?అంతా మిథ్యలా కనపడుతుంది.అలాగే బీహార్‌లో రోహ్‌తాస్ జిల్లాలో ఇనుప బ్రిడ్జిని కోసం, ఇనుమును దోచేసిన దుండగులను పట్టుకున్నారా వారిపై చర్యలు ఏవి? ఇటువంటివి అన్ని వ్యవస్థల విఫలమే కదా. ఇకనైనా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం గత దశాబ్దకాలంలో దేశవ్యాప్తంగా 250 బ్రిడ్జిలు, గత నలభై యేళ్లలో సుమారు 2000 బ్రిడ్జిలు కూలిపోయాయి అని తెలిపింది. చిన్న చితక వంతెనలు, బ్రిడ్జిలు, ఫుట్‌పాత్ బ్రిడ్జిలు వంటివి కలపకుండా పై దుర్ఘటనలు జరిగాయి. ఇంకా విచిత్రమేమిటంటే 'బక్రా' నదిపై నిర్మించిన బ్రిడ్జి ఓపెనింగ్‌కు ముందేకూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. నాణ్యత, పర్యవేక్షణ, పర్యావరణం వంటివిపై ఆందోళన కలిగిస్తోంది. ఏదైనా బ్రిడ్జి నిర్మాణం జరిగేటప్పుడు అనేక దశల్లో అనేక మంది అధికారులు, నిపుణులు పర్యావేక్షణ ఉంటుంది. మరి ఇంత పర్యవేక్షణ జరిగినా, కూలిపోవడం ఏమిటి? ఇదే మిలియన్ డాలర్ల ప్రశ్న. అవినీతా.. రాజకీయ జోక్యమా, పర్యావరణ సమస్యలా, పర్యవేక్షణ లోపమా? ప్రభుత్వాలు ప్రజలకు వాస్తవాలు తెలపాలి కదా! కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు ఆధారంగా చర్యలు తీసుకోవాలి. బీహార్‌లోని కగారియామ వద్ద 1717 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణదశలోనే కూలిపోవడంఎంత దారుణం? ఎంత మందిపై ఇప్పటివరకూ చర్యలు తీసుకున్నారు. ఇక దేశంలో వివిధ రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో వివిధ రకాల రోడ్లు వేస్తున్నారు. గడువు లోపే వేసిన రోడ్డు నుంచి రాళ్లు, కంకర బయటకు వస్తుంది.పగుళ్లు ఏర్పడుతుంటాయి. వీటిపై చర్యలు ఏవి? ఒక్క ముంబయిలోనే ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయలు రోడ్లుపై ఏర్పడుతున్న గుంతలు పూడ్చడానికి ఖర్చు చేస్తున్నారు. ఇక ఇటీవలే దేశ ప్రధాన మంత్రిచే ప్రారంభించిన 'అటల్ సేతు' కూడా భారీ పగుళ్లు వస్తున్నాయి అని పలువురుఅంటున్నారు.ఇటువంటి నాణ్యత లేని నిర్మాణాలతో నవభారతం సాధ్యమా?ఇకనైనాపాలకులు ఆలోచించాలి. పారదర్శకతకు పెద్దపీట వేయాలి. అవినీతిపై కొరడా ఝుళిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి యేటా శాసనసభ్యులకు యమ్.పి.లకు అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తారు. ఆ నిధులతో చేపట్టిన పనులను పర్యవేక్షించాలి. లోపాలుంటే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నాణ్యతపై దృష్టి పెట్టాలి. ఆడిటింగ్ పకడ్బందీగా చేయాలి.అక్రమ మైనింగ్ మాఫియాపై కఠినచర్యలుతీసుకోవాలి.పర్యావరణ చట్టాలనుసక్రమంగా అమలు చేయాలి. ప్రభుత్వాధినేతలు, అధికారులు పారదర్శకంగా పనిచేయాలి. నిర్మాణాలు చేపడుతున్న సమయంలో నేడుఅందుబాటులో ఉన్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో పటిష్టంగానిర్మించాలి. ●

# ప్రజావాక్కు



## ఆకాశాన్ని అంటిన టమోట ధర

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈమధ్యకాలంలో ఉల్లిని తలదెన్నేరీతిలో టమోటాధరలు ఒక్కసారిగాఆకాశాన్ని అంటాయి. దాంతోసామాన్య,మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బెంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనివినీ ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న మొన్నటివరకు కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. ఇప్పుడు అంటే ప్రస్తుతం పరిస్థితుల్లో కూడా టమోటా ధర 80రూపాయల నుంచి 100 మధ్యలో ఉంది అనేమాట అక్షరసత్యం.కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమో టను వాడటం సైతం మానివేస్తున్నారు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమవిద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొన్ని చోట్లఅద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా భావిభారత పౌరులను తీర్చిదిద్దే సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గత అయిదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి.చెరువులు ఆక్రమణలకుగురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటి వనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదల పట్ల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతుంటే దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తాననిచెప్పింది.దీంతో తరువాత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేసిన వివిధ పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జిపిఎస్ జీవోను విడుదల చేయకుండా నిలిపివేసింది. కానీ ఇప్పుడు పాతతేదీతో ప్రస్తుత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడం దుర్మార్గమైన చర్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 2023 అక్టోబరు నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయడం ఉపాధ్యాయులను మోసం చేయడమే.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## అతి వద్దు

ఇటీవల కాలంలో సోషల్ మీడియా మానవ జీవితంలో ఎంతో ప్రభావాన్నిచూపిస్తుంది.అది రెండువిధాలుగాఉంటుంది. మంచి విషయాలువిజ్ఞానం వినోదంకోసం ఒక విధానం. సొల్లు కబుర్లు పనికిరాని మాటలుచేతలు గాసిప్స్ అశ్లీల ఫొటోలు వీడియోలు వగైరా.మొన్న చిన్నారిపై యూటబర్ చేసిన అసభ్య కామెంట్స్ ఎంతగానో అందరినీ బాధించాయి. ఇలా యూట్యూబ్‌లో కామెంట్స్‌కి హద్దులు లేకుండా పోతుంది. ఎవరు ఏమనుకున్నా నాకేం అని కొందరు హద్దులు దాటి వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో కామెంట్స్ చేస్తున్నారు పేరున్న వారిపై ఇష్టానుసారంగాఇలాకామెంట్స్ ట్రోల్స్‌చేయడంవల్ల ఉపయోగం ఏమిటి? ఇలాంటి వారిపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయకపోవడం వల్లఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు.ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు అడ్డంకులేమిటి?



డాక్టర్ తిరునహరిశేషు

డాక్టర్ తిరునహరిశేషు

దేశంలో 50శాతం కంటే ఎక్కువ జనాభా గల వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగాలలో జాతీయ స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలోనూ రిజర్వేషన్లు అమలు అవుతున్నప్పటికీ చట్టసభలలో కూడా రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్ దశాబ్దాలుగా నెరవేరని కలగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాలు చట్టసభలలో రిజర్వేషన్లు పొందలేకపోయినారు. కానీ రాష్ట్రాలలోని స్థానిక సంస్థలలో ఆయా ప్రభుత్వాల వెసులుబాటుని బట్టి రిజర్వేషన్లు కల్పించబడినాయి. మహిళలకి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంటు ఆమోదం పొందిన నేపథ్యంలో చట్టసభలలో రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్‌పై కూడా దేశవ్యాప్తంగా చర్చ మళ్లీ మొదలైంది. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు తగ్గిన నేపథ్యంలో వివాదం మళ్లీ మొదలైంది. వెనుకబడిన తరగతులకి చట్టసభలలో రిజర్వేషన్లు రాకపోగా స్థానిక సంస్థలలో బిసిలకి ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడంతో వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్ల కోసమే కాదు రిజర్వేషన్లను కాపాడుకోవడానికి కూడా పోరాడాల్సిరావడం శోచనీయం. 1994 నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో 243 ఆర్టికల్ ప్రకారం బిసిలకు 34శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కానీ 2019లో తెలంగాణరాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యంగా గ్రామీణపంచాయతీ జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లను 34శాతం నుండి 22.79 శాతానికి తగ్గించి ఎన్నికలు నిర్వహించారు. అంటే బిసిలు 11శాతం రిజర్వేషన్లు కోల్పోవటం వలన ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బిసిల స్థానిక నాయకత్వంపై దెబ్బపడిందనే చెప్పాలి. ఈ 11 శాతం రిజర్వేషన్లు తగ్గింపు వలన తెలంగాణలోని 12,769 గ్రామపంచాయతీలలో 1404 గ్రామ పంచాయతీలను 538 జడ్‌పిటిసిలలో 58 జెడ్‌పిటిసిలను 5817ఎంపిటీసిలలో 640 ఎంపిటిసిలను బిసిలు కోల్పోయినారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపితే ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42 శాతానికిపెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇదిసాధ్యమా స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లు ఎందుకుతగ్గాయి అనేది ఒక సందేహమైతే బిసిరిజర్వేషన్ల అమలులో అనేకచిక్కుముడులున్నాయి. వాటిని విప్పకుండా స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను రక్షించడం కూడా సాధ్యంకాదు. 2019లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ,




ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లని 16 శాతం నుండి 27.21శాతానికి పెంచడంవలన సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. కాబట్టి బిసిల రిజర్వేషన్లు 34 శాతం నుండి 22.79 శాతానికి తగ్గించారు.అంటే రాజ్యాంగంప్రకారంగా ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచడం వలన, సుప్రీం కోర్టు తీర్పుప్రకారంగా రిజర్వేషన్ల పరిధి 50శాతానికి మించకూడదనే నిబంధన వలన భవిష్యత్తులో కూడా బిసిల రిజర్వేషన్లకు రక్షణలేదనే విషయాన్ని గమనించాలి. సుప్రీం కోర్టు సూచనల మేరకు సంస్థలలో ట్రిపుల్ టెస్ట్ ద్వారా కూడా బిసివర్గాల రిజర్వేషన్లను కాపాడటం సాధ్యం కాక పోవచ్చు. బిసిల వెనుకబాటుకి సంబంధించి ప్రత్యేక బిసి కమిషన్ ద్వారా లెక్కలు తీయాలి. ఆలెక్కల ఆధారంగా కోటాను నిర్ణయించాలి.కోటాను నిర్ణయించే సందర్భంలో ఎస్సీ,ఎస్టీల జనాభా ప్రకారంగా వాళ్లకు రిజర్వేషన్లు కేటాయిస్తూ 50 శాతం పరిధి దాటకుండా కోటా నిర్ణయించాలని ట్రిపుల్ టెస్ట్ చెబుతుంది. బీహార్‌జాతి ఆధారిత గణన తరువాత బీహార్ ప్రభుత్వం విద్యాఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, ఎంబిసిలకు ఇస్తున్న రిజర్వేషన్లను 46 శాతం నుండి 65 శాతానికి పెంచినది. కానీ రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించిపోయిందని పాట్నాహైకోర్టు రిజర్వేషన్ల పెంపుకి వ్యతిరేకంగా తీర్పునిస్తూరిజర్వేషన్ల పెంపును కొట్టివేసింది.అయితే బీహార్ ప్రభుత్వం పాట్నా హైకోర్టు తీర్పును చాలెంజ్‌చేస్తూ 60శాతం రిజర్వేషన్ల పెంపుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ల పెంపును కాపాడాలని సుప్రీం కోర్టుకి వెళ్లింది. బీహార్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే విద్యా, ఉద్యోగాలలోనైనా స్థానికసంస్థలలోనైనా రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించితే అది న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటుందనే విషయాన్ని గమనించాలి.2019 తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో ఎస్సీ,ఎస్టీలకు చెందిన జనాభా పెద్దగా లేకపోవడం వలన బిసిలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయగలిగినారు.కానీ ఎస్సీ,ఎస్టీ జనాభాఅధికంగా ఉన్న గ్రామపంచాయతీలలోనూ, మండల పంచాయతీల్లోనూ జిల్లా పరిషత్‌లోనూ బిసిలకుగతంలో కేటాయించిన 34శాతం రిజర్వేషన్లను అమలుచేయలేకపోయారు. రాజ్యాంగనిర్దేశించిన ప్రకారంగా ఎస్సీ,ఎస్టీలకు వారి జనాభాప్రకారంగా రిజర్వేషన్లు కేటాయించాలి. కాబట్టి బిసిలకుఇచ్చే రిజర్వేషన్లను కాపాడటానికి రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేసి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. లేదా తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించినట్లుగానే 500 ఎస్సీ జనాభా ఉన్న ప్రాంతాలను పంచాయతీలుగా గుర్తించి వాటిని రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకురావడం ద్వారా బిసిలకు ఇచ్చే రిజర్వేషన్‌లను కొంతమేరకు కాపాడటానికి అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హిస్సేదారి న్యాయలో భాగంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపడతామని రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేస్తామనికాంగ్రెస్ పార్టీ హామీఇచ్చింది. కాబట్టి ఈ హామీల ద్వారా రిజర్వేషన్ల విషయంలో బిసిల ప్రయోజనాలను కొంతమేరకు కాపాడటానికి అవకాశంఉంది. రాజ్యాంగపరమైన చట్టపరమైన చిక్కుముళ్లు ఉన్న నేపథ్యంలో స్థానికసంస్థలలో బిసిలకి గతంలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను ఎలా కాపాడగలుగుతారు. కాంగ్రెస్‌పార్టీ హామీ ఇచ్చిన మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇవ్వగలుగుతారో వేచిచూడాల్సిందే.10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకి సుప్రీంకోర్టు ఏవిధంగా రక్షణగా నిలబడిందో రిజర్వేషన్లు పెంచిన బీహార్ ప్రభుత్వానికి పెంచడానికి సిద్ధపడుతున్న తెలంగాణరాష్ట్రానికి కూడాసామాజికన్యాయం కోసం సుప్రీంకోర్టురక్షణగా నిలబడుతుందని ఆశిద్దాం. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మళ్లీ మరుగుతున్న 'కావేరి'




## నేడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన సిఎం స్టాలిన్!

**చెన్నై, జులై15 :** తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి ముదురుతున్నది. కావేరీ జలాల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ విషయంలో కర్ణాటక అవలంభిస్తున్న వైఖరిపై తమిళనాడు సిఎం ఎంకే స్టాలిన్ విమర్శించారు. అంతరాష్ట్ర నదీజలాల వివాదంపై సంబంధించి ఈ నెల 16న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15 నాటికి కర్ణాటకలోని నాలుగు ప్రధాన డ్యామ్‌లలో నీటి నిల్వ టీఎంసీ75.586 టిఎంసిలు ఉండగా.. తమిళనాడు మెట్టూరు రిజర్వాయర్‌లో నీటి మట్టం 13.808 టిఎంసిలు మాత్రమే ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ సారి తగిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కావేరి జలాల నియంత్రణ కమిటీ సూచనల మేరకు కర్ణాటక నీటి విడుదలకు నిరాకరించడం తమిళనాడు రైతులకు ద్రోహం చేయడమేన న్నారు. దీన్ని తమిళనాడు ఎప్పటికీ సహించదని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడుకు కావేరి నది నుంచి ప్రతిరోజూ ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశించిన విషయం తెలిసిందే.

తమిళనాడుకు రాష్ట్ర అసెంబ్లీలోని అన్ని పార్టీల శాసనసభాపక్ష నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఎం స్టాలిన్ పేర్కొన్నారు. భేటీలో వివాదంపై అనుసరించాల్సిన అంశాలపై చర్చించ నున్నారు. సమావేశం 16న ఉదయం 11 గం.లకు సచివాలయంలో జరుగుననున్నది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం 140 ఏళ్లకు పైగా కొనసాగుతున్నది.

కర్ణాటక నదిపై ఆనకట్టు నిర్మించాలని నిర్ణయించగా ..దాన్ని తమిళనాడు వ్యతిరేకించింది. ఈ వివాదం చాలా సంవత్సరాలు కొనసాగగా.. బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం చేసుకొని రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదుర్చింది. ఈ ఒప్పందం ప్రకారం .. 556 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని తమిళనాడుకు, 177 వేల మిలియన్ క్యూబిన్ అడుగుల నీరు కర్ణాటకకు మళ్లించాలని నిర్ణయించారు. కావేరి నది కర్ణాటకలోని కొడగు జిల్లాలో పుట్టి తమిళనాడు గుండా ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తుంది. నదిలో కొంత భాగం కేరళ, పుదుచ్చేరి సైతం ఉన్నది.

1972లో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1976లో నదీ జలాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల మధ్య ఒప్పందం చేసుకున్న ప్పటికీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ ఒప్పందం చేసుకున్నప్పటికీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ కాలంలో రిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటిష్ కాలంలో జరిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణ లోకి తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తమిళనాడుమాత్రం ఆ ఒప్పందమే సరైందన భావిస్తుంది.


పూరీలో సోమవారం జరిగిన 'బహుదాయాత్ర'లో జగన్నాథ రథలు తిరిగి వస్తున్న దృశ్యం

## నాలుగోసారి నేపాల్ ప్రధానిగా
# కెపి శర్మ ఓలి ప్రమాణం



**ఖాట్మండ్, జులై 15:** అస్థిరతకు మారుపేరైన హిమాలయ దేశం నేపాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 22 మంత్రులు ప్రమాణం చేశారు. కాగా, నేపాల్ ప్రధానిగా ఓలి బాధ్యతు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం. నేపాల్ ప్రధానిగా కెపి శర్మ మరోసారి నియ మితులైన విషయం తెలిసిందే. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవలె కుప్పకూలింది. ప్రజా ప్రతినిధుల సభలో విశ్వాస పరీక్షలో ప్రధాని పుష్పకుమార్ దహల్ ప్రచండ ఓడిపోయారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 సీట్లు కావాల్సి ఉండగా ప్రచండకు అనుకూలంగా 63 సీట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడటంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. దీంతో నేపాల్, యునైటెడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్, నేపాల్ కాంగ్రెస్‌లతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో కొత్త ప్రధానిగా ఓలిని అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ నియ మించారు. మరోవైపు ఓలి నేతృత్వంలోని సిపిఎన్, యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ కూటమి మధ్య కొన్ని రోజుల క్రితమే అధికారం పంచుకోవడంపై ఒప్పందం కుదుర్చు కున్న విషయం తెలిసిందే.

ఈ ఒప్పందం ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆ తర్వాత పార్లమెంట్ గడువు ముగిసే వరకు దేవ్‌బా ప్రధానిగొ కొనసా గుతారు. ఓలి గతంలో మూడు సార్లు నేపాల్ ప్రధానిగా పనిచేశారు. 2015, 2016, 2018, 2021, ఆ తర్వాత కూడా కొన్ని రోజులు ప్రధానిగా పనిచేశారు. ఇప్పుడు నాలుగోసారి అధికారం చేపట్టారు.



### కాషాయ పాలకులు తప్పు చేసినా
## వేలెత్తి చూపుతాం
### స్వామి అవిముక్తేశ్వరానంద్

**ముంబై, జులై 15:** ప్రధాని నరేంద్రమోడీతో సమావేశంపై జ్యోతిర్‌మఠ్ శంకరాచార్యస్వామి అవిముక్తేశ్వరానంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తన వద్దకు వచ్చి ప్రణామం చేశా రని అన్నారు. తమ దగ్గరికి వచ్చిన వారిని ఆశీర్వదించడం తమ బాధ్యత అని చెప్పారు. అవిముక్తేశ్వరానంద్ సోమవారం ముంబైలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మోడీ తమ శత్రువేమీ కాదని అన్నారు. తాము ఆయన మేలు కోరేవారమని చెప్పారు. మోడీ ఎలాంటి తప్పు చేసినా అప్పుడు కూడా తాము వారిని వేలెత్తి చూపుతామని స్పష్టం చేశారు.

కాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొనేం దుకు ప్రధాని మోడీ ముంబైకి వచ్చిన సంద ర్భంగా స్వామి అవిముక్తేశ్వరానంద్‌ను కలిశారు.

# డికె శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ!

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహా రంలో తనపై నమోదైన సిబిఐ కేసును కొట్టేయా లంటూ ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను అత్యు న్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డికె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2013-18మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డికె సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటి శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణ ఆధారంగా 2020 సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంత కాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సీబీఐ ఆదేశించింది. ఈ తీర్పుపై డీకే సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ఆయనకుప ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టివేసింది.

# జగన్నాధుడి ఆలయం రహస్య గదిలో పాములు?



**పూరీ, జులై 15:** పూరీ జగన్నాథ స్వామి ఆలయం రహస్య గదిలో పాములు కాపాలా ఉన్నాయంటూ జరిగిన ప్రచారంపై విశ్రాంతి జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ స్పందించారు. ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీ క్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు తెరిచిన విషయం తెలిసిందే. యావత్ దేశం ఉత్కంఠంగా ఎదురు చూస్తోన్న వేళ 46ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామి వారికి చెందినవిలువైన వస్తువుల్ని లెక్కించేం దుకు 11 మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగులగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలి పారు. ఈ 'రహస్యగది' లోపల భాండాగారానికి పాములు కాపాలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగినప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపు నకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతా మూర్తుల ఆభరణాలు, విలు వైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి పాడిమాట్లాడుతూ.. అవుటర్ ట్రెజ రీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణంలోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లువెల్లడించారు.

ఇదిలాఉండగా .. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ముగియ డంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శ నులతో కలిసి స్వామి శ్రీక్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహదా యాత్రగా పేర్కొంటారు.

# నేనసలు చనిపోయాననే అనుకొన్నా! : ట్రంప్




**వాషింగ్టన్, జులై 15:** కాల్పుల ఘటన తర్వాత మళ్లీ ఇలా అందరి ముందుకు వస్తానని అనుకోలేదని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రసంగిస్తుండగా ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చెవికి గాయమైన సంగతి తెలిసిందే. దీని గురించి తాజాగా ట్రంప్ స్పందించారు. ఆ దాడిలో తాను చనిపోయాననే అనుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అమెరికన్ వార్తా సంస్థతో మాట్లాడారు.'అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోయాననే అనుకున్నా. ఇదొక చిత్రమైన పరిస్థితి' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు మీడియా సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో ఆయన చెవికి బ్యాండేజ్ ఉన్నట్లు పేర్కొంది. రిపబ్లిక్ నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనేందుకు విమానంలో ప్రయాణిస్తూ మాజీ అధ్యక్షుడు ఈ విధంగా స్పందించారు. 'ఇలాంటి చర్య మనదేశంలో జరగడం నమ్మశక్యంగా లేదు. కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతోందని అర్థమైంది. నా కుడి చెవి పైభాగం నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది' అని ట్రంప్ దాడి వెంటనే స్పందించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటన తర్వాత అధ్యక్ష రేసు ఏకపక్షమవు తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు. తూటా తాకిన వెంటనే కిందకు వంగి..తర్వాత పిడికిలి బిగించి బలంగా పైకి లేచిన ట్రంప్ తీరు పలువురిని ఆకట్టుకొంది. 'అమెరికాకు కావాల్సింది ఇలాంటి యోధుడే' అంటూ రిపబ్లికన్లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఆయన వ్యతిరేకులు కుట్ర సిద్ధాంతా లకు తెరతీశారని ఆరోపించారు. ఇదంతా సానుభూతి కోసమా..? ఇలాంటి నమ్మలేమని ఓ నెటిజన్లు పోస్టు పెట్టారు.




# రష్యా సైన్యానికి హాజీపూర్ బూట్లు

### భారత్ పాదరక్షలకు పెరుగుతున్న డిమాండ్


**వైశాలి, జులై 15:** రష్యా-ఉక్రెయిన్ మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. అలాంటి రష్యాలో ఆ దేశ సైనికులు వేసుకునే బూట్లు భారత్‌లో తయారవుతాయన్న సంగతి అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. రష్యా సైనికులు ధరించే ఈ బూట్లు బీహార్‌లోని హాజీపూర్‌లో తయారవుతున్నాయి. అసలు అయితే హాజీపూర్ నగరం.. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రసిద్ధి. అలాంటి నగరం రష్యా సైనికులకు బూట్లను తయారుచేయడం ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. హాజీపూర్ లోని కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు సంస్థ జనరల్ మేనేజర్ సాహిబ్‌కుమార్ రాయ్ మాట్లాడుతూ.. 2018లో ఈసంస్థద్వారా బూట్లతయారీ ప్రారం భించామని తెలిపారు. తొలుత ఈ బూట్లను రష్యాకు ఎగుమతి చేశామని తెలిపారు. ఈ బూట్లను ఆ దేశ వాతావరణానికి అనుగుణంగా తయారు చేసినట్లు వెల్లడించారు. మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను సైతం ఈ బూట్లు తట్టుకుంటాయని చెప్పారు. ఇక ఈ బూట్ల బరువు స్వల్పంగా ఉంటాయన్నారు. వీటిని ధరించడం వల్ల జారిపడే అవకాశం ఉండద న్నారు. ఈ బూట్లకు వాడే సోల్ సైతం ప్రత్యేకత కలిగి ఉంటుందన్నారు.కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు.. బిహార్‌లో ప్రపంచ స్థాయి సంస్థగా ఖ్యాతికెక్కిందన్నారు. తమ సంస్థలో 300 మంది ఉద్యోగులు ఉంటే.. వారిలో 70 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. గతేడాది రూ. 100 కోట్ల విలువైన 1.5 మిలియన్‌ల జతల బూట్లను ఎగుమతి చేశామన్నారు. వచ్చే యేడాది దీనిని 50 శాతం మేర పెంచే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

# శరద్‌పవార్‌ను కలిసిన అజిత్‌పవార్ అనుచరుడు



**ముంబై, జులై 15:** మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపి చీఫ్ అజిత్‌పవార్ అనుచరుడు ఛగన్ భుజ్‌బల్ ఎన్సీపి(ఎస్పీ) చీఫ్ శరద్‌పవార్‌ను సోమవారం కలిశారు. ఆయన నివాసానికి వెళ్లిన భుజ్‌జల్ మరాఠా కోటా, ఒబిసి నిరసనలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి జోక్యం చేసుకో వాలని శరద్‌పవార్‌ను కోరారు. అనంతరం మంత్రి ఛగన్ భుజ్‌బల్ మీడియాతో మాటా ్లడారు. శరద్‌పవార్‌తో దాదాపు గంటన్నరసేపు సమావేశమైనట్లు తెలిపారు. మరాఠా కోటా, ఒబిసి నిరసనల నేపథ్యంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా ఉన్నాయ న్నారు. కాగా, శరద్‌పవార్ మహారాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని ఒబిసిల సమస్యలను పరిష్కరించారని ఛగన్‌భుజ్‌బల్ తెలిపారు. అందుకే ఇప్పుడు ఆయన జోక్యాన్ని కోరినట్లుచెప్పారు. సిఎం ఏక్‌నాథ్ షిండే, రాష్ట్రం లోని ముఖ్యనేతలతో చర్చించడానికి ఆయన అంగీకరించారన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగో లేదు కాబట్టి కోలుకోవడానికి రెండు రోజులు అవసరమని చెప్పారన్నారు. అలాగే శరద్‌పవార్ విశ్రాంతి తీసుకోవడంతో ఆయనను కలిసేందుకు సుమారు గంటన్నర వేచి ఉన్నానని అన్నారు. మరోవైపు శరద్‌పవార్‌ను ఛగన్‌భుజ్‌బల్ కల వడం ఎన్సీపిలో చర్చకు దారితీసింది. సీనియర్ నేత అయిన ఆయన అజిత్‌పవార్ ఎన్సీపిలో ఇమడలేకపోతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేప థ్యంలో తిరిగి శరద్‌పవార్ వర్గంలో చేరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.

# జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం భార్యకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 15:** జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌లో ఆయన భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో తన భార్యతో విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అహ్సనుదిన్ ధర్మాసనం విచా రణ జరిపి ఆరు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆయన భార్యకు నోటీసులు జారీ చేసింది.

ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే 15 యేళ్ల నుంచి విడిగా ఉంటున్నారని ఆయన తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ కోర్టుకు తెలియజేశారు. ఇన్ని యేళ్లపాటు విడిగా ఉన్న వారి వివాహ బంధం సజీవంగా లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు ఆర్టికల్ 142ను ఉపయోగించి తన క్లైంట్ ఒమర్ అబ్దుల్లాకి విడాకులు మంజూరు చేయాలని కోర్టును కోరారు.

2016తో తనకు తన భార్య నుంచి విడాకులు కావాలని ఒమర్ అబ్దుల్లా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన చెప్పిన కారణాలు సరైనవి కాదని, నిరూపించడానికి అవకాశం లేదని విడాకుల పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఒమర్ అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# అసోం, ఉత్తరాదిలో భారీ వర్షాలు

### పలుచోట్ల విద్యాసంస్థలకు సెలవులు



**న్యూఢిల్లీ, జులై 15:** కేరళ, గోవా, మహారాష్ట్ర, ఒడిస్సా, మేఘాలయ, అస్సాం, పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతో సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడం, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారులు స్కూళ్లు, కాలేజీలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నారు. అంతేకాదు రానున్న రోజుల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో మరింత అలర్ట్ అయ్యారు. భారీ వర్షాల దృష్ట్యా కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాల్లోవాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో పాఠశాలలు, కళాశాలలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాయి. గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో జులై 15,16 తేదీల్లో విద్యాసంస్థలకు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. కేరళలోని మలప్పురం, కన్నూర్, కాసరగోడ్‌లకు సోమవారం రెడ్ అలర్ట్ ప్రకటిం చగా ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, కోజి కోడ్, వాయనాడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. త్రిసూర్, మలప్పురం,కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్, ఎర్నాకులం, వాయనాడ్‌తో సహా ఏడు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేశారు. ఉత్తర కన్నడ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కర్ణాటకలోని కార్వార్, అంకోలా, కుంటా, హోన్నావర్, భత్కల్, సిర్సి, సిద్ధాపూర్, ఎల్లాపూర్, దండేలి, జోయిడా తాలూకాలలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

# ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 15:** జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ - ఈ - ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది.జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ -ఈ -ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇమ్రాన్ పార్టీ పిటీఐని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ దేశ సమాచార, ప్రసార మంత్రి అత్తాపూర్ తరార్ సోమవారం ప్రకటించారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై పిటిఐని నిషే ధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడిం చినట్లు పాక్ మీడియా పేర్కొంది. పిటిఐని నిషేధించడానికి విదేశీ నిధుల కేసు, మే 9 అలర్లు, సైఫర్ ఎపిసోడ్ సహా పలు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాగా, రిజర్వ్‌డ్ సీట్ల విష యంలో పిటిఐకి, అక్రమం వివాహం కేసులో ఇమ్రాన్ ఖాన్‌కి ఇటీవలే సుప్రీంకోర్టులో ఉపశ మనం కలిగిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పు వెలువడిన రెండు రోజులకే ప్రభుత్వం ఈ నిర్ణయంతీసుకోవడం గమనార్హం. మహిళలు, మైనారిటీలకు రిజర్వు చేసిన సీట్లను కేటాయిం చేందుకు ఆ పార్టీకి అర్హత ఉందని ఆ దేశ సుప్రీం కోర్టు రెండు రోజుల క్రితం కీలక తీర్పు వెలువ రించిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పుతో జాతీయ అసెంబ్లీలో 23 రిజర్వ్‌డ్ స్థానాలను పీటీఐ దక్కించుకుంది. తద్వారా పార్టీ సీట్లు 86 నుంచి 109కి పెరిగాయి. దీంతో పిటిఐ ఆ దేశంలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరిం చింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 1996లో పీటీఐని స్థాపించారు. 2018లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.

## డ్రగ్స్‌రహిత తెలంగాణ లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు ముమ్మరం

### భారీగా మత్తుమందు పౌడర్ పట్టివేత

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఎక్కడికక్కడ పట్టుకుంటూ అమ్మకందార్లు, వినియోగదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌టిఎఫ్ బృందాలు నిరంతరం నిఘాతో ఉక్కుపాదం మోపుతున్నాయి. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో తాజాగా మెదక్ జిల్లాలో మత్తుమందుగా వినియోగించే పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. మెదక్ జిల్లా కొకోలే టోల్‌గేట్ వద్ద ఎక్సైజ్, ఎన్‌పోర్స్‌మెంట్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు రాజస్థాన్ నుంచి మత్తుమందుగా వినియోగించే 609 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. సంగారెడ్డిలో మరో కేసులో మరో 300 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో రాజస్థాన్‌కు చెందిన అనిల్ కుమార్, మిశ్రారాం అనే వ్యక్తులను అరెస్టు చేశారు. మెదక్ ఎక్సైజ్ డిటిఎఫ్, సంగారెడ్డి టీంలు దాడి చేసి పట్టుకున్నాయి. మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో డీపీఈవో డా.నవీన్ చంద్రా, ఏఈఎస్ మణెమ్మ, సంగారెడ్డి ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐలు గాంధీ నాయక్, శంకర్‌తో పాటు ఎస్సైలు హన్మంతు, యాదయ్య పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎత్తరి మారయ్య, ప్రభాకర్ తదితరులు

## వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర వడ్డెర సంఘం డిమాండ్

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర వడ్డెర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎత్తరి మారయ్య, ప్రభాకర్‌లు మాట్లాడుతూ .వడ్డెర కులస్తులు వెనకబడిన తరగతులకు చెంది కాయకష్టం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కష్టజీవులని వారిపై ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. తమజాతి బిడ్డలు ఎంతోమంది వృత్తిచేసుకుంటూ మరణించిన సంఘటనలు సైతం ఉంటాయన్నారు. కావున వడ్డెరుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి మరణించిన వడ్డెర కులస్తులకు 25లక్షల భీమా అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గతప్రభుత్వం ఇచ్చిన ఎకరా భూమి ,కోటి రూపాయలను భవన నిర్మాణం కోసం ఈప్రభుత్వం 5కోట్లకు పెంచాలని ఆ భవనానికి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న పేరు పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గండయ్య, శివరాత్రి వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు గడువు పెంపు

### 17 వరకు అవకాశం..19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సోమవారంతో ముగిసిన వెబ్ ఆప్షన్ల గడువును పొడిగించారు. ఈ నెల 17 వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సీట్ల కేటాయింపు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. హైదరాబాద్‌లో మాత్రం ఆదివారం కూడా కొనసాగించారు. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికి పైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి వెబ్‌ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. ఇప్పటి వరకు 93,167 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్ల గడువును ఈ నెల 17 వరకు కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## అందుబాటులోకి 8 కొత్త వంగడాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సృష్టించిన 8 కొత్త వంగడాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ నాణ్యమైన వంగడాల్లో వరి, మొక్కజొన్న, రాగి, జొన్న రకాలకు చెందిన వంగడాలు ఉన్నాయి. సెంట్రల్ వెరైటర్ రిలీజ్ కమిటీ, రాష్ట్రా స్థాయి వెరైటర్ రిలీజ్ కమిటీ ఆమోదంతో వీటిని యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. వీటిలో తెగుళ్లను నిరోధించగలిగే ఆర్ఎన్ఆర్ 28361, కేఎన్ఎం 7037, డబ్ల్యూజీఎల్ 1289, ఉల్లికోడును తట్టుకోగలిగే వరంగల్ 119 వరి వంగడాలతో పాటు, మొక్కజొన్నలో హైబ్రీడ్ డీహెచ్ఎం 206, జొన్నలో మాల్దండి రకానికి ధీటుగా తాండూర్ పరిశోధనా స్థానం తయారు చేసిన ఎస్‌వీటీ 55, సజ్జలో హైబ్రిడ్ పీబీహెచ్ 1625, కాల్షియం అధికంగా ఉండే పీఆర్ఎస్ 38 రాగి వంగడాలు ఉన్నాయి.

## మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో పోలీసుల అదుపులో ఉబెర్ డ్రైవర్.. పరారీలో ఇద్దరు

**హైదరాబాద్ (అల్వాల్), జులై 15, ప్రభాతవార్త:** మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో ఉబెర్ డ్రైవర్ పోలీసులు అదుపులో ఉండగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు జవహర్‌నగర్‌లోని యువతి (29) బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళతో పాటుగా ఉబెర్ డ్రైవర్ అదేరోజు రాత్రి మచ్చబొల్లారం లోని ఓ కంపౌండ్‌లో కల్లు సేవించినట్లు తేలింది. యాప్రాల్‌లో ఆటో బుక్ చేసుకుని అల్వాల్ పోలీసు స్టేషన్‌కు వచ్చి భర్తపై ఫిర్యాదు చేసిన మాట కూడా వాస్తవం. ఫిర్యాదు చేసి ఇంటికి వెళుతున్న క్రమంలోనే అత్యాచార ఘటన జరిగిందని బాధితురాలు పేర్కొన్నారు. పరారీలో ఉన్న వారుగా పేర్కొంటున్న ఇద్దరు వ్యక్తులు కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

## తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమితి అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వపరంగా గుర్తించి చిన్న కుటుంబాలను ఆదుకున్నారని, అమరుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని కోరింది. తెలంగాణ సమరయోధుల విస్తృత కమిటీని అధికారికంగా వెంటనే ఏర్పాటు చేయాలని, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులకు గుర్తింపుపత్రాలు ఇవ్వాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన దాని ప్రకారం ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలంతోపాటు 4 గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలి తదితర డిమాండ్లతోపాటు అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# షాద్‌నగర్ అభివృద్ధి ఇక శరవేగం

### రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### పక్షం రోజుల్లో చటాన్‌పల్లి ఆర్ఓబి ప్రారంభం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త:** 44వ జాతీయ రహదారిపై ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఇక శరవేగంగా జరగనున్నదని, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించే క్రమంలో హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ మీదుగా వెలుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారెడ్డిలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బైపాస్‌లోని పారడైస్ హోటల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి పూలమాల శాలువ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న చటాన్‌పల్లి ఆర్వోబీ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని ఆయన షాద్‌నగర్ ప్రజలకు శుభావార్త తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి గతంలో 90 కోట్ల వ్యయంతో సిద్ధం చేసేందుకు ప్రణాళికలు చేశారని ఆ నిధులు సరిపోవని మీ ఎమ్మెల్యే శంకర్ చొరవతో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 190 కోట్లకు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా 4 కోట్ల నిధులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌ను నిర్మించబోతున్నామని ఆయన మీడియాకు తెలిపారు. హైద రాబాద్ నుంచి కర్నూల్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. ఈ పనులకు 5వేల కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించబడ్డాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయమని, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి వెంట జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి తరలి వెళ్లారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు

## నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం అవసరం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 15, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యల సాధన కోసం నిరుద్యోగులు ఉద్యమించడం సమంజసమేనని, వాటిని పరిష్కరించడానికి సిఎం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ప్రభుత్వం నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్బంధం విధించడం సరికాదన్నారు. గ్రూప్-1లో మెయిన్స్‌కు పరీక్షలకు 1:100 మంది కోరుతున్నారని, బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు అమలులో అన్యాయం జరిగిందని, దీనిపైన చర్చించాలని, గ్రూప్-1లో 563 నుంచి 1600ల కు పోస్టులను పెంచాలని, గ్రూప్-2లో 780 నుంచి 2 వేల వరకు పోస్టులు పెంచాలని, గ్రూప్-3 పోస్టులను 1100 నుంచి 3 వేలవరకు పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారని, టీచర్ పోస్టులు 11 వేల నుంచి 25 వేలకు పెంచాలని, డిఎస్సీ రెండు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లతో ఉద్యమాలు చేస్తున్న నిరుద్యోగులతో చర్చిద్దామన్నారు. పార్లమెంట్ లోనూ 25 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర విద్యామంత్రి గురు చేశారని ఆర్.కృష్ణయ్య తెలిపారు. పైడిమాండ్లపై సిఎం, మంత్రులు నిరుద్యోగుల నోరునొక్కే ప్రయత్నం

## స్వయం ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషి

### ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ



సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ తదితరులు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకా శాలను మెరుగుపర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ అలీషబ్బీర్ అన్నారు. సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాలు నగరంలోని బంజారాహిల్స్ లోని సేవాలాల్ బంజారా భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అలీషబ్బీర్ జ్యోతిని వెలిగించి కార్య క్రమాన్ని ప్రారం భించి ప్రసంగిం చారు.

సెట్విన్ ఎండి కె. వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో సెట్విన్, పర్యా వరణ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను అతిథులు తిలకించారు. సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు. యువత సంస్కృతిని ప్రతిబింబ చడానికి కృషి చేయడానికి తోడుగా క్రీడలు ఇతర రంగాలలో దృష్టిని సారిస్తే ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలను అభివృద్ధి చేయడానికి క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉత్తమమైన అవకాశాలను అందించ డానికి ముందుకు సాగుతోందన్నారు. శాసనసభమండలి సభ్యురాలు సురభివాణి దేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు అధునాతన కోర్సులను ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ యువతీ యువకుల్లో నైపుణ్యత పెంచుకోవడానికి సెట్విన్ లాంటి సంస్థలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మీరా రెహ్మత్ అలీబేగ్ ఖాద్రీ,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె.శివరాంరెడ్డి మాట్లాడారు. తెలంగాణ చేనేత వస్త్రాలు పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, గొల్లభామ చీరలను ఉపయోగించి సెట్విన్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు సంప్రదాయ ఫ్యాషన్ షోతో పాటు సంస్థ బ్యూటీషియన్ విద్యార్థులచే బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో కూడా అద్భుతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్‌బాబు, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూ టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన నకిలీ విద్యుత్‌వైర్లు

### వ్యాపారి అరెస్టు.. బడా కంపెనీల పేరిట కల్తీ సరుకు అమ్మకాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నకిలీ కరెంటు వైర్లు అమ్ముతున్న ఓ వ్యాపారి పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద పేరెన్నిక గల బడా కంపెనీల పేరిట వున్న 77 లక్షల రూపాయల నకిలీ కరెంటు వైర్లు పట్టుబడ్డాయి. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజ స్తాన్‌కు చెందన దయారాం చౌదరి (21) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి గౌలిగూడ ప్రాంతంలో పవన్ ఎంటర్ ప్రైజెస్ పేరిట ఒక దుకాణం తెరిచి కరెంటు వైర్లు అమ్మసాగాడు. మొదట్లో నాణ్యమైన వస్తువులు అమ్మిన ఇతను ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో దారి తప్పి నకిలీ ఉత్పత్తులు అమ్మసాగాడు. ఈ క్రమం లో ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండే వాడు. గుజరాత్, ఢిల్లీ సహా మరికొన్ని ప్రాం తాల నుంచి ఫినొలెక్స్, వి గార్డ్, పా లికాబ్, అంకూర్, గోల్డ్‌మెడల్, జీఎం కంపెనీ వంటి బడా కంపె నీలకు చెందిన ఉత్పత్తులుగా నమ్మిస్తూ దొంగ సరుకును మార్కెట్లో తనకు తెలిసిన వారి ద్వారా అమ్మించసాగాడు. ఈ గోల్‌మాల్‌లో ఇతని బావ మరిది ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండేవాడు. కాగా ఈ గోల్‌మాల్ వ్యవ హారాలపై పక్కా సమాచారం అందు కున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం రాత్రి గౌలిగూడలోని దయారాం చౌదరి దుకాణంపై దాడిచేయగా 77 లక్షల నకిలీ కరెంటు వైర్లు పట్టు బడ్డాయి. ఈ కేసులో ఇతని బావమరిది నరేందర్‌చౌదరి పారిపోయాడు. ఇతని కోసం గాలిస్తు న్నారు. పట్టుబడ్డ వ్యాపారిని నకిలీ సరుకును తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

## రచయితల స్పర్థతోనే సాహిత్య వికాసం

### సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

### వైభవంగా ఉత్తమ గ్రంథాలకు సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలు ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 15, ప్రభాతవార్త :** ఉత్తమ సాహిత్యం, సాహిత్య వికాసం పరిఢ విల్లాలంటే రచయితల్లో పోటీతత్వం ఎంతో అవస రమని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు, సారస్వత పరిషత్తు అధ్య క్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. పోటీ తత్వంతో సృజనశక్తిని పెంచుకుంటూ ముందుకు సాగితే తప్పక బహుమతి రావడమేకాక పాఠకుల్లో ఆదరణ పెరుగుతుందని స్పష్టం చేశారు. తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలను అందించింది. ఈ మేరకు బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామాను జరావు కళామందిరంలో సోమవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోప న్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని, స్వీకర్తల విశేషాలను వివరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోప న్యాసంలో ఎంతో పారదర్శకంగా మూల్యాంకన ప్రకారం ప్రామాణికంగా పురస్కారాలకు ఎంపిక జరిగిం దని, ఎవ్వరూ అసంతృప్తితో లేరని తెలుపుతూ అందుకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పరిషత్తు ఆర్థిక స్తోమతకు, నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక కార్య క్రమాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిం చడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చినందుకు ఆనందాన్ని, కృతజ్ఞతలు వెల్లడించారు. అనంతరం పరిషత్తు కార్యవర్గ సభ్యుడు రింగు రామమూర్తి నిర్వహణలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జె.చెన్నయ్యలు పద్య/గేయ కవిత్వంలో రాచాలపల్లి బాబు దేవిదాసశర్మ; వచన కవిత్వంలో గోట నిర్మలారాణి; నవలలో డా. మెన్నం ఉపేందర్; సాహిత్య విమర్శలో బండారి రాజ్‌కుమార్; కథలో డా. పసునూరి రవీందర్; ఇతరాల విభాగంలో రావుల పుల్లాచారిలను ఘనంగా సత్కరించి ఉత్తమగ్రంథ పురస్కారాలను; పోలీస్ భూమేష్ రచించిన స్వేచ్ఛకు సంకెళ్ళ కవితా సంపుటికిగాను యువ పురస్కారం; పుస్తకాలతో నిమిత్తం లేకుండా సాహిత్యరంగంలో సమగ్ర కృషిని గుర్తిస్తూ ప్రతీయేటా నలుగురు ప్రముఖులకు పరిషత్తు అందజేస్తున్న వరిష్ఠ పురస్కారాలను సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య; కవి, రచయిత జింబో; ప్రజాకవి జయరాజు; కథా నవలా రచయిత బోరి మురళీధర్‌లకు అంద జేశారు. ఉత్తమ గ్రంథ రచనలు, వరిష్ఠ పురస్కారాల గ్రహీతలకు పుర స్కారంతోపాటు ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు, యువ పురస్కారానికి 10వేలతోపాటు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందన తెలిపారు.



సభలో ప్రసంగిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి, పురస్కారగ్రహీతలు

## దివ్యాంగులకు తప్పని సదరం కష్టాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** సదరం స్లాట్ల బుకింగ్‌కై వికలాంగులు ప్రధానంగా దివ్యాంగులు అష్టకష్టాలు పడుతున్నారు. గతంలో స్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం మీ సేవ చుట్టూ నెలల తరబడి తిరిగినా బుక్ కావడంలేదు. ప్రస్తుతం ప్రభుత్వం స్లాట్ బుకింగ్‌ను నిరంతర ప్రక్రియగా చేసినా ఫలితం లేకుండా పోయింది. స్లాట్ బుక్ అయినా ఫోన్‌కు మెసేజ్ రాకపోవడంతో తాము ఎప్పుడు హాస్పిటల్‌కు వెళ్లి టెస్టులు చేయించుకోవాలో తెలియడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ డేట్ ఎప్పుడని ఆసుపత్రులు, డీఆర్‌డీవో, డీఎంహెచ్‌వో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు సదరం క్యాంపుల్లో డాక్టర్ల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది సదరం సర్టిఫికెట్ల కోసం ఎదురు చూస్తుండగా, ప్రతీ నెలా 200 నుండి 250 స్లాట్లు కూడా ఉండని పరిస్థితి ఏర్పడింది.

## ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

### బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. రేషన్‌కార్డు అనే నిబంధన పెట్టి చాలా మందికి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకే రేషన్ కార్డులో ఉన్న అన్నదమ్ములు భూములు పంచుకుని విడివిడిగా లోన్ తీసుకుంటే వారి పరిస్థితి ఏమిటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఎనిమిది నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు రుణమాఫీఇ మాత్రమే రేషన్‌కార్డును లింక్ చేస్తోందని విమర్శించారు. ఇంటో ఒకే రేషన్‌కార్డు మీద చాలా మంది ఉన్నారని అందులో నలుగురి మీద లోన్ ఉంటే ఒక్కరికి చిన్న ఉద్యోగం ఉన్నా కుటుంబం మొత్తానికి తెల్ల రేషన్ కార్డు తీసేస్తామని చెప్పారన్నారు.

## విమాన ఇంధన పన్ను 10 శాతానికి పెంపు!

### సర్కార్ యోచన

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** ఆదాయన్ని పెంచుకునే మార్గాలను తెలంగాణ సర్కార్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా విమానాలకు వినియోగించే ఇంధనం (ఏటీఎఫ్) పన్నుపై దృష్టి సారించింది. విమానాల ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ప్రస్తుతం 5 శాతం ఉండగా, దాన్ని రెట్టింపు అంటే 10 శాతానికి పెంచాలని ఆలోచన చేస్తోంది. ఇందువల్ల రాష్ట్ర ఖజానాకు ఏడాదికి 300 కోట్ల రూపాయల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తోంది.

## 8 జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.



## రాజ్యసభలో తగ్గిన బిజెపి బలం

### మెజారిటీ మార్కుకు తక్కువగా ఎన్డీయే సభ్యులు

**న్యూఢిల్లీ, జూలై 15:** రాజ్యసభలో బీజేపీ సంఖ్యాబలం తగ్గింది. ఎన్డీయే బలం కూడా మెజారిటీ మార్కు కంటే 12 దిగువన ఉంది. నలుగురు నామినేటెడ్ సభ్యులైన రాకేష్‌సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేష్ జెఠ్మలానీ పదవీకాలం శనివారంతో పూర్తయింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్య 86కు తగ్గింది. అలాగే ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే బలం కూడా 101కు పడిపోయింది. కాగా, రాజ్యసభలో మొత్తం 245 మంది సభ్యులకుగాను ప్రస్తుతం 225 మంది సభ్యులున్నారు. ప్రస్తుతం మెజారిటీ మార్కు 113. ఈ నేపథ్యంలో రాజ్యసభలో ఎన్డీయే బలం మెజారిటీ మార్కు కంటే 12 తక్కువగా ఉంది. అయితే ప్రతిపక్షాలకు చెందిన ఇండియా కూటమి బలం 87గా ఉంది. కాంగ్రెస్‌కు 26,బెంగాల్‌లోని అధికార తృణమూల్‌కు 13, ఆప్‌కు 10 మంది, డీఎంకేకు పదిమంది సభ్యులున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందడానికి ఎన్డీయేతర పార్టీలపై ప్రభుత్వం ఆధారపడాల్సి ఉంటుంది. ఒడిశాకు చెందిన బిజెడికి 9 మంది సభ్యులున్నారు. అయితే బిజెడి ప్రస్తుతం బిజెపిని వ్యతిరేకిస్తోంది. అలాగే నలుగురు సభ్యులున్న తమిళనాడుకు చెందిన అన్నాడీఎంకే కూడా మద్దతు నిరాకరించే పరిస్థితిలో ఉంది. కాగా, 11 మంది సభ్యులున్న ఏపిలోని వైఎస్సార్సీపి,నలుగురు సభ్యులున్న తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రస్తుతం తటస్థంగా ఉన్నాయి. అయితే బిల్లుల అంశంలో ఈ రెండు పార్టీలు, స్వతంత్ర ఎంపిలు ప్రభుత్వానికి మద్దతిచ్చే అవకాశముంది. అలాగేబిజెపి నామినేట్ చేసిన 12 మంది సభ్యులు కూడా ప్రభుత్వానికి మద్దతిస్తారు. ఈ నేపథ్యంలో వీరి సహాయంతో బిల్లులను ప్రభుత్వం ఆమోదించే వీలుంది. రాజ్యసభలో ప్రస్తుతం 20 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

## రేషన్‌కార్డు నిబంధన లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమే: మాజీమంత్రి హరీశ్‌రావు

### రైతు రుణమాఫీ కన్నా వడపోతలపైనే కాంగ్రెస్ సర్కార్ దృష్టి: మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు మభ్యపెట్టేందుకు చేసే ప్రయత్నాలనీ బిఆర్ఎస్ ఆరోపించింది. రుణమాఫీ మార్గదర్శకాలు అభ్యంతరకరంగా ఉన్నాయని గులాబీ పార్టీ సీనియర్ నేతలు,మాజీ మంత్రులు హరీశ్‌రావు,నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. అందరి రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు కొందరికే పరిమితం చేసేందుకు మార్గదర్శకాలు తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేషన్‌కార్డు నిబంధన లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమేనని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. రుణమాఫీకి విధించిన గడువు తేదీ అసమంజసమని,డిసెంబర్ 12,2018 ముందు వర్తించదనడం సరికాదన్నారు. రైతు రుణమాఫీ కంటే వడపోతల పైనే కాంగ్రెస్ సర్కార్ ఎక్కువ దృష్టి పెట్టిందన్నారు. రైతుకు రుణభారం తగ్గించే ప్రయత్నం కన్నా,ప్రభుత్వం భారం తగ్గించుకునే ప్రయత్నమే ఎక్కువ కనిపిస్తోందని పేర్కొన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు, మభ్యపెట్టేందుకు చేసే ప్రయత్నాలనీ నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫిని కొందరికే పరిమితం చేసేందుకు రేషన్‌కార్డు,పిఎం డేటా వంటి కొత్త నిబంధనలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని, రైతాంగం,వ్యవసాయం బాగుండాలి అన్న సంకల్పం లేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణం పొందిన రైతులు ఎంత మంది ఉన్నారో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఎలక్ట్రానిక్ విదేశీ సిగరెట్లు స్వాధీనం

### పాన్‌షాపు నిర్వాహకునిపై కేసు

**ఘట్‌కేసర్, జులై 15, ప్రభాతవార్త:** అక్రమంగా ఎల క్ట్రానిక్, విదేశీ సిగరెట్లను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డులోని జగదాంబ థియేటర్ పక్కన పాన్ షాప్‌లో ఎలక్ట్రానిక్, విదేశీ సిగరెట్లు అమ్ముతున్నారని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీ చేశారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన షాపు నిర్వహకుడు షేక్‌కైసర్ (26) అదుపులోకి తీసుకొని సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. వింగ్ కింగ్ సైజ్ సిగరెట్లు 14 పెట్టెలు, ఏ-10 సిగరెట్లు 18 పెట్టెలు, మండ్ గ్రీన్ ఆపిల్ సిగరెట్లు 9 పెట్టెలు, మండ్ వాటర్‌మెలెన్ సిగరెట్లు 5 పెట్టెలు, మండ్ గ్రేప్ సిగరేట్లు 3 బాక్సులు దొరికాయని వాటిని సీజ్ చేసి షేక్‌కైసర్‌పై ఎస్ఐ శేఖర్ కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. ఫారెన్ బ్రాండె సిగరెట్లతో పర్యావరణ, ప్రజలకు ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ఇలాంటి సిగరెట్లు నిషేధించినప్పటికి అమ్మడం నేరమని ఆయన పేర్కొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలకు రూ.150 కోట్ల నిధులు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 15:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాల చెల్లింపునకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేసింది. మల్టీపర్పస్ వర్కర్ల జీతాల కోసం రూ.150 కోట్లు విడుదల చేసింది. 29,676 మంది కార్మికులకు మే వరకు చెల్లించాల్సిన జీతాలకు నిధులు విడుదుల చేసినట్లు పేర్కొంది. కాగా,సోమవారంనాడు పంచాయతీరాజ్ శాఖపై సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో జరుగుతున్న పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# సమ్మక్కసాగర్ నుంచి గోదావరి, కావేరి అనుసంధానం

### సిమ్యులేషన్ స్టడీకి జాతీయ నీటి అభివృద్ధి సంస్థ సమ్మతి

### ఇచ్చంపల్లి నుంచి అనుసంధానం వద్దని తెలంగాణ వాదన

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** సమ్మక్క సాగర్ నుంచి గోదావరి కావేరి అనుసంధానానికి మార్గం సుగమం అయింది. గోదావరి-కావేరి నదుల అనుసంధానం ఇచ్చంపల్లి నుంచి చేయకూడదని తెలంగాణకు చెందిన 158 టిఎంసీల నీటి అవసరాలకు నష్టం కలుగుతుందని సమ్మక్క బ్యారేజీనుంచి నీటి తరలింపుకు అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం ఖరాఖండిగా తెలిపింది. సోమవారం 73వ గవర్నింగ్ బాడీ మీటింగ్ జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడిఏ) ఆధ్వర్యంలో హైబ్రీడ్‌మోడల్ జరిగింది. ఇచ్చంపల్లికి దిగువ ఉన్న ప్రాజెక్టులైన దేవాదులకు 38టిఎంసీలు, సీతారామకు 70టిఎంసీలు, తుపాకుల గూడెం 50టిఎంసిలు కలిపి 158టిఎంసిలు అవసరం అంటూ జాతీయనీటి అభివృద్ధి సంస్థ కోరిక మేరకు తెలంగాణ తన నివేదికను నివేదించింది. శ్రీరాంసాగర్ రెండో దశ ప్రాజెక్టుకు తరలించనున్నా నీటి లెక్కలతో పాటు సీతారామా ఎత్తిపోతల పథకం ద్వారా తరలించనున్న 70టిఎంసిలను నీటి వినియోగం లెక్కలను తెలంగాణ అందించింది. గోదావరి నీళ్ళను తెలంగాణ ప్రాంతానికి తరలించడానికి వీలుగా ఇచ్చంపల్లి వద్ద 118 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించడానికి బచావత్ ట్రిబ్యునల్ అనుమతించింది. అయితే మధ్యప్రదేశ్ మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో 112మీటర్లకు తగ్గించారు. 1986లో దీనిని 108 మీటర్లకు 1988సంవత్సరం ఇచ్చంపల్లి ఎత్తును 105మీటర్లకు తగ్గించారు. తాజాగా నదుల అనుసంధానంలో భాగంగా 87మీటర్లకు ఎత్తును తగ్గించారు. ఎత్తుతగ్గినా ఛత్తీస్‌ఘడ్‌లో నాలుగు గ్రామాలు ముంపుకు గురికానున్నాయి. ఇచ్చంపల్లి దిగువన 24కి.మి దూరంలో సమ్మక్క బారాజ్ ఉంది . ఇచ్చంపల్లి నుంచి ఆకస్మికంగా వరద విడుదలచేస్తే సమ్మక్క బారాజ్ వద్ద వరద పోటెత్తి నిర్వహణ కష్టంగా మారుతుందని తెలంగాణ ఆందోళన వ్యక్తంచేసింది వరద తీవ్రతపై సిమ్యులేషన్ స్టడీ చేయాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించింది. గోదావరి కావేరి అనుసంధానం ప్రాజెక్టు సమగ్ర ప్రణాళిక రిపోర్టును తెలంగాణకు ఎన్‌డబ్ల్యూడిఏ ఇవ్వగా ఇచ్చంపల్లి వద్ద బారేజ్ నిర్మాణం చేస్తామని అందులో ప్రతిపాదించారు. ఇచ్చంపల్లిలో బ్యారేజ్ నిర్మిసేనత నీళ్ళను కావేరికి అదే విధంగా ఇచ్చంపల్లి దిగువన ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు ఏకకాలంలో తరలించలేమని తెలంగాణ నీటిపారుదల నిపుణులు అభ్యంతరం వ్యక్తంచేశారు.

# చలో సెక్రటేరియట్ ఉద్రిక్తం

### హైదరాబాద్ అశోక్‌నగర్‌లో నగర కేంద్ర గ్రంథాలయం వద్ద నిరుద్యోగులను అరెస్టు చేసిన పోలీసులు

### పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్



మహిళా నిరుద్యోగులను అరెస్టు చేసి వ్యాన్‌లోకి తరలిస్తున్న మహిళా పోలీసులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం రాత్రి అశోక్‌నగర్ నగర నగర కేంద్ర గ్రంథాలయం రణరంగంగా మారింది. గ్రంథాలయం వద్ద సోమవారం రాత్రి ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచాలని, గ్రూప్-2 పరీక్షలను డిసెంబరులో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రంథాలయం ప్రధాన గేటుకు తాళం వేసి లోపల ఉన్న విద్యార్థులు బయటకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కొందరు విద్యార్థులను అరెస్టు చేసి వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు. తమపై లాఠీచార్జ్ చేశారంటూ పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. కాగా ప్రస్తుతం గ్రంథాలయం లోపలే పెద్దసంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. ఎక్కడ బయటకు వచ్చి తిరిగి రాస్తారోకో, ధర్నా వంటి ఆందోళనలకు దిగుతారేమోనని పోలీసులు గ్రంథాలయం ప్రధాన గేటుకు తాళం వేసి గేటు బయట భారీభద్రత ఏర్పాట్లు చేశారు. జోరున వర్షం కురుస్తున్నా కూడా నిరుద్యోగులు గ్రంథాల యం లోపలే ఉండి నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయం బయటకు పోలీసులు భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా ముందు జాగ్రత్త చర్యగా గ్రంథాలయాన్ని తమ స్వాధీనం లోకి తీసుకున్నారు. కాగా మరోవైపు ఉదయం చలో సెక్రటేరియట్‌కు బయలు దేరిన విద్యార్థి సంఘాల ఆందో ళన ఉద్రిక్తతలకు దారి తీయడంతో హైదరాబాద్ సచివాల యం పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది. డిఎస్సీ వాయిదా కోరుతూ సోమ వారం ఛలో సెక్రటేరియట్ ఉద్రిక్తతలకు దారితీసింది. విద్యార్థి సంఘాలు డిఎస్సీ అభ్యర్థులు పెద్దఎత్తున బయలు దేరారు. కాని రూపు మార్చిన విద్యార్థి సంఘాల నేతలు, అభ్యర్థులు బిఆర్‌కె భవన్ వైపు వెళ్లారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు ఏర్ప డ్డాయి. బిఆర్‌కెభవన్ వద్దకు ఒక్కసారిగా అభ్య ర్థులు దూసుకొచ్చారు. అక్కడికి వచ్చిన పోలీసులు అభ్యర్థులను చెదరగొట్టి అదుపులోకి తీసుకున్నారు. ఛలో సెక్రటేరియట్ ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. అప్పటికే సచివాలయం వద్ద మోహ రించిన పోలీసులు బిఆర్‌కె.భవన్ వద్ద ఆందోళ కారులను అడ్డుకోగా విద్యార్థి నాయకులకు, పోలీ సులకు తీవ్రతోపులాట జరిగింది. ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా ఆందోళన కారులను అరెస్టుచేసి వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు.

# రైతుల అభిప్రాయాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాలు

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హన్మకొండ జిల్లాబ్యూరో, ప్రభాతవార్త:** రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసన సభ సమావేశాల్లో చర్చించి అంశాలను తీర్మానం చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి వర్గ ఉపసంఘం చైర్మన్ మల్లుబట్టి విక్రమార్క సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవిన్యూ హౌసింగ్, సమాచార శాఖామంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క మట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్‌లో నిర్వహించిన సమావేశంలో రాహుల్‌గాంధీ రైతులకు పలు గ్యారంటీలను ప్రకటించారన్నారు.

మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్‌సిలెండర్‌లకు సంబందించి చర్యలు మొదలుపెట్టారని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించమని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజాప్రభుత్వం రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటుందన్నారు.

### వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యం: తుమ్మల నాగేశ్వర్‌రావు

గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామి మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయలను ప్రభుత్వ జమ చేసిందన్నారు. రైతు బందులో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతో రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావే శాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.

# ఆన్‌లైన్‌లో మొదలైన సిఎం సహాయనిధి దరఖాస్తులు

### స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలకు లాగిన్ ఐడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** సిఎంఆర్ఎఫ్ నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిధులు దుర్వినియోగం కాకుండా అర్హులకు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సోమవారం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరణకు శ్రీకారం చుట్టారు. ఆన్‌లైన్ లింక్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇందుకోసం స్థానిక మంత్రి,ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ లకు లాగిన్ ఐడీ కేటాయించారు. వారి వద్దకు వెళితే సిఎంఆర్ఎఫ్ ఆన్‌లైనన పోర్టల్‌లో పేషెంట్ల వివరాలు నమోదు చేయనున్నారు. బాధితులు సమర్పించిన సర్టిఫికెట్లు సరైనవేనా? కాదా అనే వివరాలను తెలుసుకోవడానికి పోర్టల్‌లో ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా సిఎంఆర్ఎఫ్‌ను పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్‌ను రూపొందించారు.గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక నుంచి సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. స్థానిక మంత్రి,ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ సిఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలను తీసుకుని వారి సిఫార్సు లేఖను అప్‌లోడ్ చేస్తారు. దరఖాస్తులో సంబంధిత దరఖాస్తుదారు బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేశారు. అప్లికేషన్‌ను అప్‌లోడ్ చేసిన తర్వాత సిఎంఆర్ఎఫ్‌కి సంబంధించిన కోడ్ ఇవ్వబడుతుంది, ఆ కోడ్ ఆధారంగా ఒరిజనల్ మెడికల్ బిల్లులను సెక్రటేరియట్‌లో సమర్పించాలి. నిర్ధారణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు సంబంధిత ఆసుపత్రులకు పంపబడుతుంది. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే,సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు ఆమోదించడబడుతుంది. లబ్ధిదారునికి చెక్కు తయారు చేయబడుతుంది. దరఖాస్తుదారు ఖాతా నంబర్ చెక్కుపై ముద్రించబడుతుంది. దీంతో చెక్ పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు స్వయంగా దరఖాస్తుదారులకు చెక్కులను అందజేస్తారు.

## నేడు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంగళవారం కీలక సమావేశం నిర్వహించ నున్నారు. సచివాలయంలో ఏడో అంతస్తులో ఉదయం 9-30 గంటలకు సిఎం సమావేశం ఉంటుందని కలెక్టర్లు,ఎస్పీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమాచారం ఇచ్చారు. ధరణి,ప్రజాపాలన,ఖరీఫ్ సాగు,సీజనల్ వ్యాధులు,వన మహోత్సవం,విద్య,మహిళా శక్తి,డ్రగ్స్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ తదితర 9 అంశాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఇటీవలే అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. కొందరు కలెక్టర్లు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని,క్షేత్ర స్థాయిలో పాలన వ్యవస్థ మరింత పటిష్టం కావాలని చెప్పారు. తాను వారానికో జిల్లా పర్యటించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించిన రేవంత్‌రెడ్డి, త్వరలో ఇతర జిల్లాకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. కలెక్టర్లు,ఎస్పీలు,పోలీస్ కమిషనర్ల బదిలీలు కూడా కొలిక్కి రావడంతో మంగళవారం వివిధ అంశాలపై సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేసేందుకు సన్నద్ధమయ్యారు.



తాడు సహాయంతో బయటకు తీస్తున్న కార్లు

## కోట్‌పల్లి ప్రాజెక్టులో కొట్టుకుపోయిన కార్లు

**కోట్‌పల్లి, జులై 15, ప్రభాతవార్త;** కోట్‌పల్లి ప్రాజెక్టులో కొట్టుకపోయిన మూడు తారు కార్లు, ఒక ట్రాక్టర్ సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం నాడు రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.

### తప్పిన ప్రాణనష్టం

వికేండ్ ఆదివారం కావడంతో అనంతగిరికి, అలాగే కోట్‌పల్లి ప్రాజెక్టుకు సందర్శించాడనికి హైదరాబాద్ నుంచి చాలా మంది పర్యాటకులు వస్తుంటారు. అలాగే ఆదివారం నాడు సాయంత్రం కుడా పర్యాటకులు కోట్‌పల్లి ప్రాజెక్టు మీదిగా హైదరాబాద్ చెందిన చైతన్య అనే వ్యక్తి వారితో పాటు వారు స్నేహితులు ఆరుగురు యువకులు కోట్‌పల్లి మీదిగా వస్తుండగా మార్గమధ్యలో ఉన్న చెర్వు కట్టపై వచ్చి చెర్వులో మూడు కార్లు దిగపడటంతో పక్కనే ఉన్న నాగసామందర్ చెందిన అనంతయ్య ట్రాక్టర్‌ను సహాయం కోసం తీసుకోని ప్రయత్నం చేశారు. కానీ ట్రాక్టర్ కుడా దిగడంతో చేసేది ఏమి లేక వర్షంలోనే వదిలేశారు. రాత్రి సమయంలో వర్షాం విఫరితంగా పడటంతో ప్రాజెక్టులోకి మూడు కార్లు ఒక ట్రాక్టర్ కొట్టుకపోయిందని పోలీసులకు పిర్యాదు చేయడంతో సోమవారం నాడు ఉదయం ప్రాజెక్టులోకి చూడగానే ప్రాజెక్టులో వాటర్‌లో మూడు తారు కార్లు, ఒక ట్రాక్టర్ ఉందని జెసిబి, రైతుల సహాయంతో తాడుతో బయటకు తీసి వారికి అప్పగించడం జరిగిందని ఏవరికి ఎలాంటి ప్రమాధం జరగలేదని ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,

## కేవలం కుటుంబాన్ని నిర్ధారించడానికే రేషన్‌కార్డు: మంత్రి తుమ్మల స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 15:** గత ప్రభుత్వం 2018లో రుణమాఫీ కోసం అమలుకు అవలంభించిన విధానాలకే 2024లో కూడా అమలు చేయబోతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గతంలో రుణమాఫీ కింద రూ.20వేల కోట్లు ప్రకటించగా, 2023 ఎన్నికల సంవత్సరంలో బిఆర్ఎస్ సర్కార్ కేవలం రూ.13వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు.రుణమాఫీ పథకంలో రేషన్‌కార్డ్ కేవలం కుటుంబాన్ని నిర్ణయించడానికి మాత్రమేనని మంత్రి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం దగ్గర అందరి వివరాలు ఉన్నాయని, కుటుంబ నిర్ధారణ కాగానే రుణమాఫీ మిగతా వారికి కూడా వరిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదలు ఆరు నెలల్లోనే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తుంటే హర్షించాల్సిన గత ప్రభుత్వ వ్యవసాయ,ఆర్థిక మంత్రులు తమ ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. రైతాంగం వాళ్లని తప్పక అసహ్యించుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు.

## 45 రోజుల్లో 936 వాహనాలకు రూ.8.72 కోట్ల జరిమానా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 15:** రవాణాశాఖ జూన్ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుంది. బస్సుల ఫిట్‌నెస్,టాక్స్ చెల్లింపులపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. జూన్ 1 నుంచి జూలై 15వ తేదీ వరకు 45 రోజులకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8కోట్ల 72లక్షల 65వేల ఆదాయం సమకూరినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ తెలిపారు. సోమవారం మీడియాకు వివరాలు తెలిపారు. వాహన తనిఖీల్లో 936 వాహనాలకు డాక్యుమెంట్లు,ఫిట్‌నెస్ లేకపోవడం,రవాణా శాఖ నిబంధనలు పాటించకపోవడంతో ఫైన్ వేసినట్లు వెల్లడించారు. 936 వాహనాలకు టాక్స్ రూపంలోన రూ.8కోట్ల 63లక్షల ఆదాయం రాగా, కాంపౌండింగ్ ఫీజు రూపంలో మరో 9లక్షల 65వేల ఆదాయం వచ్చింది. అత్యధికంగా హైదరాబాద్‌లో 64వాహనాలకు జరిమానా విధించగా కోటీ 43లక్షల 79వేలు వచ్చినట్లు జెటీసీ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 41 వాహనాలకు కోటీ 24లక్షల 53వేలు,జోగులాంబ గద్వాల జిల్లాలో 26 వాహనాలకు రూ.కోటీ 2లక్షల 35వేలు,రంగారెడ్డి జిల్లాలో 30 వాహనాలకు రూ.96లక్షల 94వేల ఆదాయం సమకూరింది. వాహనదారులు ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్,ఫిట్‌నెస్,రవాణా నిబంధనలు విధిగా పాటించాలని జెటీసీ అన్నారు. డ్రైవ్ కొనసాగుతుందని,ప్రభుత్వ మార్గదర్శకాల పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూలు బస్సులు విధిగా ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకుని సర్టిఫికేట్ ఉంటేనే రోడ్డు ఎక్కాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బస్సులను సీజ్ చేయడంతో పాటు స్కూల్ యాజమాన్యాలపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పరిమళించిన మానవత్వం.. నిండు గర్భిణికి పోలీసుల సాయం

### వాగులు, వంకలు దాటుతూ .. జట్టీకట్టి మూడు కిలోమీటర్ల అడవిలో నడక

### హాస్పిటల్‌కు తరలింపు.. తల్లీబిడ్డ క్షేమం

### శభాష్ పోలీసు అంటూ ఆదివాసీల ఆనందం

**చర్ల, ప్రభాతవార్త :** చుట్టూ కారడవి, పొంగిపొర్లు తున్న వాగులు వంకలు ... ఎటు చూసినా అంధకారం .. అంతలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవ వేదన రోజంతా పురిటినొప్పులతో ఏం చేయాలో పాలుపోనిస్థితి ... అంబులెన్స్ ఫోన్ చేసిన నిరుపయోగం వర్షం ఉధృతంగా కురుస్తుంది .. ఇక ఆ తల్లి ప్రసవ వేదన చెప్పలేని స్థితి .. కుటుంబసభ్యులకు ఏం చేయాలో తెలియని పరిస్థితి .. వారి మదిలో మెదిలిన ఆలోచన .. గర్భిణీ పరిస్థితిని పోలీసులకు తెలపడంతో ఆ తల్లిబిడ్డల పాలిట దేవుళ్లు అయ్యారు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు.. స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేండ్లు. అయినా నేటికి ఆదివాసీలకు వైద్యం అందని ద్రాక్షలాగే మిగిలింది. దండకారణ్యంలో నివసించే ఆదివాసీల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఎవరికైనా అనారోగ్యం వస్తే వారికి నేటికి జడ్డీనే అంబులెన్స్ ... ఛత్తీస్‌ఘడ్‌లోని రాయఘడ్ జిల్లా పోలీసులు మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. కాపు పోలీసు స్టేషన్ పరిధిలోని పరేమర్ ఘుత్రుపర గ్రామంలో ఓ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో బాధపడుతుండగా .. ఆమె కుటుంబసభ్యులు అంబులెన్స్ కోసం అక్కడ 112 కాల్ చేశారు. వర్షాకాలం కావడంతో గ్రామానికి అంబులెన్స్ వచ్చే సౌకర్యం లేదు. కుటంబసభ్యులకు ఏ చెయ్యాలో తెలియని పరిస్థితిలో రోజంతా గర్భిణీ నొప్పులతో బాధపడుతూ కాలం గడిపింది.



గ్రామస్తులు వైద్యశాఖ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు తమ వాహనాల ద్వారా గ్రామానికి చేరుకునే ప్రయత్నం చేశారు. భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో వారి ప్రయత్నం వృధా అయింది. అయినా ఆ తల్లి వేదనను అర్థం చేసుకున్న పోలీసులు కాలినడకన గ్రామానికి చేరుకుని జడ్డి కట్టి గర్భిణీ స్త్రీను అందులో కూర్చోబెట్టి వాగులు, వంకలు దాటు తూ మూడు కిలోమీటర్లు తమ భుజాలపై మోసు కుంటూ వచ్చి అక్కడ నుంచి తమ వా హ నం లో తరలిస్తుండగానే ప్రస వించిన ఆమెను హుటాహుటిన హాస్పి టల్‌కు తరలించి చికిత్సల అనంతరం తల్లి బిడ్డలను అదే జడ్డీ సహాయంతో గ్రామానికి చేర్చి వారి పాలిట ప్రాణదాత లయ్యారు రాయఘడ్ పోలీసులు. ఎప్పుడు విధుల్లో బిజీగా కాస్తా కటువుగా కనిపించే పోలీసులు ఓ నిండు గర్భిణీ పాలిట దేవుడిలా వచ్చి సాయం అందించిన తీరు చూసిన ఆదివాసీలు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిండు గర్భిణీకు రాయఘడ్ పోలీసులు చేసిన సేవలకు పోలీసులు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

# 'క' టీజర్ లాంచ్ ఈవెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాల కృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్,



సందీప్ విలేజ్‌బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. 'క' సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నారు. సోమవారం ఈసినిమా టీజర్ రిలీజ్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ వినీషా రెడ్డి మాట్లాడుతూ 'క' మా అందరికీ ఎంతో స్పెషల్ ఫిల్మ్. డైరెక్టర్స్ సుజీత్, సందీప్ కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించారన్నారు. ఆర్ట్ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, హీరో కిరణ్ అన్న, నిర్మాత గోపాలకృష్ణ, డైరెక్టర్స్ సుజీత్, సందీప్ లేకుంటే 'క' సినిమా ఉండేది కాదు అన్నారు. ఎడిటర్ శ్రీ వరప్రసాద్ మాట్లాడుతూ 'క' సినిమా హీరో కిరణ్ అన్న కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుంది. సౌండ్, విజువల్స్, ఇతర ప్రొడక్షన్ వాల్యూస్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది అన్నారు. డివోపి విశ్వాస్ డేనియల్ మాట్లాడుతూ ఈ మూవీకి వర్క్ చేసేందుకు మా ప్రొడ్యూసర్ గోపాలకృష్ణ ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఈ స్క్రిప్ట్ విన్న తర్వాత మెస్మరైజ్ అయ్యాను అన్నారు. డివోపి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, 'క' సినిమా కథ విన్న తర్వాత మా టీమ్ అందరికీ ఇది జీవితంలో ఒకసారి దొరికే సినిమా అనిపించింది. దర్శకులు సుజీత్, సందీప్ కథను అంత బాగా రాయడమే కాదు అంతే బాగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు అన్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్ మాట్లాడుతూ, మా ప్రొడ్యూసర్ నమ్మకం, డైరెక్టర్స్ విజన్, కిరణ్ కష్టం కలిస్తే మా 'క' సినిమా అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చవన్ మాట్లాడుతూ డబ్బుతో పాటు గుండె ఉన్న ప్రొడ్యూసర్ మా గోపాలకృష్ణ. అందుకే 'క' లాంటి సినిమా చేయగలిగామన్నారు. నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మూడు క లను నమ్ముకుని 'క' సినిమా నిర్మించాను. అందులో మొదటి క కథ. చాలా కథలు విన్న తర్వాత 'క' సినిమా కథలో డిఫరెన్స్, కంటెంట్ ఉన్నాయని బలంగా అనిపించింది అన్నారు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, మాకు 'క' సినిమాకు డైరెక్షన్ చేసే అవకాశం రావడానికి మొదటి కారణం శ్రీధర్. ఆయన ఎస్ఆర్ కల్యాణమండపం డైరెక్టర్. మేము చెప్పిన కథ విని కిరణ్ దగ్గరకు తీసుకెళ్లాడు. ఈ మూవీ ఇంత బాగా రావడానికి మా ప్రొడ్యూసర్ సపోర్ట్ ఎంతో ఉంది అన్నారు.

# 'శశి మధనం' సూపర్ సక్సెస్

సోనియా సింగ్, పవన్ సిద్ధు లీడ్ రోల్స్‌లో వినోద్ గాలి దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ శశి మధనం. హరీష్ కోహిర్కర్ నిర్మించారు. ఇటీవలే ఈటీవీ విన్‌లో రిలీజైన ఈ వెబ్ సిరిస్ ట్రిమెండస్ రెస్పాన్స్‌తో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరోయిన్ సోనియా సింగ్ మాట్లాడుతూ, నా టీవీ కెరీర్ ఈటీవీతో మొదలైంది. మళ్లీ ఓటీటీలో ఈ టీవీ విన్‌లో చేయడం చాలా ఆనందంగా వుంది. శశి మధనంను ఇంత పెద్ద సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. హరీష్ అన్న లేక పోతే ఈ ప్రాజెక్ట్ వుండేది కాదు. అలాగే నితిన్, సాయి అన్న కూడా చాలా సపోర్ట్ చేశారు. వినోద్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో వచ్చారు. పవన్‌తో పాటు ఈ సిరిస్‌లో పనిచేసిన అందరికీ థ్యాంక్స్. హీరో పవన్ సిద్ధు మాట్లాడుతూ, నిర్మాత హరీష్ అన్న, నితిన్, సాయి అన్న థ్యాంక్స్. శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. డైరెక్టర్ వినోద్ అద్భుతంగా తీశారు. అలాగే టీంలో అందరూ ది బెస్ట్ ఇచ్చారు. ఈటీవీ విన్‌కి కృతజ్ఞతలు. మా నుంచి వచ్చే ప్రాజెక్ట్‌కి మీ సపోర్ట్ కావాలి. సోనియా వుంది. కాబట్టే నేను ఇంకాస్త ఫ్రీగా ఎఫర్ట్స్ పెట్టగలిగాను. మిగిలిన ప్రాజెక్ట్స్‌కి కూడా సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ సోమచ్ అన్నారు. డైరెక్టర్ వినోద్ గాలి మాట్లాడుతూ, మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. మా నిర్మాత హరీష్‌కి థాంక్స్. మొదటి నుంచి బలంగా నమ్మారు. నితిన్, సాయి అన్న థాంక్స్. ఈ టీవీ విన్, అందరికీ థాంక్స్. ఈ సక్సెస్‌ని రామోజీ రావుకి అంకితమిస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్



మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. గత నెలలో రామోజీ రావు సర్గస్తులైన ప్పుడు, మేము అంతా దిగులుగా వున్నప్పుడు మా కొచ్చిన సక్సెస్ శశిమధనం. వి ఆర్ వెరీ వెరీ హ్యాపీ. శశిమధనం నుంచి ఎంగేజింగ్ కంటెంట్ అని నమ్మాం. మా నమ్మకం నిజమైంది. సబ్ స్క్రిప్షన్స్ వస్తున్నాయి. మేము పెట్టి ఇన్వెస్ట్మెంట్ తొలి నెలలోనే రికవరీ అయ్యింది. సీజన్ 2 వర్క్ కూడా స్టార్ట్ అయ్యింది. బాపినీడుకి, ఈటీవీ మేనేజ్మెంట్‌కి థాంక్ యూ. ఈటీవీ విన్ నుంచి చాలా అద్భుతమైన కంటెంట్ రాబోతోంది. శశి మధనం టీం అందరికీ పేరు పేరున థాంక్స్ చెప్పారు. ఈటీవీ విన్ సాయికృష్ణ మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ మీట్‌ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది. డైరెక్టర్ వినోద్, నటీనటులు అందరికీ థాంక్‌యూ, సోనియా, సిద్ధు సిరిస్‌ని చాలా క్యూట్‌గా మార్చేశారు. ఏడాదిలో 16 సినిమాలు నాలుగు వెబ్ సిరిస్‌లు చేస్తున్నాం. ఈ ఇరవై మంది కొత్త దర్శకులే.

# 'కన్నప్ప'లో నాథనాధుడుగా శరత్‌కుమార్

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్‌మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప మీద మరింత బజ్ ఏర్పడింది. సినిమాలోని యాక్షన్‌సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్యే కన్నప్ప వాడిన విల్లు విశేషాలు నెట్టింట్లో ట్రెండ్ అయ్యాయి. తాజాగా కన్నప్ప చిత్రం నుంచి శరత్‌కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. శరత్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నేడు ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఆయన నాథనాధుడి



గా కనిపించబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఆయన ఉగ్రరూపాన్ని మనం చూడొచ్చు. ఓ యోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. పోస్టర్‌లో ఆయన ఉగ్ర రూపాన్ని మనం చూడొచ్చు. ఓయోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటు వంటి గ్రాండియర్ తో కన్నప్ప చిత్రం రానుంది. మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మార్వెల్ ఫ్యాన్స్ సంబురాలు..

మార్వెల్ సినిమాలు రిలీజ్‌కి రెడీ అయితే చాలు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాల్లో కనిపించే సూపర్ హీరోల అభిమానులకి సంబురాల్లో మునిగి తేలుతుంటారు. మార్వెల్ యూనీవర్స్ నుంచి డెడ్ పుల్ సిరీస్‌లో భాగంగా జులై 26న డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మూవీ రిలీజ్‌కి రెడీ అయిన విషయం విదితమే. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ యూట్యూబ్‌లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ అందుకోవడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్వెల్ ఫ్యాన్స్‌లో ఉత్కంఠ రేపుతోంది.




ఈ సారి డెట్ పుల్‌తో పాటు వాల్వరిన్ కూడా వెండితెరపై అద్భుత విన్యాసాలు చేయబోతున్నాడు. ఇద్దరు సూపర్ హీరోలు ఒకేసారి అభిమానుల ముందుకు రానున్న నేపథ్యంలో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మోస్ట్ ఫేవరేజ్ మార్వెల్ మూవీగా రికార్డులు క్రియేట్ చేస్తుంది. తాజాగా ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రీత్య హైదరాబాద్‌లో మార్వెల్ సినిమాలు అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఇటీవలే డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ టిక్కెట్లు బుకింగ్ మొదలైన సందర్భంగా తమ అభిమానాన్ని పెద్ద ఎత్తున సంబురాలు చేస్తూ చాటుకున్నారు. ఈ సెలబ్రేషన్ విడియోలు ప్రస్తుతం నెట్‌లో వైరల్ అవుతున్నాయి. డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్‌లో ప్రధాన పాత్రదారులుగా రయన్ రెనాల్డ్స్, హుయ్ జాక్ మెన్ నటిస్తున్నారు. జులై26న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్ విడుదల వ్వనుంది.

# 'సారంగదరియా' సక్సెస్ మీట్

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి(అలియాస్ పండు) దర్శకుడిగా పరిచమైన చిత్రం'సారంగదరియా'. ఈసినిమా జులై 12న రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంది. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడం సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో.. రాజా రవీంద్ర మాట్లాడుతూ.. 'సారంగదరియాకు మీడియా నుంచి మంచి సపోర్ట్ లభిస్తోంది. మాకు మంచి థియేటర్లు దొరికాయి. ఆడియెన్స్‌నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టీం చాలా కష్ట పడింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలై అన్ని థియేటర్లలో బాగా ఆడుతోంది. ఇంతరెస్పాన్స్ చూస్తూ ఉంటే నాకు సంతోషంగా ఉంది. ఇంత మంచి సక్సెస్‌ను అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. దర్శకుడు పద్మారావు అబ్బిశెట్టి మాట్లాడుతూ, 'సారంగదరియా సినిమాకు ఇంత మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా వుంది. సినిమా మీద ఫ్యాషన్‌తో సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాను. మోయిన్, మోహిత్, యశస్విని చక్కగా నటించారు. రాజా అద్భుతంగా నటించారు. మా సినిమాను ఇంత ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత మహేష్ మాట్లాడుతూ.. 'సారంగదరియా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. కలెక్షన్లు పెరుగుతున్నాయి. హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇంత మంచి రెస్పాన్స్ ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, 'రాజా రవీంద్ర అద్భుతంగా నటించారు. డెబ్యూ దర్శకుడిని నమ్మి ఆయన సాహసం చేశారు. సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలైన అన్ని థియేటర్లలో హౌస్ ఫుల్ నడుస్తోంది. సోమవారం నుంచి మరిన్ని స్క్రీన్‌లు పెంచుతున్నాం. మౌత్ టాక్‌తో సినిమాకు కలెక్షన్లు పెరుగుతున్నాయి. చూడని వాళ్లంతా మా సినిమాను చూడండి' అని అన్నారు. మోహిత్ మాట్లాడుతూ, 'సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని పాత్రలకు జనాల నుంచి మంచి ఆదారణ దక్కుతోంది. అందరూ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. అందుకే అంత బాగా నటించగలిగాను. సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన వారందరికీ థాంక్స్' అని అన్నారు. యశస్విని మాట్లాడుతూ, 'సారంగదరియా టీం వర్క్. అందరం కలిసి పనిచేయడం వల్లే ఈ సక్సెస్ వచ్చింది. ఆర్టిస్టులం తెరపైకి కనిపిస్తాం. కానీ టెక్నీషియన్లు కనిపించరు. అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజా సర్ నటనకు ఆడియెన్స్ కనెక్ట్ అయ్యారు. ఇంత మంచి చిత్రంలో పార్ట్ అయినందుకు ఆనందంగా వుంది. సాయిజా ప్రొడక్షన్స్ పెద్ద బ్యానర్‌గా మారాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మోయిన్ మాట్లాడుతూ, 'మా చిత్రంలో ఏ స్టార్ లేక పోయినా.. మీడియా నుంచి చాలా సార్లు వచ్చాయి.




# సిద్ధార్థ్ 40వ మూవీ కోసం బ్లాక్ బస్టర్ టీంతో జత

హీరో సిద్ధార్థ్ తన 40వ సినిమా కోసం బ్లాక్ బస్టర్ టీంతో చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌కు '8 తొట్టక్కల్' ఫేం శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ, శాంతి టాకీస్‌పై తెలుగు-తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఓ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ శరత్ కుమార్, యాక్ట్రెస్ దేవయాని కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. వీరి క్యారెక్టర్స్ కథలో చాలా క్రూషియల్‌గా ఉండబోతున్నారు. సిద్ధార్థ్40 కోసం డైరెక్టర్ శ్రీ గణేష్ పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా రూపొందబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు.



# దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో..

హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్‌షో పర్ఫార్మెన్స్ ఉంటుందని స్వయంగా ఆయనే ప్రకటించారు. జులై 14న రాక్‌స్టార్ డీఎస్‌పీ తన సోషల్ మీడియా ఖాతాలో డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ లో భాగంగా హైదరాబాద్‌లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ఆయన మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ నుంచే ఈ వేడుక ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈప్రకటన చూసిన సంగీతప్రియుల ఆనందానికి అవధులులేవు. 25 సంవత్సరాలుగా తాను సంగీత ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించారు. అలాంటి మొదటి సారి హైదరాబాద్‌లో డీఎస్‌పీ లైవ్‌షో ఉంటుందంటే ఎలా ఉంటుందో అని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇన్నాళ్లు సినీ ప్రపంచంలో సంగీత రారాజుగా ఉన్నాడు. తెలుగు, తమిళ్, హిందీ ఇతర భాషల్లో సైతం సంగీతం అందించి అందరిని ఉర్రూతలూగించారు. ఇప్పుడు లైవ్‌షో ద్వారా తన సొంత ప్రజల్ని, ఆయన్ని గుండెల్లో పెట్టుకున్న అభిమానులను అలరించడానికి సిద్ధం అయ్యారు. కళ్లు మిరుమిట్లు గొలిపే లైటింగ్, స్టేజ్ సెటప్, లైవ్ కంపోజిషన్‌లలో ఆద్యంతం అలరించే విధంగా ఈ ఉండబోతోంది. సంగీత ప్రియులు అభిరుచికి తగ్గట్టు ఉండే వాతావరణంలో అందరిలో జోష్ నింపే మ్యూజిక్‌తో ఈ కాన్సెర్ట్ ఓ మరుపు రాని అనుభూతిగా చరిత్రలో మిగిలి పోనుంది. యుఎస్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, యుఎఇలతో పాటు ఇతర దేశాలలో విజయవంతంగా ప్రదర్శనలు ఇచ్చి ఇప్పుడు స్వదేశం తిరిగి వచ్చారు. సొంతగడ్డపై సంగీత ప్రియులను మైకంలో పడేయ్యడానికి సిద్ధం అయ్యారు. డీఎస్‌పీ మ్యూజిక్, ఎనర్జీ గురించి అందరికీ తెలుసు. అంతర్జాతీయ వేదికలపై ఆయన చేసిన ఎన్నో ప్రొగ్రామ్స్ విపరీతమైన క్రేజ్‌ను సంపాదించుకున్నాయి. ఆయన మ్యూజిక్‌కు ప్రపంచమే ఊగిపోయింది. అలాంటి డీఎస్‌పీ ఇప్పుడు మనదేశంలో ప్రదర్శనలు ఇవ్వడానికి పూనుకున్నారు. అందులో భాగంగా సొంత గడ్డ హైదరాబాద్‌లో ఆయన మొదటి ప్రదర్శనతో ఈ డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రారంభించనున్నారు. డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రొగ్రామ్‌ను, ఎసిటిసి అనే ఈవెంట్ సంస్థ నిర్వహిస్తోంది. ఇది కేవలం సంగీత కచేరి మాత్రమే కాదు, డ్యాన్సులతో అలరించే ఓ అద్భుతమైన సందడి కలిగించే ఈవెంట్.



# 'బచ్చల మల్లి' ఫస్ట్ సింగిల్

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. సోలో బతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైవరకోన వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన హీరో నరేష్ మాస్-అప్పీలింగ్ బర్త్ డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. 'బచ్చలమల్లి' ఫస్ట్ సింగిల్' ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో జులై 16న విడుదల కానుంది. సీతారామం ఫేం విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమా కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ మూవీలో నరేష్ ఇంతకు ముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్‌ని మును పెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపిగా చేస్తున్నారు. ఛోటా కెప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు.



నటీనటులు: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. కథ, మాటలు, దర్శకత్వం: సుబ్బు మంగదేవి, నిర్మాతలు: రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్, స్క్రీన్‌ప్లే: విప్పర్తి మధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే: విశ్వనేత్ర, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, డివోపి: రిచర్డ్ ఎం నాథన్, ఎడిటింగ్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# ఫేస్ వ్యాక్సింగ్ సహజ పద్ధతులే మేలు



అవాంఛిత రోమాలు మహిళల అందాన్ని దెబ్బ తీస్తుంటాయి. ముఖ్యంగా పై పెదవి, గడ్డం, కొంత మందికి బుగ్గల పైనా ఇవి పెరుగుతుంటాయి. ఈ అసౌకర్యాన్ని దూరం చేసుకోవడానికి చాలామంది వ్యాక్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తుంటాం. అయితే ముఖంపై వ్యాక్సింగ్ చేయడం వల్ల కొందరిలో పలు దుష్ప్రభావాలు ఎదురువుతాయంటున్నారు నిపుణులు. అందుకే సహజసిద్ధమైన పద్ధతుల్లోనే ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడం మేలంటున్నారు.

**సహజమే మంచిది!...** ఫేస్ వ్యాక్సింగ్ వల్ల కోరి సమస్యలు కొని తెచ్చుకోవడం కంటే కొనినన సహజసిద్ధమైన చిట్కాలతో ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. వీటిలో నొప్పి తెలియకుండానే శాశ్వత పరిష్కారం దొరకే అవకాశం ఎక్కువంటున్నారు.



✦ రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసానికి.. పది టేబుల్‌స్పూన్ల నీళ్లు వేసి కలుపుకోవాలి. ఇది కాస్త చిక్కపడే దాకా మరిగించుకొని చల్లార్చుకోవాలి. సమస్య ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసుకొని. అరగంటయ్యాక గుండ్రంగా రుద్దుతూ తొలగించుకోవాలి.

✦ రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసం తీసుకొని.. దానికి టేబుల్‌స్పూన్ తేనె కలుపుకోవాలి. దీన్ని ఐదు నిమిషాల పాటు వేడి చేస్తే చిక్కబడుతుంది. ముందు వెంట్రుకలు ఉన్న చోట కార్న్‌స్టార్చ్ అప్లై చేసుకొని.. చల్లారిన చక్కెర మిశ్రమాన్ని వెంట్రుకలు మొలిచే దిశలో అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక ఒక కాటన్ క్లాత్ సహాయంతో గుండ్రంగా రుద్దుతూ తొలగించుకోవాలి.

✦ బాగా పండిన అరటిపండును రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్‌తో కలిపి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసి.. పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై చల్లటి నీటితో ముఖం కడిగేసుకోవాలి.

✦ టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, నిమ్మరసం తీసుకొని.. దానికి ఐదు టేబుల్‌స్పూన్ల బంగాళాదుంప రసం కలుపుకోవాలి. మరోవైపు రాత్రంతా నానబెట్టిన శెనగపప్పును పేస్ట్ చేసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని సమస్య ఉన్న చోట అప్లై చేసుకోవాలి. ఆరిన తరవాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.

✦ టేబుల్‌స్పూన్ చొప్పున కార్న్‌స్టార్చ్, చక్కెర తీసుకొని.. అందులో గుడ్డులోని తెల్లసొన కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసుకొని ఆరనివ్వాలి. తద్వారా ఇది ఒక పొర మాదిరిగా ఏర్పడుతుంది. ఆపై తొలగించు కుంటే సరిపోతుంది. అయితే ఇన్ని చిట్కాలు పాటించినా సమస్య నుంచి విముక్తి పొందకపోయినా, ఈ క్రమంలో ఇతర దుష్ప్రభావాలేమైనా ఎదురైనా.. ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిది. ◻

# వేషం మార్చుకొని క్రీడపై పట్టు..

హరియాణా.. ఆడపిల్లలపై ఆంక్షలు ఎక్కువగా ఉండే రాష్ట్రమిది. అమ్మాయిలు చదువుకోకూడదు. ఆటల్లో రాణించకూడదు అనే నియమాలు ఉంటాయిక్కడ. అయినా సమాజాన్ని ఎదిరించి తనకు నచ్చిన క్రీడలో రాణించాలనుకుందో అమ్మాయి, ఆడపిల్ల అంటూ ఆట నేర్పడానికి నిరాకరిస్తే.. అబ్బాయిలా వేషం మార్చుకొని మరీ క్రీడపై పట్టు పెంచుకుంది. ఈ పట్టుదలే ఇప్పుడు ఆమెను ప్రపంచంలోనే ది బెస్ట్ విమెన్ క్రికెటర్లలో ఒకరిగా నిలబెట్టింది. రెండు పదుల వయసులోనే భారతీయ మహిళల క్రికెట్‌లో సంచలనంగా మారిన షఫాలీ వర్మ. తాజాగా మరో అరుదైన మైలురాయిని అందుకుంది. టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్రకెక్కిందామె. మిథాలీ తర్వాత ఈ ఘనత సాధించినరెండో భారతీయ మహిళా క్రికెటర్‌గా నిలిచింది షపాలీ. ఈ నేపథ్యంలో ఈ యువ మహిళా ప్లేయర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

ఒక మ్యాచ్.. రెండు ఘనతలు... చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా మహిళా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఇందులో భాగంగా ఓపెనర్ షపాలీ వర్మ తన అద్భుత బ్యాటింగ్ విన్యాసంతో ప్రత్యర్థిపై విరుచుకుపడింది. ఆట మొదలైన తొలి రోజే 197 బంతుల్లో 205 పరుగులు చేసి.. టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా ఆవిర్భవించింది షఫాలీ. అంతేకాదు.. మిథాలీ రాజ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ మహిళా క్రికెటర్‌గానూ నిలిచిందీ యంగ్ క్రికెటర్. 22 ఏళ్ల క్రితం మిథాలీ ఇంగ్లండ్‌పై 407 బంతుల్లో 214 పరుగులు చేసింది. అయితే ప్రస్తుత టెస్టులో షఫాలీకి జత కలిసిన స్మృతి కూడా 149 పరుగులతో విజృంభించడంతో మన జట్టు ఒక్క రోజులోనే 525 పరుగులు చేసింది. ఇలా టెస్టుల్లో ఒక్క రోజులో ఎక్కువ పరుగులు చేయడం కూడా మహిళల టెస్టు క్రికెట్లో ఒక రికార్డు కావడం మరో విశేషం. గత మూడు వన్డేల్లో పెద్ద స్కోర్లు సాధించలేక పోయా. కానీ ఈ మ్యాచ్‌కు ముందు నా బలాబలాల్ని ఓసారి పునశ్చరణ చేసుకున్నా. ఇవే నేను డబుల్ సెంచరీ చేసే శక్తినిచ్చాయి. రోజంతా ఆడాలనుకున్నా.. ఆడాను! అంటూ తన బ్యాటింగ్ సీక్రెట్‌ని బయటపెట్టిందీ యువ బ్యాటర్.

**అబ్బాయిలతో కలిసి ఆడా !..** మనసు పెట్టి చేసే ఏ పనైనా మనకు జీవితాన్నిస్తుంది. చిన్నతనం నుంచి నేను నమ్మే సిద్ధాంతమిదే! నిజానికి క్రికెట్‌లోకి రావాలని కానీ, వస్తానని కానీ నేను ఎప్పుడూ అనుకోలేదు. కానీ నా పదేళ్ల వయసులో మా సొంతూరు రోహ్‌తక్‌లో కొంతమంది అబ్బాయిలు క్రికెట్ ఆడడం చేశా. వాళ్లు కొట్టే బౌండరీలు చూస్తుంటే నాకు ముచ్చటేసింది. ఎలాగైనా ఈ ఆట నేర్చుకోవాలనిపించింది. కానీ మా ప్రాంతంలో అమ్మాయిల్ని ఇలాంటి ఆటలు ఆడనిచ్చే వారు కాదు. అయినా ధైర్యం చేశా. నా మనసులోని కోరికను మా నాన్నతో పంచుకున్నా. తనూ ప్రోత్సహించాడు. భారత మహిళల జట్టులో చోటు సంపాదించాలంటే నీకంటూ ఓ ప్రత్యేకత ఉండాలి. అదే నీకు అవకాశాలు తెచ్చిపెడుతుంది. అంటూ వెన్నుతట్టాడు. నాన్న మాటలు నాలో మరింత స్ఫూర్తి నింపాయి. ఈ క్రమంలోని నాకు ఇష్టమైన బ్యాటింగ్‌పై దృష్టి పెట్టా. అయితే ఆ సమయంలో రోహ్తక్‌లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా తరగతులు లేకపోవడం, ఆడప్లిలకు ఈ క్రీడలో ట్రైనింగ్ ఇవ్వడానికి నిరాకరించడంతో అబ్బాయిగా వేషం మార్చుకొని అబ్బాయిలతో క్రికెట్ సాధన చేసేదాన్ని.



**జుట్టు కత్తిరించుకున్నా!** నేను చిన్నతనం నుంచే ఎత్తు ఎక్కువగా ఉండేదాన్ని. క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునే క్రమంలో ఇది కూడా నాకు బాగా కలిసొచ్చింది. అంతేకాదు.. మొదట్లో నాజుట్టు చాలా పొడవుగా ఉండేది. నడుస్తుంటే నా నడుమును తాకే నాజుట్టును చాలా ఇష్టపడేదాన్ని కానీ అబ్బాయిలతో ఆడే క్రమంలో ఇదే నాకు అడ్డుగా అనిపించింది. అందుకే జుట్టు కత్తిరించుకున్నా. ఆ సమయంలో ఇది నా గుర్తింపును దాచి ఉంచడమే కాదు.. ఆడే క్రమంలో సౌకర్యాన్నీ అందించింది. అందుకే అప్పట్నుంచి ఇదే హెయిర్ స్టైల్‌ని కొనసాగిస్తున్నా. జుట్టు విషయంలోనే కాదు. నా వేషాన్నీ అబ్బాయిలా మార్చుకున్నా. మొదట్లో నా డ్రస్సింగ్ చూసి కొంతమంది వింతగా చూసేవారు. ఎవరెలా చూసినా, ఎమనుకున్నా నాకు నచ్చినట్లుగా నేను ఉండాలనుకున్నా. ఈ మనస్తత్వమే నాకు నచ్చిన రంగంలో నన్ను నిలబెట్టంది. ఇక ట్యాటూలంటే నాకు చాలా ఇష్టం. మొదట్లో అమ్మానాన్న



ఏమంటారోనన్న భయంతో దుస్తులు కవరయ్యే ప్రదేశాల్లో మాత్రమే ట్యాటూలు వేయించుకునేదాన్ని కానీ ఆ తర్వాత నా ఇష్టాని మా ఇంట్లో వాళ్లూ గౌరవించడంతో మరిన్ని ట్యాటూలు వేయించుకున్నా

**అప్పడంతా మారిపోయింది !!...** ఆడపిల్లలన్న కారణంతో చిన్నతనంలో సమాజం నుంచి ఎంతో వివక్షను ఎదుర్కొన్నా. క్రికెట్‌లోకి వస్తానన్నప్పుడూ చాలామంది నన్ను నిరుత్సాహ పరచాలని చూశారు. కానీ నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. మా నాన్న చిన్న జ్యూయలరీ షాప్ నడిపేవారు. మొదట్లో ట్రైనింగ్ కోసం, పోటీల్లో పాల్గొనడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురయ్యాయి. అయినా నాన్న ప్రోత్సాహంతో ముందుకు సాగాను. ఫిట్‌నెస్ కోసం రోజూ రొట్టె సబ్జీ తప్పకుండ తీసుకునేదాన్ని. నడక, పరుగు, జాగింగ్, వంటి వ్యాయామాలు చేసేదాన్ని. ఈ కష్టానికి ప్రతిఫలంగా నా 15 ఏళ్ల వయసులో భారతహిళల జట్టులో చోటు దక్కింది. అన్ని ఫార్మాట్లలో కలిపి అతి పిన్న వయసులో భారత దేశానికి ప్రాతినిథ్యం వహించిన తొలి క్రీడాకారిణిని కూడా నేనే అని గర్వంగా చెబుతా. నేను ఆటలో రాణించడం చేశాక మా ఊళ్లో నన్ను చూసే దృష్టి కోణం మారింది. నన్ను ఈ క్రీడలోకి వద్దన్న వారే. ఇప్పుడు తమ కూతుళ్లకు నన్ను స్ఫూర్తిగా తీసుకోమని సలహా ఇస్తుంటే సంతోషంగా అనిపిస్తుంటుంది. ఏదేమైనా గతేడాది అండ్-19 టి 20 మహిళల ప్రపంచకప్ నెగ్గడం, ఆ జట్టుకు నేను కెప్టెన్‌గా వ్యవహరించడం మర్చిపోలేని అనుభూతి. ఆ సమయంలో నన్ను అభినందించడానికివచ్చిన అతిథులతో మా ఇల్లు నిండిపోయింది, అది చూసి మా అమ్మానాన్నల హృదయం ఉప్పొంగింది. ఒక కూతురిగా నాకు అంతకంటే ఇంకేం కావాలి.! ◻

# మంచి నీరు ఇలా తాగండి !



శరీరం చురుకుగా ఉండాలన్నా.. అందమైన మేని సొంతం అవ్వాలన్నా రోజూ తగినన్ని నీటిని తీసుకోవడం తప్పని సరి. ఒకసారి పనిలో పడితే చాలు. తలమున్నకలైపోతారు మనలో చాలామంది. ఇక నీళ్లేం గుర్తుంటాయి. మీరూ ఇదే బాపతా? అయితే ఇలా ప్రయత్నించి చూడండి.

✦ ఇంట్లో ఉన్నా, ఎక్కడికైనా వెళుతున్నా.. వెంట వాటర్ బాటిల్ తప్పనిసరి అన్న నియమం పెట్టుకోండి. అది కళ్ల ముందు ఉంటే అదే మీకు నీళ్లు తాగాలన్న విషయానినన గుర్తుచేస్తుంది. దాన్నీ గమనించుకోవట్లేదు అనిపిస్తోందా? అయితే ఎన్నిగంటలకు ఎన్ని నీళ్లు తాగాలో సూచించే బాటిళ్లు వస్తున్నాయి. వాటిని కొనుక్కోండి ఫిట్‌నెస్ యాప్‌ని వేసుకుంటే సరి. ఓ రిమైండర్ పెట్టుకుంటే అదే గుర్తుచేస్తూ ఉంటుంది.

✦ అస్లమానూ నీళ్లేతాగాలంటే బోర్ కొట్టడం కాయం. దానిలో నారింజ, నిమ్మ, కీర, ఖర్జూర, ఎండుద్రాక్ష వంటివాటిల్లో నచ్చినవి వేసి ఉంచండి. కావాల్సిన పోషకాలు అందడమే కాదు.. తాగాలనే ఉత్సాహం కలుగుతుంది. మజ్జిగ, పాలు, జ్యూస్, కొబ్బరినీళ్లు.. ఇలా ప్రయత్నించినా మంచిదే.

✦ పుచ్చకాయ, కీర బత్తాయి, నారింజ, వంటి నీరు సమృద్ధిగా ఉండే పండ్లను తీసుకోండి ఇవీ శరీరానికి కావాల్సిన నీళ్లని భర్తి చేస్తాయి. ◻

# కస్టర్ పౌడర్



ఇంట్లోనే.. మనందరికీ చాలా ఇష్టమైన వాటిల్లో కస్టర్డ్ ఒకటి. మార్కెట్లో దొరికే కస్టర్డ్ పౌడర్ కస్టర్డ్ చేసుకుంటాం కదా! నిజానికి ఆ పౌడర్ కూడా కొనకుండా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకు పావు గంట సమయం కూడా పట్టదంటే అతిశయం కాదు. ఏమేం కావాలో, ఎలా చేయాలో చూడండి.

కప్పు పంచదార, చెంచా వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, అర కప్పు చొప్పున మొక్కజొన్న పిండి, పాలపొడి, పావు చెంచా ఫుడ్ కలర్ అవసరమౌతాయి. మిక్సీ జార్‌లో పంచదార, మొక్కజొన్న పిండి వేసి.. మెత్తగా గ్రైండ్ చేయాలి. ఏ మాత్రం బరకగా ఉండకూడదు కనుక, జల్లెడ పట్టాలి. అందులో వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, పాలపొడి, ఫుడ్ కలర్ కలిపి.. తడి లేని పొడి సీసాలో భద్రం చేసుకుంటే.. కావాలనుకున్నప్పుడు కస్టర్డ్ చేసుకోవచ్చు. అందులో మామిడి, అరటి, కర్బూజ, ద్రాక్ష.. ఇలా ఆయా కాలాల్లో దొరికే తాజా పండ్ల ముక్కలు కలపాల్సి ఉంటుంది. పండ్లు అందుబాటులో లేకుంటే డ్రైఫ్రూట్స్ వేయొచ్చు. నాలుగు కప్పుల పాలకు 3 టేబుల్ స్పూన్ల కస్టర్నడ పౌడర్, పిస్తా, జీడిపప్పు, బాదం, ఖర్జూరాలు ఒక్కోటీ ఐదు చొప్పున, రెండు టేబుల్ స్పూన్ల కిస్‌మిస్ అవసరమౌతాయి. ◻

# బ్రేకప్ చెబుతున్నారా? ..




చిన్నప్పుడి నుంచి ఇద్దరు స్నేహితులు స్నేహం ప్రేమగా మారడంతో పెళ్లితో ఒకటవ్వాలను కుడారు. అయితే అప్పటి వరకు ఏ విషయాన్నైనా ఒకేలా ఆలోచించే వాళ్లిద్దరూ వివాహం చేసుకోవాలనేటప్పుటికి భిన్న ధ్రువాలుగా మారారు. విభేదాలు పెరగడంతో బ్రేకప్ చెప్పుకొన్నారు. అలాగే ప్రేమ వివాహంతో ఒక్కటైనా.. జంట ఏడాదిలోపే దూరమయ్యారు. బ్రేకప్ చెప్పడం లేదా విడిపోవడంపై నిపుణులేం చెబుతున్నారంటే..

ప్రేమబంధంలో ఉన్నప్పుడు అభిప్రాయభేదాలు లేనట్లు కనిపిస్తుంది. ఎదుటివారూ చెప్పే ప్రతిదాన్నీ ఆమెదిస్తారు. తీరా అది వైవాహిక బంధంగా మారేటప్పుటికి అప్పటివరకు స్నేహితులుగా ఉన్నవారిద్దరి ఆలోచనాతీరుపై పరిస్థితుల ప్రభావం పడుతుంది. స్నేహంలో ఇద్దరే ఉంటారు. బాధ్యతలుండవు. అయితే పెళ్లి అనేసరికి ఇరు కుటుంబాలు, వేరు వేరు సంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. కొత్త బాధ్యతలొస్తాయి. తల్లి దండ్రులూ, తోబుట్టవుల అభిప్రాయాలనూ ఆ ఇద్దరూ గౌరవించాల్సి ఉంటుంది. పెళ్లికాకుండానే ఇవన్నీ వారి ఆలోచనాతీరును మారుస్తాయి. స్నేహంగా ఉన్నప్పుడు అవతివ్యక్తి తీరు ఒకలా కనిపించడం ఎదుటి వారిని ఇబ్బంది పెడుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే పెళ్లైన తర్వాత మరెన్ని సమస్యలొస్తాయో అనే భయం ఆ ఇద్దరినీ ఏడుదుగులు వేయకుండానే విడిపోయేలా చేస్తుంది.

**పెళ్లైతే...** వైవాహికబంధంలోకి అడుగుపెట్టేటప్పుడు నూతన దంపతులు భవిష్యత్తును రంగులప్రపంచంగా ఊహించు కుంటారు. ఎలాంటి సమస్య వచ్చిన కలిపి పరిష్కరించుకుందామని కలలు కంటారు. అలాంగే అనుకోని సమస్య లెదురైనప్పుడు దంపతులిద్దరూ కలిసి సమన్వయం చేస్తా. అయితే ఆ సమస్యలెక్కువైనప్పుడు మాత్రం బరువు మెయాలేకపోతారు. తాము ఊహించిన జీవితం అది కాదనే నిరాశకు లోనవుతారు. అక్కడితో ఆ బంధం నుంచి బయటపడాలనుకుంటారు. అలాకాకుండా ఇరువులో ఏ ఒక్కరైనా సరైన రీతిలో ఆలోచించి సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తే వివాహబంధాన్ని కలకాలం నిలుపుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పెళ్లిముందు ఉన్న స్నేహాన్ని కొనసాగిసూనత ఒకరిని ఒకరు గౌరవించుకుంటే చాలు. ఏ మనస్య అయినా ఆశాశ్వతమే అవుతుంది. సహనాన్ని పాటిస్తే, ఊహించినట్లుగా జీవితాన్ని తీర్చి దిద్దుకోవచ్చు. బ్రేకప్‌కు అవకాశం లేకుండా చేయొచ్చు. ◻

# వెండి ఆభరణాలు జాగ్రత్తగా..

సీజన్ ఏదైనా స్టైలిష్‌గా మెరిసిపోవాలనుకునే అమ్మాయిలు ప్రస్తుతం సిల్వర్ జ్యుయలరీకే ఓటేస్తున్నారు. వి సింపుల్‌గదా ఉంటూనే. అమ్మాయిలను ఫ్యాషనబుల్‌గా మార్చేయడమే ఇందుకు కారణం. అయితే వర్షాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వెండి తరహా మెత్తని లోహాలు గాల్లో ఉండే తేమ కారణంగా మెరుపు తగ్గిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి ఇలా జరగకుండా ఉండాలంటే.. వర్షాకాలంలో వీటి విషయంలో శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.



**ఇవి గుర్తుంచుకోండి...**

✦ పూర్తిగా రెడీ అయిన తర్వాతే.. అంటే మేకప్, పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసుకోవడం.. పైరైన తర్వాతే సిల్వర్ యాక్సెసరీస్ ధరించాలి. లేదంటే వీటిలోని రసాయానాలు ఆభరనాల మెరును దెబ్బతీస్తాయి.

✦. వర్షం పడుతున్నప్పుడు సిల్వర్ జ్యుయలరీ వేసుకోకపోవడమే ఉత్తమం. ఒకవేళ అనుకోకుడా అవి తడిసినా ఇంటికి చేరిన వెంటనే ముందుగా వాటిని పొడిలో ఆరబెట్టుకోవాలి. అవసరమైతే వాటికి మరోసారి మెరుగు పెట్టించినా మంచిదే.

✦ ఇంటి పనులు చేసేటప్పుడు స్విమ్మింగ్ చేసేటప్పుడు, అధిక సూర్యదర్శిలోకి వెళ్లేటప్పుడు..కూడా ఈ ఆభరణాలను ధరించకూడదు.


✦ సిల్వర్‌తో తయారు చేసిన ఆభరళణాలను శుభ్రం చేయడానికి లిక్విడ్ రూపంలో ఉన్న క్లీనర్లను ఉపయోగించకూడదు. ఎందుకంటే ఇవి ఆభరణాల సందుల్లో చేరి.. జ్యుయలరీ త్వరగా పాడైపోయేలా చేస్తాయి. కాబట్టి ఇంట్లో లభించే వెనిగర్, బేకింగ్ సోడా.. వంటి న్యాచురల్ క్లీనర్స్‌తో వీటిని శుభ్రం చేయడం మంచిది.



✦ పెట్టుకుననన ప్రతిసారీ వెండి ఆభరణాల్ని శుభ్రం చేయాల్సిన అవసరం లేదు. అంఉకే తీసిన వెంటనే వాటిని కాటన్ లేదా మస్లిన్ వస్త్రంతో శుభ్రంగా తుడవాలి. తద్వారా వాటిపై చేరిన దుమ్ము, ధూళి తొలగిపోతాయి. తేమ ఉన్నా ఈ క్లాత్ పీల్చేసుకుంటుంది.

**భద్రంగా ఇలా....** 1. సిల్వర్ జ్యుయలరీని గాలి తగలని, పొడి ప్రదేశంలో భద్రపరచాలి. అలాగే ఇతర ఆభరనాలతో కాకుండా వీటిని విడిగా భద్రపరచాలి. 2. ఈ ఆభరనాలు ఉంచే ప్రదేశం మరింత పొడి ఉండేందుకు ఆ ప్రాంతంలో ఒక చాక్‌పీస్ లేదా సిలికా జెల్ సాచెట్‌ని ఉంచవచ్చు. ఇవి గాలిలోని తేమని పీల్చుకోవడం ద్వారా ఆభరణాల మెరుపు తగ్గకుండా కాపాడతాయి. 3. జిప్‌లాక్ సౌకర్యం ఉండే ప్లాస్టిక్ బ్యాగ్‌లో వీటిని భద్రపరచడం ద్వారా ఈ ఆభరణాల మెరుపు అధిక కాలం మన్నలా జాగ్రత్తపడచ్చు. 4. ఈ జ్యుయలరీని భద్రపరిచే బ్యాగ్ లోపల రెండు వైపులా దూది, మెత్తని కాటన్ లేదా మస్లిన్ వస్త్రాన్ని ఉంచితే అవి వంగిపోకుండా, డ్యామేజ్ కాపాడుకోవచ్చు. ◻

# సాయం మరవని స్వామీజీ !



తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తర్వాత.. స్వామి వివేకానంద స్వదేశానికి తిరిగి వచ్చారు. కొన్నాళ్లకు ఆళ్వారుకు చెందిన కొందరు ప్రముఖులు ఆయనను విందుకు ఆహ్వానించారు. కానీ స్వామీజీ ప్రపథమంగా ఓ పేద వృద్ధురాలి ఆహ్వానాన్ని మన్నించారు. వివేకానంద అతి సాధారణమైన వ్యక్తిలా, పాదచారిగా దేశమంతా పర్యటిస్తున్నప్పుడు సమయానికి భోజనం కూడా లభించేది కాదు. ఆయన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే! అలాంటి సమయంలో ఆ వృద్ధురాలు స్వామీజీ ఆకలిని గుర్తించి ప్రేమగా చపాతీలు తెచ్చి ఇచ్చేది. ఆమె కారుణ్యాన్ని ఆయన మర్చిపోలేదు. ఆళ్వారుకు రాగానే.. గతంలో తాను తిన్న చపాతీలను, వాటిని వడ్డించిన ఆ వృద్ధురాలిని గుర్తుచేసుకున్నారు. ఆ కబురు విన్న వృద్ధురాలి ఆనందానికి అవధుల్లేవు. ఆమె మునుపటిలా ఎంతో భక్తి శ్రద్ధలతో చపాతీలు చేసి వివేకానందకు వడ్డించింది. స్వామీజీ ఆ చపాతీలను తృప్తిగా ఆరగించి సోదర సాధువులతో 'ఈ పెద్దావిడ చూపించే మాతృవాత్స ల్యం మరవ లేనిది. ఆమె ప్రేమతో పెట్టే ఆహారం ఎంత పవిత్రమైందో కదా! అన్నారు. అంతేకాదు వివేకానంద సెలవు తీసుకొని వెళ్ల బోతూ.. ఆ ఇంటి యజమానిని దగ్గరకు పిలిచారు. కొంత డబ్బు ఆయన చేతిలో పెట్టి.. ఆ వృద్ధురాలికి గోప్యంగా ఇవ్వమని చెప్పారు. ◻



ఆధ్యాత్మికం

# తిన్నాకా ఆకలా?



'అరె.. ఇందాకే తిన్నా కదా! అయినా ఆకలి అనిపిస్తోందేంటి? అంటూ ఏదో ఒక తినుబండారం కోసం వెతకడం! తీరా తిన్నాక మరీ ఎక్కువగా తినేస్తున్నా, బరువు పెరుగుతున్నా అని బాధపడటం. ఇలా మీకూ జరుగుతోందా? దానికి కారణాలేంటో తెలుసా?

✹ మనకు ఎక్కువ మొత్తంలో ప్రొటీన్, తక్కువ కార్బోహైడ్రేట్స్, కొవ్వులు అవసరమవుతాయి ప్రొటీన్.. గ్లూకగాన్ వంటి హార్మోను విడుదలకు కారణమవుతుంది. దీంతో కడుపు నిండినట్లుగా అనిపించి, ఆకలి భావనను దరిచేరనీయదు. అదే అది తగినంత పరిమాణంలో శరీరానికి అందకపోతే ఇలాంటి భావన కలుగుతుంది. కాబట్టి, ప్రొటీన్ సరిగా అందుతోందా అన్నది చెక్ చేసుకోండి.

✹ పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నారా? ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అంతేకాదు ఆహారంపైకి మనసు మళ్లకుండానూ చూస్తుంది. శరీరానికి ఇది తగినంత అందకపోయినా ఇలా ఆకలి అనిపిస్తుంది. అందుకే ఫైబర్ అధిక మోతాదులో అందించే ఆహారాన్ని తీసుకోవాలి.

✹ డైట్ అంటే చాలామందికి తక్కువ మోతాదులో తినడమే!క ఆనీ మన శరీరంలో స్ట్రెచ్ రెసెప్టార్స్ ఉంటాయి. ఇవి తీసుకుని పరిమాణం బట్టే కడుపు నిండిందా లేదా అన్న అంచనాకి వస్తాయి. నిండకపోతే మెదడుకి ఆకలి సంకేతాలను పంపిస్తాయి. కాబట్టి , కడుపు నిండా తినండి.. కాకపోతే కెలోరీలు తక్కువ ఉండేలా చూసుకుంటే చాలు. కడుపై, మనసూ రెండూ నిండిపోతాయి.

✹ .మన శరీరంలో ఉండే ప్రధాన హార్మోన్లలో లెప్టిన్ కూడా ఒకటి. ఇది కడుపు నిండిందన్న సంకేతాన్ని మెదడుకు చేరవేస్తుంది. ఇది సరిగా ఉత్పత్తి కాకపోతేనే ఇదిగో ఇలా ఎంత తిన్నా మనసు ఆహారంకేసి లాగేస్తుంది. కాబట్టి, హార్మోనుల్లో అసమతుల్యత ఉండేమో చెక్ చేసుకోవాలి. లేదంటే బరువూ అదుపులో ఉండదు. ఒత్తిడి కూడా అతిగా ఆహారం ముఖ్యంగా స్వీట్లు, జంక్ ఫుడ్‌వైపు మనసు మళ్లేలాచేస్తుంది. కాబట్టి, దీన్నీ చెక్ చేసుకోవాలి.

✹ సరిగా నిద్రపోతున్నారా? నిద్రలో శరీరం తనని తాను రిపేర్ చేసుకుంటుందని తెలుసుగా? కానీ ఇంటి పనులు, కుటుంబానికి అన్నీ అమర్చాలని మన దాన్నే నిర్లక్ష్యం చేస్తాం. కానీ తగినంత నిద్రలేకపోతే జీవక్రియలన్నీ కుంటుపడతాయి. హార్మోనుల్లో సమస్యలు ఏర్పడి అతిగా ఆకలేస్తుంది. కాబట్టి, రోజులో 7 గంటలు నిద్రకు కేటాయించడ తప్పనిసరి. ◻

# మీరు రాకుంటే.. మేమూ రాలేం

## ఛాంపియన్ ట్రోఫీకి భారత్ నిరాకరిస్తే.. శ్రీలంక టి 20 వరల్డ్ కప్‌కు రానన్న పాక్



### భారత్‌కు స్పష్టం చేసిన పాకిస్థాన్

### ఈ ట్రోఫీకి టీమిండియా ఇక దూరమే

**ఢిల్లీ:** తమ దేశంలో జరగబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్ ట్రోఫీ-2025లో పాల్గొనేందుకు భారత్ నిరాకరించడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిబిసి) తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో ఆడేందుకు భారత్ జట్టు పాకిస్థాన్‌కు రాకపోయినట్లయితే తాము కూడా అది పద్ధతిని అవలంబిస్తామన తెలిపింది. ఇందులో భాగంగా ప్రధానంగా భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యం ఇచ్చే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో తాము అక్కడి వచ్చి ఆడబోమని హెచ్చరించింది. అంతేకాకుండా ఛాంపియన్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించిన టోర్నీ మొత్తం మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోనే జరగాలని పాక్ క్రికెట్ బోర్డు పట్టుపడుతోంది. కాగా ఛాంపియన్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులను ఏ విధంగా సమన్వయం చేసుకోవాలనేదానిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకూ శ్రీలంక వేదికగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వార్షిక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌ల సమస్యకు ఒక పరిస్కారం దొరికే అవకాశం ఉంది. కాగా పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి పంపిన ఛాంపియన్ ట్రోఫీ ముసాయిదా షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ,రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ట్రోఫీకి సంబంధించి పిసిబి ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోర్‌లో 7మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అందులో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. ఇక పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిధ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. అప్పుడు కూడా టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. అయితే తాజాగా పాక్ హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకించడంతో ఇక భారత్ ఈ టర్నీకి దూరంగా ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

## ఇంగ్లండ్, స్కాట్లాండ్ టూర్‌కు ఆసిస్ రెడీ

### జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా




**ఢిల్లీ:** ఇంగ్లండ్, స్కాట్లాండ్‌తో పరిమితి ఓవర్ల సిరీస్‌లకు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. ఇందుకలో భాగంగా ఈ రెండు దేశాలతో తలపడే జట్లను ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ మేరకు వీటికి సంబంధించి రెండు వేర్వేరు జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఓవరాల్‌గా యునైటెడ్ కింగ్‌డమ్ టూర్‌కు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. కంగారులు యూకె పర్యటనలో భాగంగా తొలుత స్కాట్లాండ్‌తో 3 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. సెప్టెంబరు 2వ తేదీన ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆసిస్ ఇంగ్లండ్‌తో 3 టీ 20లు, 5 వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండ పర్యటన సెప్టెంబరు 11న ప్రారంభం కానుంది. కాగా ఇరు జట్లతో టీ 20 సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, గ్లెన్ మాక్స్‌వెల్, స్టీవ్ స్మిత్‌కు ఆసిస్ సెలక్టర్లు రెస్ట్ ఇచ్చారు. అయితే వీరు ముగ్గుర వన్డే జట్టులో భాగమయ్యారు. ఈ టూర్‌కు ఆసిస్ వన్డే, టీ 20 జట్టుకు స్టార్ ఆల్ రౌండర్ మిచిల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. కాగా యువ ఆటగాడు కూపర్ కొన్నోలీకి తొలిసారి ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కింది. అదేవిధంగా యువ సంచలనం ఫ్రైజర్ మెక్‌గర్క్‌కు వన్డే, టీ 20 జట్టులో చోటు దొరికింది. కాగా స్కాట్లాండ్, ఇంగ్లండ్‌తో టీ 20లకుగాను ప్రకటించిన ఆస్ట్రేలియా టీమ్‌లో మిచిల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నె లీ, టీమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రిజర్-మెక్‌గుర్క్, కామెరాన్ గ్రీస్, ఆరోన్ హార్డీ, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఉన్నారు. ఇక ఇంగ్లండ్‌తో వన్డేలకు ప్రకటించిన ఆస్ట్రేలియా జట్టులో మిచ్ మార్షు (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోస్ హార్డీ, కామెరాన్ గ్రీస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ లాబుస్చాగ్నే-గ్లెస్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా ఉన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మహిళా టీమ్ ఖరారు

### భారత్ జట్టులో తెలుగు ప్లేయర్స్ షబ్నమ్, యశశ్రీ

ఢిల్లీ: వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటించనున్న టీమిండియా మహిళల ఎ జట్టు ఖరారైయింది. ఆస్ట్రేలియా ఎ మహిళల క్రికెట్ జట్టుతో సిరీస్‌లో పాల్గొనే భారత్ మహిళల ఎ జట్టును భారత్ క్రికెట్




కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు ప్రకటించారు. 18 మంది సభ్యులతో కూడిన భారత్ ఎ జట్లుకు కేరళకు చెందిన ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి కెప్టెన్‌గా వ్యవహరించనుంది.

ఈ ఎ జట్టులో హైదరాబాద్ అమ్మాయి సొప్పదండి యశశ్రీ, ఆంధ్రప్రదేశ్ పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌కు స్థానం కల్పించారు. అగస్టు 7వ తేదీ నుండి 25వ తేదీ వరకూ జరిగే ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా మహిళల ఎ జట్టుతో టీమిండియా మహిళల ఎ జట్టు 3 టీ 20లు, 3 వన్డేలు, 1 నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత ఎ మహిళల జట్టులో మిన్న మణి (కెప్టెన్), శ్వేత సెహ్రావత్ (వైస్ కెప్టెన్), ప్రియా పూనియా, శుభ సతీశ్, తేజల్ హసబ్నస, కిరణ్ నవ్‌గిరే, సజన, ఉమా చెత్రి (వికెట్ కీపర్), శిప్రా గిరి (వికెట్ కీపర్), రాఘవి బిష్త్, సైకా ఇషాక్, మన్నత్ కశ్యప్, తనుజా కన్వర్, ప్రియా మిశ్రా, మేఘన సింగ్, సయాలీ సట్గరే, షబ్నమ్ షకీల్, యశశ్రీ ఉన్నారు.



## కోపా అమెరికా కప్ విజేత అర్జెంటీనా

**ఢిల్లీ:** కోపా అమెరికా ఫుట్ బాల్ టోర్నీ-2024 విజేతగా అర్జెంటీన నిలిచింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం జరిగిన ఫైనల్లో కొలంబియాను 1-0 తేడాతో ఓడించిన అర్జెంటీనా, 16వ సారి కోపా అమెరికా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగింది. నిర్ణీత సమయంలో మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో 30 నిముషాలు అదనపు సమయం కేటాయించారు. ఎక్స్‌ట్రా సమయం కూడా ముగుస్తుండడంతో ఈ మ్యాచ్ పెనాల్టీ షూట్ అవుట్‌కు దారి తీస్తుందని అందరూ భావించారు. సరిగ్గా ఇదే సమయంలో అర్జెంటీనా సబ్‌స్టిట్యూట్ స్ట్రైకర్ లౌటారో మార్టినెజ్ అద్భుతం చేశాడు. 112వ నిముషంలో గోల్ కొట్టిన మార్టినెజ్ తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మిగిలిన 8 నిముషాల్లో కొలంబియా గోల్ సాధించలేకపోవడంతో అర్జెంటీనా టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. కాగా అర్జెంటీనా ఫుట్ బాట్ స్టార్, కెప్టెన్ లియోనెల్ మెస్సీకి ఇదే ఆఖరి కోపా అమెరికా కావడం గమనార్హం. దీంతో అతడికి తన సహచరులు అద్భుతమైన విజయంతో వీడ్కోలు పలికారు. ఈ మ్యాచ్‌లో గాయపడిన మెస్సీ మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అనంతరం కన్నీరు పెట్టుకున్నాడు.



## యూరో ఛాంపియన్స్‌గా స్పెయిన్

### నాల్గోసారి ముద్దాడిన ట్రోఫీ.. 2-1 తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరో ఫుట్ బాల్ కప్-2024 ఛాంపియన్స్‌గా స్పెయిన్ జట్టు నిలిచింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను 2-1 తేడాతో స్పెయిన్ జట్టు ఓడించింది. దీంతో నాలుగో సారి యూరో కప్ టోర్నీని ముద్దాడిన టీమ్‌గా స్పెయిన్ నిలిచింది. ఈ విజయంలో ప్రధానంగా మైకెల్ ఓయర్జాబల్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి నిముషం వరకూ హై ఓల్టేజ్ స్థాయిలో సాగిన ఫైనల్ పోరులో 86వ నిముషంలో గోల్ కొట్టిన ఓయర్జాటల్ స్పెయిన్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఫైనల్ మ్యాచ్ ఫస్ట్ హాఫ్ నీవా నేనా అన్నట్లు సాగింది. ఇరు జట్లు కూడా తొలి అర్ధ భాగంలో ఒక్క గోల్ కూడా సాధించ లేకపోయాయి. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి స్పెయిన్, ఇంగ్లండ్ జట్లు 0-0గా నిలిచాయి.ఆ తర్వాత సెకండహాఫ్‌లో 46వ నిముషంలో నికో విలియమ్స్ అద్భుత మైన గోల్‌తో స్పెయిన్ ఖాతా తెరిచాడు. ఇంగ్లండ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ గోల్ సాధించడంలో విఫమైంది. ఈ క్రమంలో మ్యాచ్ 60వ నిముషంలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ కేన్ బయటకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలో ఎమీ ఫైనల్ హీరో వాట్కిన్స్ వచ్చాడు. అతడు వచిచనా కూడా ఫలితం మాత్రం మారలేదు. ఇంగ్లీష్ జట్టు నిరాశలో కూరుకుపోయిన వేళ మిడ్ ఫీల్డర్ కోల్ పామర్ 73వ నిముషంలో సంచలన గోల్‌తో తమ జట్టుకు తొలి గోల్‌ను అందించాడు. దంతో ఇరు జట్ల స్కోర్లు 1-1తో సమమయ్యాయి. మళ్లీ ఇంగ్లండ్ కమ్‌బ్యాక్ ఇవ్వడంతో స్పెయిన్ కాస్త ఒత్తిడికి గురైంది. అయితే సెకెండ్ హాఫ్ సమయం ముగుస్తున్నప్పటికీ గోల్ మాత్రం ఇరు జట్లు సాధించ లేకపోయాయి. దీంతో పెనాల్టీ షూటౌట్ తప్పదని అంతా భావించారు. కానీ మ్యాచ్ 86వ నిముషంలో ఓయర్జాబల్ సూపర్ గోల్‌తో స్పెయిన్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. స్పెయిన్‌కు ఇది నాలుగో యూరో కప్ టైటిల్ కావడం విశేషం. కాగా 1964, 2008, 2012 యూరో కప్ టైటిల్స్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది.

# బడ్జెట్‌పైనే వేతన జీవుల ఆశలు..

**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్10 (13ఎ) ప్రకారం వేతన జీవులు మునుపటి సంవత్సరంలో చెల్లించిన ఇంటి అద్దెపై పన్ను మినహాయింపును కోరే అవకాశం ఉంది. వేతనంలో హెచ్ఆర్ఎ భాగమై ఉంటేనే దీనికి అర్హులు. ఆదాయపు పన్ను నిబంధనలు 1962 లోని రూల్ 2ఎ ప్రకారం హెచ్ఆర్ఎ మినహాయింపు మొత్తాన్ని నిర్ణయిస్తారు. ప్రస్తుత హెచ్ఆర్ఎ మినహాయింపు పరిమితిని చాలా కాలం క్రితం నిర్ణయించారు. మెట్రో, మెట్రోయేతర నగరాల్లో అద్దె చెల్లింపులు విపరీతంగా పెరగడం వల్ల ఈ మినహాయింపును ఈ సారి కేంద్ర బడ్జెట్లో క్రమబద్ధీకరించాలని వేతన జీవులు కోరుతున్నారు. ప్రస్తుతం మెట్రో నగరాలైన చెన్నై,




ముంబై, కోల్‌కతా, ఢిల్లీలో మూల వేతనంలో 50 శాతంపై హెచ్ఆర్ఎ మినహాయింపు కోరవచ్చు. బెంగళూరు, అహ్మదాబాద్, పుణె వంటి ఇతర పెద్ద నగరాల్లో ఇది 40శాతంగా కొనసాగుతోంది. అద్దె భారం భారీగా పెరిగిన నేపథ్యంలో 50శాతం పరిమితిని అన్ని నగరాలకు వర్తింపచేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరోవైపు అద్దె చెల్లింపుల నుంచి మూల వేతనంలో 10శాతాన్ని తీసివేయగా వచ్చిన మొత్తాన్ని మినహాయింపు వర్తించే మొత్తం పెరుగుతుంది. వీటితో పాటు కొత్త పన్ను విధానంలోనూ హెచ్ఆర్ఎ మినహాయింపును అనుమతించాలని కోరుతున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 22న ఆర్థిక సర్వేను సభకు సమర్పిస్తారు. ఈ యేడాది ఎన్నికల సంవత్సరం కావడంతో ఫిబ్రవరి 1న 2024-25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. భారత్‌ను ప్రపంచ దేశాలతో పోటీపడేలా ముందుకు నడిపించడమే ఈ సారి తన లక్ష్యమని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో కొత్త బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## రుణ వడ్డీరేట్లు పెంచిన ఎస్‌బిఐ

**న్యూఢిల్లీ, జులై 15:** దేశీయ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీరేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసిఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలయ్యాయి. యేడాది కాలవ్యవధి గత ఎంసిఎల్ఆర్‌ను 8.75శాతం నుంచి 8.85శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బిఐ పెంచింది. దీంతో ఎంసిఎల్ఆర్ ఆధారిత లోన్ల ఇఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బిఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసిఎల్ఆర్‌కు అనుసంధానించి ఉన్నాయి. ఎంసిఎల్ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సిఆర్ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని




ఎంసిఎల్ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసిఎల్ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకు ఎంసిఎల్ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఎస్‌బిఐ ప్రస్తుతం గృహ రుణాలను ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్స్ ఆధారంగా ఇస్తోంది. దీంట్లో మాత్రం ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం ఈ ఇబిఎల్ఆర్ 9.15శాతం ప్లస్ సిఆర్‌పి ప్లస్ బిఎస్‌పి వద్ద స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం ఎస్‌బిఐ హోంలోన్ వడ్డీరేటు 8.50శాతం నుంచి 9.65శాతం మధ్య కొనసాగుతోంది. సిబిల్ స్కోర్ సహా ఇతర అర్హతలను బట్టి ఇది మారుతుంది.

## రిటైల్ డిజిటల్ చెల్లింపులు రూ.584 లక్షల కోట్లు!




**న్యూఢిల్లీ, జులై 15:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు 2030 నాటికి ప్రస్తుతం కంటే రెట్టింపు స్థాయిలో ఏడు లక్షల కోట్ల డాలర్లు అంటే రూ.584.6 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని కెయిర్నె, అమెజాన్ పే సంయుక్త అధ్యయనం పేర్కొంది. 'హౌ అర్బన్ ఇండియాపేస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో డిజిటల్ చెల్లింపుల అవకాశాలు వినియోగదారుల కొనుగోళ్ల ధోరణిలో సమగ్ర మార్పులకు ఎలా దారి తీశాయనే అంశాలను పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల పెరుగుదల కారణంగా ఇ-కామర్స్ రంగం 2022లో రూ.6.3 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.6.7 లక్షల కోట్లకు చేరనుంది. డిజిటల్ చెల్లింపుల మద్దతుతో ఈ రంగం యేటా 21 శాతం పెరుగుతుందని అంచనా. గడచిన ఐదేళ్లలోనూ రిటైల్ డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పుంజుకున్నాయి. 2012-18లో రూ.25 లక్షల కోట్ల నుంచి 2023-24లో రూ.300 లక్షల కోట్లకు పెరగడం విశేషం. 2030 నాటికి ఇది రూ.584 లక్షల కోట్లను దాటనుందని నివేదిక అంచనా వేస్తోంది. దీనికి యుపిఐ వ్యవస్థ కీలక మద్దతుగా ఉండనుంది. ముఖ్యంగా కార్డులు, డిజిటల్ వ్యాలెట్ సహా ఇతర సాధనాలు ఎక్కువ వినియోగంలోకి రానున్నాయి. ప్రస్తుతం ఇవి డిజిటల్ లావాదేవీల్లో 10శాతం వాటా కలిగి ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు చిన్న పట్టణాలకు కూడా విస్తరించాయి. ఈ పట్టణాల్లోని ప్రజలు తమ రోజు వారీ లావాదేవీల్లో 65శాతం డిజిటల్‌గానే జరుగుతున్నాయని చెబుతున్నారు. పెద్ద నగరాల్లో ఇది 75శాతం వరకు ఉంది.


## శాన్‌స్టార్ రూ.510 కోట్ల సమీకరణ..

**ముంబై, జులై 15:** శాన్‌స్టార్ లిమిటెడ్ ఐపిఒ ఈ నెల 19-23 తేదీల్లో జరగనుంది. రూ.510.15 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం. 4.18 కోట్ల కొత్త షేర్ల జారీ ద్వారా రూ.397.10 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో 1.19 కోట్ల షేర్ల విక్రయం ద్వారా రూ.113.05 కోట్లు సేకరించనుంది. ఈ ఇష్యూకు ధరల శ్రేణి రూ.90-05. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,250తో కనీసం 150 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.181.55 కోట్లు కంపెనీ తయారీ సామర్థ్యం పెంపునకు కావాల్సిన మూలధన వ్యయం కింద ఉపయోగించుకోనున్నట్లు శాన్‌స్టార్ లిమిటెడ్ తెలిపింది. మరో రూ.100 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించుకోనుంది. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మొక్కల ఆధారిత ప్రత్యేక ఉత్పత్తులను తయారుచేస్తోంది. ఆహార పదార్థాల్లో అదనపు రుచి, పోషకాల కోసం కావాల్సిన స్టెబిలైజర్లు, స్వీటెనర్లు, థికెనింగ్ ఏజెంట్లు సహా వివిధ రకాల వస్తువులను అందచేస్తుంటుంది. మహారాష్ట్రలోని ధూలె, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో శాన్‌స్టార్ లిమిటెడ్‌కు తయారీ కేంద్రాలున్నాయి. రోజు 1100 టన్నుల తయారీ సామర్థ్యం ఉంది. కంపెనీ తమ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 49 దేశాలకు ఎగుమతి చేస్తోంది. భారత్‌లో 22 రాష్ట్రాల్లో పంపిణీ చేస్తోంది. 2021-22లో రూ.504.40 కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023-24 నాటికి రూ.1067.27 కోట్లకు పెరిగింది. అదే సమయంలో పన్నేతర లాభం రూ.15.92 కోట్ల నుంచి రూ.66.77 కోట్లకు చేరింది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ ఎక్ఛేంజీల్లో నమోదు కానున్నాయి.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషన్‌లో లాభాలను దక్కించుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్లతో సోమవారం ఆద్యంతం సూచీలు లాభాల్లోనే కదలాడాయి. అయితే త్రైమాసిక ఫలితాల సీజను మొదలు కావడంతో పాటు టోకు ద్రవ్యోల్బణ గణాంకాలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు కొంత అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 145.52 పాయింట్ల లాభంతో 80,664.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.50 పాయింట్లు పెరిగి 24,586.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు తగ్గి రూ.83.60గా ముగిసింది. ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీలో ఒఎన్‌జిసి, శ్రీరామ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐలైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

**న్యూఢిల్లీ, జులై 15:** ఫుడ్ డెలివరీ యాప్‌లు జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచాయి. ఢిల్లీ, బెంగళూరు వంటి డిమాండ్ ఉన్న నగరాల్లో ఇకపై రూ.6వసూరు చేయనున్నాయి. ఇప్పటి వరకూ ఈ ఫీజు రూ.5గా ఉంది. దీంతో 20శాతం పెంచినట్లయింది. బెంగళూరులో ప్లాట్‌ఫామ్ ఫీజును స్విగ్గీ రూ.7గా పేర్కొంది. రాయితీ తర్వాత దాన్ని రూ.6కు తగ్గించింది. జొమాటో, స్విగ్గీ ఇలా ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచడం ఇది తొలిసారేమీ కాదు. ఈ రెండు కంపెనీలు ఈ తరహా ఫీజును 2023లో ప్రవేశపెట్టాయి. రూ.2తో దీన్ని ప్రారంభించాయి. క్రమంగా పెంచుతూ వచ్చాయి. ఏప్రిల్‌లో జొమాటో 25శాతం పెంచి రూ.5 చేసింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబై, హైదరాబాద్, లక్నో నగరాలకు ఈ పెంపును




వర్తింపచేసింది. వేగవంతమైన డెలివరీ కోసం ప్రియారిటీ ఫీజు పేరిట జొమాటో ప్రత్యేక రుసుమును కూడా వసూలు చేస్తోంది. ఒక్కో ఆర్డర్‌పై పొందే ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఫుడ్ డెలివరీ యాప్‌లు ఈ ఫీజును ప్రవేశపెట్టాయి. ప్రస్తుతం మార్కెట్లో జొమాటో, స్విగ్గీలదే పైచేయి. ఈ నేపథ్యంలో క్రమపద్ధతిలో ఫీజును పెంచుతూ మార్కెట్ వర్గాల స్పందనను పసిగడుతున్నాయి. తద్వారా ఆదాయంతో పాటు లాభాలను పెంచుకునేందుకు యత్నిస్తున్నాయి. జొమాటో, స్విగ్గీలకు చెందిన క్విక్ కామర్స్ వేదికలైన బ్లింకిట్, ఇన్‌స్టామార్ట్ కూడా హ్యాండ్లింగ్ ఛార్జీల పేరిట ఫీజు వసూలు చేస్తున్నాయి. బెంగళూరులో బ్లింకిట్ ఒక్కో ఆర్డర్‌పై రూ.4, ఇన్‌స్టామార్ట్ రూ.5 వసూలు చేస్తోంది. ఢిల్లీలో ఈ ఛార్జీలు వరుసగా రూ.16, రూ.5గా ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.